సాహితీ వార్త — ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
: fb.com/vaartha Digital
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
19-10-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 258 పేజీలు: 8+16 వెల: 8.00

అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడులు
ట్రంప్‌తో భేటీ వేళ పుతిన్‌ను అరెస్టు చేస్తారా? 5



బిసి బంద్ సందర్భంగా శనివారం వెలవెలబోతున్న ఎంజిబిఎస్

ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన నిరసనలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క, పిసిసి చీఫ్ మహేష్, ఎంపి అనిల్

# బంద్ ప్రశాంతం

**రాష్ట్రమంతా స్తంభించిన ప్రజారవాణా.. డిపోల్లోనే బస్సులు**

42 శాతం రిజర్వేషన్లకోసం పాల్గొన్న కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి సహా వివిధ పార్టీల నేతలు

**పలుచోట్ల స్వల్ప ఉద్రిక్తతలు, దుకాణాలపై రాళ్లదాడి**

**ధర్నాలో పాల్గొన్న మంత్రులు జూపల్లి, పొన్నం, శ్రీహరి, సీతక్క సురేఖ, పిసిసి చీఫ్ మహేష్ పలువురు పార్టీల ఎంపీలు, ఎమ్మెల్యేలు**

**బంద్‌కు మద్దతిచ్చిన అందరికి కృతజ్ఞతలు: ఆర్ కృష్ణయ్య**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు18:** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జెఏసి) శనివారం రాష్ట్ర వ్యాప్తంగా చేసిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. బంద్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం నుంచి ఆర్టీసి డిపోలకే పరిమితమైన బస్సులు సాయంత్రం 5 గంటల నుంచి రొడెక్కాయి. రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బంద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ సహా అన్ని పార్టీల నాయకులు బంద్‌లో పాల్గొన్నారు. వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు మూసివేసి స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు పలుకగా వేకువజాము నుంచే ఆర్టీసీబస్సులు బస్‌స్టేషన్లకే పరిమితం >>2

# కొలువుల దీపావళి

783 మందికి గ్రూప్-2 నియామకపత్రాలు అందజేసిన సిఎం రేవంత్

కన్నవారిని పట్టించుకోని అధికారుల జీతంలో 15% తల్లిదండ్రుల ఖాతాల్లోకి..

కోటి రూపాయల వ్యవసాయాన్ని పెద్దాయన రైతులకు ఎందుకు నేర్పలేదు?

**లక్షకోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లలోనే కూలిపోయింది: సిఎం**



శనివారం హైదరాబాద్‌లో గ్రూప్-2 అభ్యర్థులకు ఉద్యోగనిమాయక పత్రాలు అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో డి.సిఎం భట్టి, మంత్రి పొన్నం తదితరులు

**సైబరాబాద్ ప్రతినిధి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** కన్నవారిని పట్టించుకోని ప్రభుత్వ అధికారుల జీతాల్లో 15శాతం తల్లిదండ్రుల ఖాతాల్లోకి వెళ్లే విధంగా కొత్త చట్టం తేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గత 15 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1 నియామకాలు చేపట్టలేదని, 2011లో ఉమ్మడి రాష్ట్రంలో నోటిఫికేషన్ ఇస్తే 2025లో తాము నియామకపత్రాలు అందజేశామని అన్నారు. గ్రూప్ 2లో సైతం 2015లో నోటిఫికేషన్ ఇస్తే 2025 వరకు ఉద్యోగాల భర్తీ జరుగలేదని వాపోయారు. రాష్ట్రంలో గ్రూప్2 అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తూ కొలువుల పండుగపేరుతో శనివారం మాదాపూర్ శిల్పకళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 783మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో శ్రీకాంతచారి, ఇషాన్‌రెడ్డి వంటి ఎందరో తెలంగాణ యువత ఆత్మబలిదానాలు చేసుకొని రాష్ట్రాన్ని సాధించారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ప్రజల 60ఏళ్ల ఆకాంక్షను ఆసరాగా చేసుకొని అధికారంలోకి వచ్చిన పార్టీలు తెలంగాణ ప్రజల సమస్యలు గాలికి వదిలేశారని అన్నారు. కేవలం కుటుంబ సంక్షేమానికి పెద్ద పీట వేసి అల్లుడిని అంబానీ, బిడ్డనుబీర్లాను చేయాలనిపనిచేశారని దుయ్యబట్టారు. కుటుంబంలో ఏ ఒక్కరినీ ఖాళీగా ఉంచకుండా అన్ని హోదాల్లో వారికి సంబంధించిన వారినే నియమించుకున్న ఘనత గత ప్రభుత్వానిదన్నారు. ప్రజల సంక్షేమం కోసం నాటి ప్రభుత్వం >>2



## 150 వైన్‌షాపులకు ఎపి మహిళ దరఖాస్తు

ఇప్పటికే 67 వేలకు పైగా అప్లికేషన్లు

**23న డ్రా ద్వారా కేటాయింపు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** తెలంగాణలో మద్యం షాపుల దరఖాస్తులకు గడువు ముగిసింది. శనివారం చివరి రోజు భారీగా టెండర్లు దాఖలయ్యాయి. శుక్రవారం వరకు 50వేల దరఖాస్తులు వచ్చాయి. ఈ రోజు ఒక్క రోజే 17 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా 67వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్టు అంచనా. ఆశ్చర్యకరంగా ఏపీకి చెందిన ఓ మహిళ 150 వైన్ షాపులకు దరఖాస్తు చేసింది. ఏపీకి సరిహద్దుల్లో ఉండే జిల్లాల్లోని షాపులకు ఈమె ఎక్కువగా దరఖాస్తు చేసినట్టు సమాచారం. ఈ మేరకు దరఖాస్తులకు ఆమె రూ.4కోట్ల 50 లక్షలు చెల్లించినట్లు తెలుస్తోంది. ఏపీ మహిళలే కాదు,దరఖాస్తు చేసుకున్న వారిలో యూపీ, కర్ణాటక, ఒడిశాకు చెందిన మహిళలు కూడా ఉండటం విశేషం. తెలంగాణలో 2620 వైన్ షాపులకు గతనెల 27న టెండర్ నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. శనివారం సాయంత్రం 5గంటలతో దరఖాస్తుల గడువు ముగిసింది. ఈనెల 23న డ్రా ద్వారా వైన్ షాపులకు లైసెన్స్‌లు ఇవ్వనుంది తెలంగాణ ప్రభుత్వం. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన మద్యం టెండర్లకు లక్షా 32వేల దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా రూ.2,645 కోట్ల >>2

# అది దండుపాళ్యం బ్యాచ్

**అసహనం, నిరాశతోనే కేబినెట్‌పై ఆరోపణలు**

**గత పాలనా వైఫల్యాలను దాచేందుకే ఈ మైండ్‌గేమ్**

**మా మంత్రులందరిదీ ఒకటే జెండా.. ఒకే అజెండా**

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, అక్టోబరు 18 ప్రభాతవార్త:** దండుపాళ్యం పాలన అంటే ఎవరిదో అందరికీ, ముఖ్యంగా ఈ రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అందుకే ప్రజలు గట్టిగా కర్రకాల్చి వాత పెట్టారని ఎద్దేవా చేశారు. అధికారం లేదన్న అసహనం, నిరాశలో కేబినేట్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారమైన ఆరోపణలను ఆయన శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్రంగాఖండించారు.మంత్రులమధ్య కుమ్ములాటలు, కేబినేట్ సమావేశంలో వర్గాలుగా విడిపోయి గొడవలు పడ్డారంటూ కట్టుకథల్ని సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారంతా సినిమాల్లో రచయితలుగా ప్రయత్నించాలని, మంచి భవిష్యత్తు ఉంటుందని హితవు పలికారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కేబినేట్ సమష్టిగా రాష్ట్రాభివృద్ధి కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు. భావి తరాల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో అహర్నిశలు శ్రమిస్తున్న మా మంత్రులకు ప్రత్యేకంగా వ్యక్తిగత అజెండా అంటూ ఏదీ లేదన్నారు. మాకు అవకాశమిచ్చిన తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలే మా అందరి అజెండా అని తేల్చి చెప్పారు. మేం వేసే ప్రతి అడుగు రాష్ట్రా భివృద్ధి కోసమేనని, ఈ విషయంలో ఎలాంటి అపోహాలకు తావు లేదని స్పష్టం చేశారు. విలువ ఆధారిత వృద్ధే లక్ష్యంగా మా ప్రభు త్వం పారదర్శక పాలన అందిస్తుందన్నారు. మేం పాలనను గాలికొ దిలేస్తే గత 20 నెలల్లో రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేవా అని ప్రశ్నిం చారు. మంత్రులంతా వ్యక్తిగత పంచాయతీలు పెట్టుకుంటే "ఎలీ లిల్లీ" లాంటి అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు తెలంగాణకు ఎలావస్తున్నాయని ప్రశ్నించారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చేసి చూపించే ప్రజా ప్రభుత్వమని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మీ అంతర్గత కుమ్ములాటలను కప్పిపుచ్చు కోవడానికి మాపై బురద చల్లడం ఇకనైనా మా నుకోవాలని సూచించారు. మీ అహంకారపూ రిత వ్యవహారశైలి, పాలనా వైఫల్యాల చరి త్రను దాచుకునేందుకు ఇలాంటి నిరాధారమైన ఆరోపణలతో మైండ్ గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. విజ్ఞులైన తెలంగాణ ప్రజలు మీ కుతంత్రాలను నమ్మరని గుర్తు చేశారు. రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పారిశ్రామికాభివృద్ధి విషయంలోనూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్‌డిఐ) ఆకర్షణలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. గత ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలల్లోనే రాష్ట్రానికి రూ.12,864 కోట్ల ఎఫ్‌డిఐలు వచ్చాయన్నారు. 2023-24లో ఇదే కాలంతో పోలిస్తే 33 శాతం ఎక్కువ కావడం గమనార్హం. దేశంలోనే టాప్-3 అర్బన్ ఎఫ్‌డిఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటిగా నిలిచిందని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు.2023-24లో >>2



లక్నోలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌కు బ్రహ్మోస్ నమూనాను అందజేస్తున్న దృశ్యం

# బ్రహ్మోస్ కదిలితే పాక్ మసి

దాయాది ప్రతి అంగుళం మన క్షిపణి రేంజ్‌లోనే

**రక్షణమంత్రి రాజ్‌నాథ్ హెచ్చరిక**

**లక్నో, అక్టోబరు 18:** పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ మిస్సైల్ పరిధిలోనే ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇక ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. లక్నోలోని సరోజిని నగర్‌లో ఉన్న బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన రాజ్‌నాథ్ అక్కడ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారిందన్నారు. ఇది దేశ విశ్వాస సామర్థ్యాన్ని పెంచిందన్నారు. కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్‌లో తయారీ అయిన ఫస్ట్ బ్యాచ్ క్షిపణులకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ పచ్చజెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నుంచి ఫస్ట్ బ్యాచ్ మిస్సైల్ సిస్టమ్ విజయవంతంగా తయారీ అయ్యినట్లు తెలిపారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను మే 11వ తేదీన ప్రారంభించారు. మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. విజయవంతంగా టెస్టింగ్ జరిగిన తర్వాత, ఆ మిస్సైళ్లను భారత సైనిక దళాలు మోహరించనున్నాయి. లక్నోలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాతక్, మంత్రినంద గోపాల్ గుప్తా నంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచ మార్కెట్లను శాసించే సత్తా భారత్‌కే
-అశ్విని వైష్ణవ్ 5




# పిఎం కిసాన్ పక్కదారి

అక్రమంగా 31 లక్షల ఖాతాల్లో నగదు జమ

మరో 33.34 లక్షల అనుమానిత కేసులు

**భార్య, భర్త ఇద్దరికీ ఇవ్వడమా?**

**అనర్హులను గుర్తించాలని రాష్ట్రాలకు కేంద్రం లేఖ**

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ కింద ఇచ్చే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది లబ్ధి పొందుతున్నారు. ఇప్పటికే 20 సార్లకు పైగా కేంద్రం ఈ నిధుల్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. కేంద్రం ఇస్తున్న డబ్బులకు తమ వంతుగా కొంత డబ్బులు జమ చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇస్తున్నాయి. అయితే ఇందులోనూ అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో కేంద్రం అప్రమత్తమైంది. దీంతో పీఎం కిసాన్ నిధుల లబ్ధిదారుల ఖాతాల్ని పరిశీలిస్తోంది. ఇందులో 31 లక్షల ఖాతాలపై కేంద్రం అనుమానాలు వ్యక్తం చేసింది. వీటిలో తాజాగా దాదాపు 19.02 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్ని తనిఖీ చేయగా వీటిలో దాదాపు 93 శాతం ఖాతాల్లో అంటే 17.87 లక్షల మంది అనర్హత లేని భార్యా భర్తలైన లబ్ధిదారులు ఇద్దరూ వేర్వేరుగా ఈ పథకం కింద వస్తున్న డబ్బుల్ని అక్రమంగా తీసుకుంటున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఇప్పుడు రాష్ట్రాలకు లేఖలు పంపి ధృవీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరింది. కాగా పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం సంవత్సరానికి 6 వేల రూపాయలను మూడు దఫాలుగా 2 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. దేశంలోని >>2



కానిస్టేబుల్ ప్రమోద్ (ఫైల్)

# కానిస్టేబుల్‌ను పొడిచి చంపేసిన దొంగ

నిజామాబాద్‌లో దారుణం...

ఘటనపై డిజిపి సీరియస్

నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు



నిందితుడు రియాజ్

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాలను దొంగిలించే ఓ నేరగాడు కానిస్టేబుల్‌ను కత్తితో పొడిచి హత్య చేసిన ఘటన నిజా మాబాద్ పట్టణంలో శుక్రవారం రాత్రి వెలుగు చూసింది. ఈ ఘటనలో ఓ ఎస్ఐతో పాటు నేరగాడి మేనల్లుడికి కూడా గాయాలయ్యాయి. వీరిలో మేనల్లుడి పరిస్థితి తీవ్రంగా వుంది. కాగా ఈ ఘటనపై డిజిపి శివధర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కానిస్టేబుల్‌ను చంపిన నేరగాడిని వెంటనే పట్టు కోవాలని జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్యను ఆదేశించారు. వివరాలు ఇలావున్నాయి. నిజామాబాద్ పట్టణంలోని హాష్మీ కాలనీకి చెందిన రి యాజ్ (24) ఓ దొంగ. బైకులతో పాటు చిన్నా చితక నేరాలు చేయడం ఇతని వృత్తి. కొంతకాలంగా రియాజ్ కోసం జిల్లా సిసిఎస్ పోలీసులు గా లిస్తున్నారు. రియాజ్ తన ఇంట్లో వున్నట్లు సమాచారం అందుకున్న సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ (42) మోటార్ సైకిల్‌పై రియాజ్ ఇంటికి వెళ్లాడు.ఈ సమయంలో రియాజ్ >>2

# ఎంత కష్టం.. ఎంత నష్టం!

భారత్, పాక్ సరిహద్దుల్లో 5 లక్షల ఎకరాల్లో పంట నీటిపాలు

వరద ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

నివేదిక అందగానే పూర్తి సాయం అందిస్తాం: కేంద్రమంత్రి



శనివారం పంజాబ్‌లో వరదబాధిత రైతులతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు18:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం పంజాబ్ రాష్ట్రంలోని భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం పంజాబ్ లోని అమృత్‌సర్ విచ్చేసిన కేంద్ర మంత్రి శనివారం గురుదాస్ పూర్ జిల్లాలోని భారత సరిహద్దుకు ఆనుకుని ఉన్న గ్రామాలను సందర్శించారు. ఇటీవల వచ్చిన భారీ వరదల పంజాబ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపు 23 జిల్లాలు వరద ప్రభావితమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,097 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. 3,88,092 మంది ప్రజలు వరద లవల్ల నష్టపోయారు. 56 మంది మరణించారు. 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఇందులో దాదాపు 3 లక్షల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిన్నది. భారీగా ఆస్తి,పశు సంపద నష్టం సంభవించింది.10 వేలకు పైగా ఇండ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరోవైపు పంజాబ్ లో వరదలతో గురుదాస్ పూర్ జిల్లా అత్యధికంగా నష్టపోయింది. ఈ జిల్లాలో 329 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. ఈ ఒక్క జిల్లాలోనే 1.45 వేల మంది >>2

మామే యముడు
ఆసిఫాబాద్ జిల్లాలో పరువు హత్య
8 నెలల గర్భిణిని గొడ్డలితో నరికాడు
దహెగాం మండలంలో ఘటన 3

## బిసి రిజర్వేషన్ బంద్‌లో కిందపడిపోయిన విహెచ్

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** బీసీ ర్యాలీలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. అయితే బంద్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, దానం నాగేందర్, రోహిన్‌రెడ్డితో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎపి మహిళ దరఖాస్తు

>> ఆదాయం వచ్చింది. ఈసారి రూ.3వేలకోట్ల అప్లికేషన్ ఫీజు వస్తుం దని ప్రభుత్వం అంచనా వేసింది. 2023లో అసెంబ్లీ, 2024లో పార్లమెంట్ ఎన్నికలు ఉండటంతో భారీగా దరఖాస్తులు వచ్చాయనే వాదన ఉంది. దీనికి తోడు అప్లికేషన్ ఫీజు కూడా రూ.2లక్షలు ఉండటం కూడా కారణమంటున్నారు.
ఈసారి దానిని రూ.3లక్షలకు పెంచారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగను న్నాయి. అయినప్పటికీ దరఖాస్తుల సంఖ్య బాగా పడిపోవడం గమనార్హం.

## పొడిచి చంపేసిన దొంగ

>> మేనల్లుడు ప్రమోద్ వెంట వున్నాడు. కాగా రియాజ్‌ను అదుపులోకి తీసుకున్న సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ తన మో టార్ సైకిల్‌పై అతని మేనల్లుడితో పాటు పోలీసు స్టేషన్‌కు వస్తుండగా మార్గమధ్యలో గల వినాయక్ నగర్ వద్ద రియాజ్ ఒక్కసారిగా తన జేబులో వున్న కత్తితో రెప్పపాటులో కానిస్టేబుల్ ప్రమోద్ ఛాతిలో పొడిచాడు. తన మామను ఆపేందుకు ప్రయత్నించిన అతని మేనల్లుడిపైనా రియాజ్ కత్తి తో దాడి చేశాడు. ఇదే సమయంలో అక్కడికి వచ్చిన సిసిఎస్ ఎస్ఐ విఠల్‌పైనా రియాజ్ కత్తితో దాడిచేశాడు. దీని తరువాత మరో బైక్‌పై వచ్చిన త న అనుచరులతో కలిసి రియాజ్ పారిపోయాడు. కాగా ఈ విషయం తెలిసిన వెంటనే మూడవ టౌన్ సిఐ శ్రీనివాసరాజ్ హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని రియాజ్ దాడిలో గాయపడ్డ సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌తో పాటు ఎస్ఐ విఠల్‌ను రియాజ్ మేనల్లుడిని జిజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి తరలించేలోపే ప్రమోద్ మరణించాడు. కాగా కత్తిపోట్ల కారణంగా గాయ పడ్డ విఠల్ పరిస్థితి నిలకడగా వుండగా రి యాజ్ మేనల్లుడి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. నేరగాడి కత్తిపోట్లకు బలైన ప్రమోద్‌కు భార్య ముగ్గురు పిల్లలు వున్నారు. కాగా ఘటనా స్థలికి మల్టీజోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి శనివారం ఉదయం వెళ్లి సమీక్షించారు. నేరగాడి చేతిలో చనిపోయిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబీకులను ఆయ న పరామర్శించారు.

**ఘటనపై డిజిపి సీరియస్...నేరగాడిని పట్టుకోవాలని ఆదేశం**

ఇదిలావుండగా నిజామాబాద్ పట్టణంలో కానిస్టేబుల్ ప్రమోద్‌ను పాత నేరగాడు రియాజ్ కత్తితో పొడిచి చంపిన ఘటనపై డిజిపి శివధర్ రెడ్డి తీ వ్రంగా స్పందించారు. ఈ ఘటనకు పాల్పడ్డ రియాజ్‌ను వెంటనే పట్టుకోవాలని జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్యను ఆదేశించారు. డిజిపి ఆ దేశాల దరిమిలా రియాజ్‌ను పట్టుకునేందుకు ఎనిమిది ప్రత్యేక బృందాలను పోలీసులు రంగంలో దింపారు. ఈ కేసులో రియాజ్ అనుచరులను పో లీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## పిఎం కిసాన్ పక్కదారి

>> అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో భూమి రికార్డుల ప్రకారం సాగు భూమిని కలిగి ఉన్న "భర్త, భార్య, మైనర్ పిల్లల్ని ఓ కుటుంబంగా నిర్వరించాయి. అయితే కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఇందులో ఎవరో ఒకరికి మాత్రమే ఈ పథకం ప్రయోజనం లభిస్తుంది. కానీ ఇప్పుడు ఒక్కో కుటుంబంలో ఇద్దరు చొప్పున తీసుకుంటున్న కేసులు 1.76 లక్షలుగా తేలింది. వీటితో పాటు గత భూ యజమానుల వివరాలు చెల్లనివి లేదా ఖాళీగా గుర్తించబడిన 33.34 లక్షల అనుమానిత కేసులను కూడా కేంద్రం గుర్తించింది. ఫిబ్రవరి 1, 2019 తర్వాత భూమి బదిలీతో నమోదైన రైతులకు, పీఎం కిసాన్ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ సమయంలో గత భూ యజమాని వివరాలను అందించాలి. గత భూ యజమాని ఈ పథకం ప్రయోజనాలను పొందకూడదు. అయితే ఇద్దరూ ఈ పథకం ప్రయోజనం పొందుతున్న కేసులు 8.11 లక్షలుగా గుర్తించింది. అలాగే ఈ పథకంలో వారసత్వంగా మ్యుటేషన్ అనుమతించినా పరిశీలన సమయంలో 8.83 లక్షల కేసుల అర్హత లేనివిగా నిర్ధారించింది. వీటిలో వారసత్వంగా కాకుండా మ్యుటేషన్‌కు ఇతర కారణం నమోదు చేసినట్లు తెలుస్తోంది. కాగా దేశ వ్యాప్తంగా దాదాపు 9.80 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలకు 22 వేల కోట్ల రూపాయలను పిఎం ఇకసాన్ ఇన్‌పుట్ సబ్సిడీగా కేంద్రం జమ చేస్తోంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 41,22,499 మందికి 836.31 కోట్ల రూపాయలు, తెలంగాణలో 30,77,426 మందికి 627.46 కోట్ల రూపాయలు ఈ పథకం కింద నిధులు విడుదల చేస్తోంది.

## ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని,దీని ప్రభావంతో వచ్చే మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం.. ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.ఇది ఆతదుపరి 48 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ దక్షి ణమధ్య బంగాళాఖాతం,పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో ..వాయుగుండముగా బలపడే.. అవకాశం ఉందన్నారు.దీని ప్రభావంతో బుధవారం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారఆదివారం శ్రీకాకుళం, విజయనగరం,కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.
ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శనివారం సాయంత్రం 5 గంటలకు విజయనగరం(జి) నెల్లిమర్లలో 49.7మిమీ, కృష్ణా(జి) ఘంటసాలలో 44.7మిమీ, తిరుపతి(జి) 27.7మిమీ వర్షపాతం నమోదైందని తెలిపారు.





శనివారం సికిందరాబాద్‌లో మంత్రి సీతక్క, కల్వకుర్తిలో మంత్రి జూపల్లి, బర్కత్‌పుర ఆర్టీసీ డిపో ముందు ఆర్ కృష్ణయ్య బంద్ సందర్భంగా నిరసనలో పాల్గొన్న దృశ్యం

# బంద్ ప్రశాంతం

>> అమయ్యాయి. ప్రజా రవాణా స్తంభించింది. పలు చోట్ల బంద్ ఉద్రిక్తతలకు దారితీసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని రాజకీయ పార్టీలు స్పష్టం చేశాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధనే లక్ష్యంగా బడుగు నాయకులు రోడెక్కారు. పలువురు మంత్రులు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు బంద్‌లో పాల్గొన్నారు. సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్ స్టాండ్ వద్ద చేపట్టిన బంద్‌లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నిరసన తెలిపారు. ఎంజీబీఎస్ వద్ద జరిగిన నిరసనలో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, పలువురు బీసీ సంఘాల నేతలతో కలిసి మహేశ్ గౌడ్ ఆందోళన చేశారు. రిజర్వేషన్ల సాధనకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ జూబ్లీ బస్టాండ్ వద్ద బస్సులు బయటకు రాకుండా డిపో ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తమిళనాడు తరహాలో ఉద్యమిస్తే రిజర్వేషన్ల అమలు సాధ్యపడుతుందని ఎంపీ ఈటల స్పష్టం చేశారు. అందకు ఏ పార్టీలు అడ్డుకోవని అన్నారు. కాగా రాష్ట్రంలో మద్దతు తెలుపుతున్న బీజేపీ కేంద్రంలో మోకాలొడ్డుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సహా రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లు పోరు కొనసాగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చేపట్టిన బంద్‌లో బీసీ సంఘాలతో పాటు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు. బంద్ నేపథ్యంలో కరీంనగర్ రీజియన్ పరిధిలోని 11 డిపోల్లో ఆర్టీసీ సేవలు నిలిచిపోయాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆరు డిపోల పరిధిలో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. బస్సు డిపోల ఎదుట బీసీ సంఘాలు, పలు పార్టీల నేతలు నిరసనలు చేపట్టారు. ఆదిలాబాద్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఆర్టీసీ బస్సులు బయటకు రాకుండా బీసీ సంఘాలు అడ్డుకున్నాయి. హనుమకొండలో పలు దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా మూసివేశారు. బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల పరిధిలోని అన్ని డిపోల ముందు 5 గంటల నుంచి జేఏసీ నాయకులు బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. విద్యాసంస్థలు బంద్‌కు మద్దతు తెలుపుతూ ఇప్పటికే సెలవు ప్రకటించాయి. వ్యాపార, వాణిజ్య వర్గాలూ సైతం బంద్ పాటిస్తున్నారు. బంద్‌కు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం పార్టీల శ్రేణులు వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగించనున్నాయి. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ధర్నాకు దిగారు. రాజ్యాంగ సవరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే జీఓలు చెల్లవని తెలిపారు. ఇప్పటికైనా రాజ్యాంగ సవరణ దిశగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్ నేతలు తెలంగాణ భవన్ నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. తమిళనాడులో అప్పటి ముఖ్యమంత్రి జయలలిత మాదిరిగా పోరాటం చేస్తేనే 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధ్యమవుతుందని బీఆర్ఎస్ నేతలు కోరారు. రిజర్వేషన్ల సాధన కోసం చలో దిల్లీ చేపట్టాలని పిలుపునిచ్చారు. బీసీ బంద్ కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్తంగా మారింది. విద్యానగర్ నుంచి బీసీ జేఏసీ ఛైర్మన్ ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో బీసీ సంఘాల నేతలు, కార్యకర్తలు నల్లకుంట మీదుగా బర్కత్‌పురా డిపోకు ర్యాలీగా వెళ్లారు. ఈ క్రమంలో రహదారిలో తెరిచి ఉన్న వ్యాపార దుకాణాలు మూసివేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. పలు దుకాణాలపై రాళ్లు రువ్వారు. నల్లకుంట బజాజ్ షోరూం అద్దాలను పగలగొట్టారు. స్థానికంగా ఉన్న పెట్రోల్ బంకును మూసివేయాలని ఒత్తిడి చేశారు. అంబర్‌పేటలో వి.హనుమంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ భారీ ర్యాలి జరిగింది. ర్యాలీలో ఫ్లెక్సీలు పట్టుకుని నడుస్తుండగా వి.హనుమంతరావు కింద పడిపోయారు. బీసీ బంద్‌కు మద్దతుగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖైరతాబాద్ చౌరస్తాలో నిరసన తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కలిసికట్టుగా బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయని కవిత ఆరోపించారు. కోటా సాధించే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. కవితతో పాటు ఆమె కుమారుడు ఆదిత్య నిరసనలో పాల్గొన్నారు. సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్‌లో భాగంగా బీసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన బీజేపీ కార్యకర్తలను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటూనే మరోపక్క ర్యాలీకి ఎలా వస్తారంటూ.. కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. అనంతరం ముస్లింలకు 42 బీసీ రిజర్వేషన్‌లలో స్థానం కల్పించటంపై బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఆందోళనకు దిగారు. ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తే.. మీకేంటి అభ్యంతరం అంటూ కాంగ్రెస్ శ్రేణులు ధ్వజమెత్తారు. దీంతో ఇరు పార్టీల నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కొద్దిసేపటి వరకు అక్కడ ఉద్రిక్త వాతావరణం కొనసాగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు పార్టీల నాయకులను చెదరకొట్టారు. కాగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమం విజయవంతం అయిందని బీసీ జేఏసీ ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. శనివారం బీసీ బంద్ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా విద్యాసంస్థలు, ఆర్టీసీ, వ్యాపార సంస్థలు పూర్తిగా బంద్ చేసి మద్దతు ప్రకటించారని తెలిపారు. బీసీ బందు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని వెల్లడించారు. రాజకీయంగా విబేదాలు ఉన్నా.. అది పక్కన పెట్టి బీసీల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ, బీఎస్పీ, టీజేఎస్ పాటు అనేక మంది ప్రముఖులు కల్వకుంట్ల కవిత, మందకృష్ణ మాదిగ, విశారాధన్ మహారాజ్, కుల సంఘాలు, లాయర్లు, యూనివర్సిటీల ప్రొఫెసర్లు, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారని వివరించారు. ఈ సందర్భంగా బీసీల డిమాండ్ న్యాయమని మద్దతిచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వెల్లడించారు. బీసీ కులాలకు గౌరవం, పేదరిక నిర్మూలన కోసం పోరాటం చేస్తున్నామని, 42 శాతం బీసీ రిజర్వేషన్పై న్యాయ వ్యవస్థలు దిగివస్తాయని నమ్ముతున్నామని ఆకాంక్షించారు.

## దండుపాళ్యం బ్యాచ్

>> పరిశ్రమల జిఎస్‌విఏ రూ.2.46 లక్షల కోట్లు. అది 2024-25లో 12.6%పెరిగి రూ.2.77 లక్షల కోట్లకు చేరుకుందని, వృద్ధి రేటు 8.68 శాతం. గతేడాదితో పోలిస్తే 2.1 శాతం అధికంగా నమోదయ్యిందన్నారు. అదే జాతీయ సగటు వృద్ధి రేటు 6.2%మాత్రమే అని పేర్కొన్నారు. ఇకనైనా వాస్తవాలు తెలుసు కొని మాట్లాడాలని ప్రతిపక్షాలకు సూచించారు.

### వారం - వర్జ్యం

**19-10-2025, ఆదివారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం**
**శరదృతువు, కృష్ణపక్షం**
త్రయోదశి మ.1.54
ఉత్తరఫల్గుణి సా.5.51
వర్జ్యం : రా.3.07-తె.4.52
దు.సా.4.07-సా.4.54
శుభసమయం:ఉ.6.00-7.00,సా.7.00-8.00
రాహుకాలం - సా.4.30-6.00

### వారఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. తొందరపాటు వద్దు.

**వృషభం:** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. ఃవాహసౌఖ్యం.

**మిథునం:** సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు.

**కర్కాటకం :** పరిశ్రమలలో ఎదురైన ఆటంకాలు పరిష్కార దశకు వస్తాయి.

**సింహం:** క్రయ విక్రయాలలో ఃలాభాలు రావు. ఉద్యోగులకు బదిలీలు.

**కన్య :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**తుల :** బాధ్యతాయుతంగా ప్రవర్తించి కార్యాలయంలో గౌరవాన్ని పెంపొందించుకుంటారు.

**వృశ్చికం:** జీవితభాగస్వామితో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి.

**ధనుస్సు:** తరచు దూర ప్రాంత ప్రయాణాలు చేయవలసి రావడం వలన శ్రమ అధికమవుతుంది.

**మకరం:** నిలకడ లేని గెలుపు కన్న దైవాన్ని బాగా నమ్ముకొని లాభపడుతారు.

**కుంభం:** మిత్ర వర్గంతో కలిసి చర్చలు సాగిస్తారు, వ్యాపారానుకులత బాగుంటుంది.

**మీనం :** అధిక సర్దుబాటులు ఎంతో నేర్పుగా చేస్తారు. అనేక విషయాలలో సంయమనం పాటిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




దీపావళి పండుగ సందర్భంగా సొతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో నిండిపోయిన పాట్నా రైల్వే స్టేషన్

## ఎంత కష్టం.. ఎంత నష్టం!

>> ప్రజలు నిరాశ్రయులయ్యారు. 87 వేల 569 ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురుదాస్ పూర్ జిల్లాలో పర్యటించారు. ప్రధానంగా ఈ జిల్లా భారతపాకిస్తాన్ సరిహద్దులో ఉన్న 11 గ్రామాలను సందర్శించారు. డేరాబాబాద్ నానక్ ప్రాంతంలోని నంగ్లీ, ఘనియక్ బేట్, గురుచక్, సముురాయ్, తపాలా, రన్ సేక్ తల్లాన్, డాబుర్జీ, ధర్, రహమద్ బాద్, మస్రాలా, నబీ నగర్, బర్రై గ్రామాలు ఇందులో ఉన్నాయి. తొలుత నంగ్లీ గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామం పూర్తిగాట బీఎస్ఎఫ్ అధికారుల పహారాలో ఉంది. వరదలవల్ల ఈ గ్రామ ప్రజల ఇండ్లల్లోకి దాదాపు 20 అడుగుల మేరకు నీళ్లు వచ్చాయని, బాధితులందరికీ సురక్షితంగా పునరావాసా కేంద్రాలకు తరలించి భోజన, వసతిసహా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ సదర్భంగా బీఎస్ఎఫ్ అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వివరించారు. వారితో కలిసి దేశ సరిహద్దు ఫెన్సింగ్ వరకు వెళ్లారు. ఆ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బైనాక్యులర్స్ ద్వారా వరద ముంపు దృశ్యాలను వీక్షించారు. ఫెన్సింగ్ అవతలి వైపు పాకిస్తాన్ సైనికులు ఎవరూ కన్పించకపోవడంతో ఇదే విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బందిని అడిగారు. వరదలు రావడంతో సరిహద్దుకు ఆవతల గస్తీ కాస్తున్న పాకిస్తాన్ సైనికులు పత్తా లేకుండా పోయారని తెలిపారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ వానలు, వరదలను లెక్క చేయకుండా నిరంతరం గస్తీ కాయడమే కాకుండా బాధితులను రక్షిస్తూ వారికి అన్ని విధాలా అండగా ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముచ్చటించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలను కొనియాడారు. వారితో కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం నంగ్లీ గ్రామ రైతులను కలిశారు. వారి బాధలను విన్నారు. అక్కడి నుండి నేరుగా గురుచక్ వెళ్లారు. రావినది వరదలతో ఆ గ్రామంలోని పంటలన్నీ పూర్తిగా ధ్వంసమవడమే కాకుండా కిలోమీటర్ల మేరకు ఆ భూముల్లో మేటలు వేసి సాగుకు పనికి రాకుండా పోయిన దృశ్యాలను చూశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారు పడుతున్న బాధలను, జరిగిన నష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారా? లేదా? అని అడిగితే ఒక్క మంత్రి, అధికారి కానీ ఇంతవరకు తమ గ్రామంలోకి అడుగు పెట్టలేదని స్థానిక రైతులు వాపోయారు. ఈ గ్రామంలో పర్యటిస్తున్న తొలి మంత్రి మీరేనని, కేంద్రమే ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. రెండేళ్లపాటు పంటలు సాగు చేసుకోవడానికి కూడా భూములు పనికిరావని, అన్ని విధాలా సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి పర్యటించిన ఇతర గ్రామాల్లోనూ ప్రజలంతా దాదాపు ఇదే బాధను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా గురుచర్, సముురయ్, ఘనియక్ బేట్, రన్ సేక్ తల్లాన్ గ్రామాల ప్రజలతో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని వరద బాధితులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినసులతో కూడిన 'మోదీ కిట్లను కేంద్ర మంత్రి స్వయంగా అందజేశారు. అనంతరం ఆయా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వరద ముంపు బాధితులు తీవ్రమైన కష్టాల్లో ఉన్న విషయాన్ని కేంద్రం గుర్తించిందన్నారు. వరదల్లో ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆస్థి, పంట, ఇతరత్రా నష్టాలపైనా పూర్తి నివేదిక వచ్చాక ప్రజలకు తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నిరాశ్రయులకు తక్షణ సాయంగా బియ్యం, పప్పు, ఉప్పు, మసాల దినుసులతో కూడిన 'మోదీ కిట్స్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. వరదలవల్ల పంజాబ్‌కు ముఖ్యంగా గురుదాస్ పూర్ జిల్లాకు జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నివేదించబోతున్నట్లు పేర్కొన్నారు. కష్టకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడం బాధాకరమన్నారు. అయినప్పటికీ పంజాబ్ ప్రజలు ఆధైర్యపడొద్దని, ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి సహా స్టార్ క్యాంపెయినర్లుగా 40 మంది నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు18:** జూబ్లీ హిల్స్ నియోజకవర్గానికి నవంబర్ 11న జరగనున్న ఉప ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్లుగా నియమించింది. శనివారం ఆపార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ భారత ఎన్నికల కమిషన్‌కు 40 మంది నాయకులతో కూడిన జాబితా పంపారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి, టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్, పీ.విశ్వనాథ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, అదే విధంగా సీనియర్ల నేతలైన జానారెడ్డి, రేణుకా చౌదరి,వి.హన్మంతరావు, అజారుద్దీన్, విజయశాంతి, సంపత్ కుమార్, దానం నాగేందర్, రాములు నాయక్, అంజన్‌కుమార్ యాదవ్, సిఎన్‌రెడ్డి, బాబా ఫసీయద్దీన్‌కు బాధ్యతలు అప్పగించారు,

## కొలువుల దీపావళి

>> ఆలోచించి ఉంటే గ్రూప్ 2 అభ్యర్థులకు ఇప్పటికే 7 సంవత్సరాల సీనియారిటీ వచ్చేదన్నారు. గ్రూప్2లో 2015లో నోటిఫికేషన్ ఇస్తే ఇప్పుడు ఉద్యోగాల భర్తీ జరుగుతుందని, గ్రూప్ 1లో ఉమ్మడి రాష్ట్రంలో 2011లో నోటిఫికేషన్ ఇస్తే 2025లో తమ ప్రభుత్వం నియామకపత్రాలు అందజేసిందంటే ఉద్యోగాల భర్తీలో గత ప్రభుత్వ ప్రాధాన్యత ఏపాటిదో అర్థం అవుతుందన్నారు. 5లక్షల మంది గ్రూప్ 2కోసం దరఖాస్తు చేసుకుంటే 783మంది ఎంపికయ్యారని, ఎంపికైన వారంతా మట్టిలో మాణిక్యాలని అన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2 అభ్యర్థులకు ఉద్యోగ నియామకపత్రాలు అందించేందుకు తమ ప్రభుత్వం ఎన్నో చిక్కు ప్రశ్నలు, నింధలు బరించిందన్నారు. రేవంత్‌రెడ్డి గ్రూప్ 1 నియామకాలను 2కోట్లకు అమ్ముకున్నారని విష ప్రచారం చేశారని, పూరి గుడిసెలో ఉండే వారు తనకు ఉద్యోగం కోసం రెండు కోట్లు ఇచ్చారని చెప్పి అభ్యర్థుల ఆత్మాభిమానం మీద దెబ్బకొట్టేందుకు చూస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి కష్టపడి చదివిన యువత కలలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో చదివిన తాను నేడు ఈ స్థాయిలో మీ ముందు ఉన్నానని, అందుకు కారణం నేటి యువత, వారి తల్లిదండ్రుల అండదండలేనని అన్నారు. రాష్ట్రంలో ఏదైనా ప్రమాదం జరిగితే రాజకీయం చేయవచ్చని సంతోషించే వారు నేడు ఉన్నారని వాపోయారు. తన ఫాంహౌజ్‌లో ఒక ఎకరాలకు కోటి రూపాయల వ్యవసాయం చేసే పెద్దాయన రాష్ట్ర రైతులకు ఎందుకు నేర్పలేదని ప్రశ్నించారు. గత పాలకులు తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ఎన్నడూ ప్రయత్నించలేదని, ప్రజల సంక్షేమం కోసం ఆలోచించి ఉంటే లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లలోనే కూలేశ్వరం అయ్యేది కాదన్నారు. కన్నవారిని పట్టించుకోని ప్రభుత్వ అధికారుల జీతాల్లో 15శాతం నేరుగా వారి తల్లిదండ్రుల ఖాతాల్లోకి వెళ్లే విధంగా త్వరలో కొత్త చట్టం తీసుకువస్తామని అన్నారు. ఇందుకోసం కొత్తగా ఉద్యోగ నియామకపత్రాలు అందుకున్న వారితో ఓ కమిటీని ఏర్పాటు చేసి విధివిధానాలు రూపొందిస్తామని తెలిపారు. 2047నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దే బాధ్యత మీదేనని, అప్పటికి తాను అధికారంలో ఉంటానో లేదో కానీ మీరు మాత్రం అధికారులుగా ఉంటారని అన్నారు. జనగణనలో కులగణనను చేర్చి దేశంలోనే మొదటిసారిగా చేపట్టామని, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి 2026లో జరిగే జనగణనలో కులగణను చేర్చే విధంగా ఒత్తిడి తీసుకువచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని అన్నారు. సోషల్ మీడియాలో పెట్టుబడి పెట్టి ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత ్నం చేస్తున్నారని, అటువంటి వారిని అడ్డుకోవాల్సింది కొత్తగా బాధ్యతలు చేపట్టే అధికారులేనని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 2047లో మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందులో భాగంగా విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు ఉద్యోగాలను సైతం తెలంగాణ యువత అందిపుచ్చుకునే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. కార్పొరేట్ రంగానికి అనువైన స్కిల్స్‌ను యువతలో పెంచేందుకు ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్, డిజిపి శివధర్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, వివిధ విభాగాల అధికారులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఇకనుంచి టిజి పిక్స్‌గా తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ లిమిటెడ్ పేరు తెలంగాణ పోలీసు హౌసింగ్ ఇన్ఫ్రాటెక్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిజి పిక్స్)గా మారుస్తూ శనివారం సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. టిజిపిక్స్ ఎండి పోలీసు శాఖలో సీనియర్ ఐపిఎస్ అధికారి రమేష్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. భవిష్యత్తులో టిపిపిక్స్ సంస్థ ప్రభుత్వ సంస్థలకు సాంకేతిక ఆధారిత, వ్యాపార కార్యకలాపాల విస్తరణ, సాంకేతిక సదు పాయాలు అందిస్తుంది. దీంతో పాటు ఇంజినీరింగ్, ప్రాజెక్టుల నిర్వహణ, డిజైన్ల నిర్మాణ సేవలు, క్రీడా సంబంధిత మౌలిక సదు పాయాల ప్రాజెక్టులు, లాజిస్టిక్స్ రంగాలలో సేవలను అందిస్తుంది.

## మామే యముడు

### ఆసిఫాబాద్ జిల్లాలో పరువు హత్య

### 8 నెలల గర్భిణిని గొడ్డలితో నరికాడు

### దహెగాం మండలంలో ఘటన

**దహెగాం, అక్టోబరు 18, ప్రభాతవార్త:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. దహెగాం మండలం గెర్రె గ్రామంలో పరువు హత్య



జరిగింది. కొడుకు కులాంతర వివాహం చేసుకున్నాడని 8 నెలల గర్భిణి అయిన కోడలిని మామ గొడ్డలితో చంపాడు. శని వారం జరిగిన ఈ ఘటన తీవ్ర కల కలం రేపింది. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించగా, ఘటనాస్థలానికి పోలీ సులు, తహసీల్దార్ మునవీర్ షరీఫ్ తదితరులు చేరుకుని ఘటనపై ఆరాతీశారు. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగజ్‌నగర్ డిఎస్‌పి వాహిదొద్దిన్ తెలిపిన వివరాల ప్రకారం.. దహెగాం మండలంలోని గెర్రె గ్రామానికి చెందిన సత్తయ్య కుమారుడు కుమార్ ప్రేమ వివాహం చేసుకున్నాడని, ఇష్టంలేని పెళ్లి చేసుకున్నాడని కారణంతో కోడలు రాణి (శ్రావణి)ని మామ గొడ్డలితో హత్య చేసాడని తెలియజేసారు. మృతురాలు తండ్రి చెన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్తయ్య, కుమార్, కవితపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి తెలిపారు. ఆయనతోపాటు సిఐ కుమార స్వామి, పెంచికల్ పేట్ మండల ఎస్ఐ అనిల్, దహెగాం తహసీల్దార్ మునవీర్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

## బిసిలపై జాతీయ పార్టీలది కపట ప్రేమ: మాజీమంత్రి హరీశ్‌రావు


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు 18:** కాంగ్రెస్, బీజేపీలు బీసీలపై కపటి ప్రేమ కురిపిస్తున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రిజర్వేషన్ల పెంపు పై ఢిల్లీలో కొట్లాడాల్సిన రెండు జాతీయ పార్టీలు బీసీలను మభ్యపెడుతూ గల్లీలో డ్రామాలు చేస్తున్నాయి.. బీసీలను అవమానిస్తున్నాయని శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంది. ఈ రెండు పార్టీలు మద్దతు ఇచ్చాక, బీసీ రిజర్వేషన్ల పెంపు ఆపే వారు ఎవరు? పార్లమెంట్‌లో బీజేపీకి 240 మంది ఎంపీలు, కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీల బలం ఉంది. రిజర్వేషన్ల బిల్లు పెంపును అడ్డుకునేది ఎవరు? ఆరుసార్లు జనాభా లెక్కింపు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు బీసీ గణన చేయలేదు. బీజేపీ అయితే ఏకంగా జనగణనను నాలుగేళ్లుగా వాయిదా వేస్తూ వస్తున్నది. గడిచిన 35 ఏళ్లల్లో ఈ దేశాన్ని కాంగ్రెస్ 15 ఏళ్లు, బిజెపి 17 ఏళ్లు పాలిస్తే ఏనాడు ఈ రెండు పార్టీలకు బీసీలు గుర్తుకు రాలేదు. కానీ ఇప్పుడు రెండు జాతీయ పార్టీలు బీసీలపై కపట ప్రేమతో నటిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఉండాలని 2005లోనే కోరిన దేశంలోనే ఏకైక నేత కేసీఆర్. రిజర్వేషన్లు పెంచాలని రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపారు. స్వయంగా ప్రధానిని కలిసి విజ్ఞప్తిచేశారు. అయినా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చలనం రాలేదు. ఇప్పటికీ రిజర్వేషన్లు పెంచలేదు, బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదు. జితిని ఆబాదీ ఉతనా హక్ అని నినదించే రాహుల్ గాంధీ పార్లమెంట్లో ప్రైవేట్ మెంబర్ బిల్లు ఎందుకు పెట్టడం లేదు? కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు మిగతా బీజేపీ ఎంపీలు ఎందుకు కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదు? రాజకీయ లబ్ధి పొందేందుకు ఇప్పుడు ఒకరిని మించి ఇంకొకరు నటిస్తున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపు సాధించాల్సింది పోయి కాలయాపన చేస్తున్నాయి. ఏ పార్టీ బిల్లు పెట్టి నా దానికి బిఆర్ఎస్ పూర్తి మద్దతు ఉంటుంది. ఎలాంటి పోరాటానికైనా బిఆర్ఎస్ కలిసి వస్తుంది. ఇప్పటికైనా గల్లీలో డ్రామాలు కట్టిపెట్టి.. ఢిల్లీ వేదికగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పోరాటం మొదలు పెట్టాలని కాంగ్రెస్, బిజెపి లను ఆయన డిమాండ్ చేశారు.

# అవసరమున్న వారి వద్దకే ఆంగ్ల విద్య

### పిజి సిలబస్‌లో మార్పులు అవసరం

### వచ్చే యేడాది నుంచి ఇంజినీరింగ్ బి-కేటగిరీ సీట్లకు ఆన్‌లైన్ కౌన్సెలింగ్

### రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి




**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నత విద్యలో అవసరమైన సంస్కరణలు తీసుకొస్తున్నట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి తెలిపారు. తాను ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకొని యేడాది పూర్తయిన సందర్భంగా ఉన్నత విద్యలో తీసుకొచ్చిన సంస్కరణలతోపాటు భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యాచరణను శనివారం ఉన్నత విద్య మండలి కార్యాలయంలో మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యమండలి వైస్‌ఛైర్మన్-1 ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్ కూడా పాల్గొన్నారు. మొదటిసారిగా డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు కూడా ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. యూనివర్సిటీల్లో పరిశోధనలపై జరుగుతున్న నిర్లక్ష్యంపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. పరిశ్రమలతో విద్యాసంస్థల అనుసంధానంపై కూడా ప్రధానమైన దృష్టి పెట్టినట్టు తెలిపారు. ప్లేస్‌మెంట్స్ కోసం ప్రత్యేకంగా ఎంవోయులను చేసుకోవడం జరిగిందన్నారు. ఈ యేడాది త్వరగా ప్రవేశ పరీక్షలను(సెట్స్) ముగించి జూన్ 30 నాటికే విద్యా సంవత్సరం ప్రారంభమ య్యేలా చర్యలు తీసుకు న్నామన్నారు. సెట్స్‌లో మొదటి సారి విద్యార్థుల సౌకర్యార్థం హాల్ టికెట్స్‌లో క్యూఆర్ కోడ్‌ను అమలు చేసి.. విద్యార్థులకు పరీక్షా కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో సులభంగా తెలుసుకునేలా చేశామన్నారు. దోస్త్ ద్వారా మొదటిసారిగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో కూడా స్పాట్ అడ్మిషన్లకి అవకాశం కల్పించా మన్నారు. యేడాది కాలంలో తాను 75 రోజులపాటు సాంకేతిక విశ్వవిద్యాలయైన జేఎన్‌టియు ఇన్‌ఛార్జ్ వీసీగా కొనసాగి 75 రోజులు.. 75 కార్యక్రమాలను నిర్వహిం చినట్టు తెలిపారు. భవిష్యత్‌లో రైజింగ్ తెలంగాణలో యువత భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోను న్నట్టు తెలిపారు. రీజినల్ ఇన్నోవేషన్ క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అలాగే విద్యా వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంగలిజెన్స్(ఏఐ) గవర్నింగ్ సిస్టంను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అవసరం ఉన్న వారి వద్దకే ఆంగ్లవిద్య పేరుతో విద్యార్థులకు అవసరమైన సిలబస్‌ను విద్యార్థులకు అందుబాటులోకి తీసు కొచ్చినట్టు తెలిపారు. ఉన్నత విద్యామండలి వెబ్‌సైట్‌లో దీనిని పొందుపరిచామని విద్యార్థులు వాటిని తమ ఇ-మెయిల్ ద్వారా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఇంజనీరింగ్ బి కేటగిరీ సీట్ల కౌన్సెలింగ్‌ను ఈ ఏడాదిలోనే ఆన్‌లైన్‌లో చేయడానికి ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదని.. వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లో కౌన్సె లింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పీజీ కోర్సుల్లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని పీజీ కోర్సులు చేయడం వలన ఏమీ ఉపయోగం లేకుండా పోతుందని.. అలాగే పీజీ సిలబస్‌లో కూడా మార్పులు తీసుకురావల్సిన అవ సరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉత్తమ పరిశోధనలు చేసిన వారికి రీసెర్చ్ అవార్డు లను ఇవ్వాలనే యోచనలో ఉన్నట్టు ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. రీసెర్చ్‌లను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ అవార్డులను ఇవ్వాలని భావిస్తున్నట్టు ఛైర్మన్ తెలిపారు.

## బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘట్‌బంధన్ గెలుపు ఖాయం

### కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు 18:** బీహార్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆర్జేడీ వామపక్షాలతోకూడిన మహాఘట్ బంధన్ అఖండ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ బీహార్ ఎన్నికల పరిశీలకులు,తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీహార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకునిగా పాట్నా నుంచి పర్యటన ప్రారంభించిన మంత్రి పొంగులేటి శనివారం బీహార్‌లోని పశ్చిమ చంపారన్ జిల్లా నూతన్ అసెంబ్లీ నియోజకవర్గం మహాకూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి అమిత్ గిరి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తమ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికే బీహార్ ప్రజలను చైతన్యపరిచారని, ఆ రాష్ట్రంలో ఓట్ల కుంభకోణాన్ని ప్రజలకు వివరించి మహాఘట్ బంధన్ విజయానికి బాటలు వేశారని అన్నారు. ఇటీవల మహిళలకు తాయిలాలను పంచిన ప్రధాని నరేంద్రమోదీ ఒక విధంగా వారి కూటమి పరాజయాన్ని ముందుగానే అంగీకరించారని, నవంబర్ 14న జరిగే ఓట్ల లెక్కింపుతో ఈ విషయం సుస్పష్టమవుతుందన్నారు.

## మల్లికార్జునఖర్గేని పరామర్శించిన పంచాయతీరాజ్ మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం బెంగళూరులో పరామర్శించారు. ఖర్గే యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

# బిసి కోటాపై త్వరలో ప్రధాని మోడీని కలుస్తాం

### విహెచ్‌తో కలిసి అంబర్‌పేటలో పిసిసి చీఫ్ బైక్ ర్యాలీ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి ఉన్నంత చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదని పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంది కాబట్టే అసెంబ్లీలోఆమోదించామన్నారు. బీసీ రిజర్వేషన్లపై సీఎం రేవంత్ ఆధ్వర్యంలో త్వరలోనే ప్రధాని మోదీని కలుస్తామన్నారు. శనివారం బిసి బంద్‌లో భాగంగా అంబర్‌పేట లో పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిన్‌రెడ్డిలతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ 'బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు. కుల సర్వే చేశాం. జీవో ఇచ్చాం. బిసి బిల్లుకు ఆమోదం తెలపాలని త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రధాని మోదీని కలుస్తాం. ప్రభుత్వ పరంగా 42 శాతంతో ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నాం. సాధ్యాసాధ్యా లు పరిశీలించిన తర్వాత స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటాం' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్.లక్ష్మణ్‌యాదవ్, సిపిఎం మహేందర్, పుల్లా నారాయణ స్వామి, దిడ్డి రాంబాబు, గరిగంటి రమేశ్,లక్‌పతి యాదగిరి గౌడ్, పులి జగన్, గడ్డం లక్ష్మణ్, గడ్డం శ్రీధర్ గౌడ్, సత్యంగౌడ్, పి.రాం మోహన్ రావు,మొత రోహిత్, సత్తిబాబు గౌడ్, తొలు పునూరి కృష్ణగౌడ్, కోటం అనిల్ కుమార్, రావ్ సుధాకర్,కుంకుమ రాజేశ్వరరావు, హరితిలక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో రిజర్వేషన్లు సాధించేదాకా పోరాడుతాం

### రాష్ట్రవ్యాప్తంగా బంద్ విజయవంతం

### బిసి జెఎసి ఛైర్మన్ ఆర్.కృష్ణయ్య



బిసిల బంద్ విజయవంతమైనందుకు అభివాదం తెలుపుతున్న ఆర్.కృష్ణయ , నారగోని, దాసు సురేష్, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 18, ప్రభాతవార్త:** బిసిల రాష్ట్ర వ్యాప్త బంద్‌ను స్పూర్తిగా తీసుకుని 42 శాతం రిజర్వేషన్‌తోపాటు చట్ట సభలలో రాజకీయ రిజర్వేషన్‌లు సాధించేంతవరకు ఉద్యమి స్తామని, నిద్రపోయేది లేదని, తెగించి పోరాడుతామని బిసి జెఏసి ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జరిపిన బిసిల బంద్ విజయవంతం అయ్యాందని, చరిత్రలో నిలిచిపోతుందన్నారు. భవిష్య త్తులో మరిన్ని ఉద్యమాలు చేయా ల్సిన అవసరం ఉందని, ఒకటి, రెండు రోజుల్లో ఫలితాలు వస్తాయన్న ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శనివారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఒకటి, రెండు చిన్న పాటి సమస్యలు మినహా రాష్ట్ర బిసిల బంద్ సంపూర్ణంగా విజయవంతం అయ్యిందని స్పష్టం చేశారు. ఈ బంద్ యొక్క ప్రభావం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దృష్టికి వెళుతుందని, బిసిలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వాలు దిగిరావాలన్నారు. 76 సంవత్సరాలుగా బిసిలకు అన్యాయం జరుగు తున్నదని, కేవలం తమకు రావాల్సిన వాటా గురించి మాత్రమే అడిగామని, 42 శాతం బిసి రిజర్వేషన్‌లపై హైకోర్టులో కేసు ఎందుకు వేశారని, పరోక్షంగా రెడ్డి సంఘం నాయకులను ఆయన ప్రశ్నించారు. ఒడ్ గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర రాజధాని స్థాయి వరకు విజయవంతంగా కొనసాగిందని, అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, వివిధ సంఘాలు సంపూర్ణంగా మద్దతు తెలిపినందకు వారికి ప్రత్యేకంగా ఆర్.కృష్ణయ్య కృతజ్ఞతలు చెప్పారు. ఒకప్పుడు బిసిలు అధికారులను చూస్తే భయపడేవారిని నేడు వారిని బెదిరించస్థాయికి ఎదిగారని తెలిపారు. సమావేశానికి బిసి జెఎసి వైస్-ఛైర్మన్ వి.జి.ఆర్. నారగోని అధ్యక్షత వహించగా, సమావేశంలో కో-ఛైర్మన్ దాసు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివరాలు అప్‌లోడ్ చేయండి

### లేకుంటే ఈ నెల వేతనాలు ఉండవ్

### ప్రభుత్వ ఉద్యోగులను హెచ్చరించిన ఆర్థిక శాఖ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ వివరాలను పోర్టల్‌లో నిర్ణీత సమయంలో అప్‌లోడ్ చేయాలని, లేకుంటే ఈ నెల వేతనాలు చెల్లించలేమని ఆర్థిక శాఖ హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీపకుమార్ సుల్తానియా ప్రభుత్వ విభాగాల అధిపతులకు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు తమ పూర్తి వివరాలను ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఐఎఫ్ఎంఐఎస్) పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అన్ని శాఖలను దేశించింది. ఇందుకు గాను ఈ నెల 25వ తేదీ లోపు వివరాలను అప్‌లోడ్ చేయకపోతే అక్టోబరు నెల వేతనాల బిల్లులు తయారు చేసే పరిస్థితి ఉండదని స్పష్టం చేసింది. ఈ నెల 16 వరకు అప్‌లోడ్ చేసిన వివరాల ప్రకారం మొత్తం 5,21,692 రెగ్యులర్ ఉద్యోగుల్లో 2,22,376 మంది ఉద్యోగుల తమ వివరాలు, మొత్తం 4,93,820 మంది తాత్కాలిక ఉద్యోగుల్లో 2,74,844 మంది సిబ్బంది మాత్రమే వివరాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారని వివరించింది. ఈ లెక్కన మొత్తం 10,15,512 మంది ఉద్యోగుల్లో 4,97,220 మంది ఉద్యోగుల వివరాలను మాత్రమే అప్‌లోడ్ చేశారని, ఇంకా 5,18,292 మంది వివరాలను అప్‌లోడ్ చేయలేదని తెలిపింది. ఇప్పటికైనా అన్ని శాఖల్లోని ఉద్యోగులకు సంబంధించిన ఆధార్, ఫోన్ నంబర్లు, వారు రెగ్యులర్ ఉద్యోగులా, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, గౌరవ వేతనం, డెయిలీ వేజ్, పార్ట్ టైమ్, గెస్ట్, ఫుల్ టైమ్, గంటల వారీగా పని చేస్తున్నారా తదితర అన్ని వివరాలను పోర్టల్‌లో పొందుపరచాలని విజ్ఞప్తి చేసింది. గడిచిన నెల వివరాలను తదుపరి నెల 10వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలంటూ గతంలోనే ఆదేశించినా, పలు శాఖల అధికారులు వాటిని ఖాతరు చేయకుండా వివరాలు అప్‌లోడ్ చేయలేదని అభ్యంతరం వ్యక్తం చేసింది.

## ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో బైఠాయించిన బిఆర్ఎస్ నేతలు



ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో బైఠాయించిన మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 18, ప్రభాతవార్త:** బంద్ ఫర్ జస్టిస్ పేరుతో చేపట్టిన ఈ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ శుక్రవారం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ నేతలు పల్లె రవికుమార్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, అంజనేయులు గౌడ్, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, తుల ఉమ, రాజయ్య యాదవ్ తదితర నేతలు తెలంగాణ భవన్‌లో నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌కు ర్యాలీగా వెళ్లి రహదారిపై బైఠాయించారు. బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీలు వెఖ్యంగబడిగా భాగస్వామ్యం కావొద్దన్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా 42 శాతం రిజర్వేషన్లు వస్తాయన్నారు. బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా తగ్గడానికి వీల్లేదని స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతున్నదని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పెద్ద డ్రామా ఆడుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. హైకోర్టు ఇచ్చిన స్టేతో బీసీలపై ఆ పార్టీ వైఖరి బట్టబయలైందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని మండిపడ్డారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందని ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని చెప్పారు. రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేయడం దారుణ మన్నారు. చెల్లని జీవోలు, ఆర్డినెన్సులను విడుదల చేశారని విమర్శించారు. సమస్యలు పరిష్కరించే నాథుడే కరువయ్యాడని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాయని, కామారెడ్డి డిక్లరేషన్ బూటకమని చెప్పారు.


తెలంగాణ ప్రభుత్వం

ఫారం-VI

భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజినల్ అధికారి, కల్లూరు

భూసేకరణ పునరుపాధి కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు సబ్ రూల్ (1) ఆఫ్ రూల్ (19) అనుసరించి)

జిల్లా కలెక్టర్, సి.ఖమ్మం ఆర్: G1/75652/2024 తేది: 15.10.2025

భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి, కల్లూరు

ఆర్.సి.: A/1116/2025 తేది: 10.10.2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, ఖమ్మం ఆదేశానుసారం ఈ దిగువ చూపిన భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా ఖమ్మం జిల్లా, జిల్లాలోని పెనుబల్లి మండలములోని ఏరుగట్ల గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణము ఎ.09.21½ గుం॥ నిమిత్తం "SRLIP (సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్) కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నందున భావించనైనది.

కావున ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలములోని ఏరుగట్ల గ్రామములో ఉన్న భూమి సుమారు ఎ.09.21½ గుం॥ గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన విధముగా భూ సేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూలు

గ్రామము : ఏరుగట్ల మండలం : పెనుబల్లి జిల్లా : ఖమ్మం

| క్రమ సంఖ్య | సర్వే నెంబరు | భూమి రకం | భూమి వైఖరి | భూసేకరణలో పోవు మొత్తం భూమి ఎ.గుం. లలో | అనుభవదారు/ పట్టేదారు యొక్క పేరు మరియు చిరునామా | హద్దులు: తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | చెట్లు | కట్టడములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 10/2 | మెట్ట | పట్టా | 0.09 | బొంతు నర్సమ్మ భర్త: సత్యం | 10/3 | 10/1 | 11 | 10/3 | | |
| 2 | 10/2 | మెట్ట | పట్టా | 0.01½ | డొంక | | | | | | |
| 3 | 11/2 | మెట్ట | పట్టా | 0.10½ | బొంతు రత్నమ్మ భర్త: సత్యం | 11/1 | 5 | 11 | 10 | - | - |
| 4 | 11/2 | మెట్ట | పట్టా | 0.12½ | బొంతు కృష్ణారావు తండ్రి: గురవయ్య బొంతు నరేంద్ర తండ్రి: వెంకటేశ్వరరావు | 11/1 | 5 | 11 | 10 | | |
| 5 | 5/2 | మెట్ట | పట్టా | 0.02½ | బొంతు కృష్ణారావు తండ్రి: గురవయ్య బొంతు నరేంద్ర తండ్రి: వెంకటేశ్వరరావు | 11 | 6/1 | 4 | 5/1 | | |
| 6 | 5/2 | మెట్ట | పట్టా | 0.22 | [illegible] తండ్రి: పుల్లారావు బొంతు నాగమణి భర్త : పుల్లారావు | 11 | 6/1 | 4 | 5/1 | జామాయిల్-15 | [illegible]-26 |
| 7 | 5/2 | మెట్ట | పట్టా | 0.02 | డొంక | 11 | 6/1 | 4 | 5/1 | - | - |
| 8 | 5/2 | మెట్ట | పట్టా | 0.06½ | [illegible] | 11 | 6/1 | 4 | 5/1 | జామాయిల్-250 | |
| 9 | 5/2 | మెట్ట | పట్టా | 0.16 | లక్కినేని జోగారావు తండ్రి : వీరయ్య | 11 | 6/1 | 4 | 5/1 | మామిడిచెట్లు -30 కొబ్బరిచెట్లు -30 జామాయిల్ -500 [illegible] | |
| 10 | 6/2 | మెట్ట | పట్టా | 0-04 | లక్కినేని జోగారావు తండ్రి : వీరయ్య | 5 | 6/1 | 159 | 6/1 | మామిడిచెట్లు -30 కొబ్బరిచెట్లు -30 జామాయిల్ -500 | [illegible] |
| 11 | 159 | మెట్ట | పట్టా | 0.34 | [illegible] | 4 | 159 | 159 | 6 | [illegible] | - |
| 12–49 | [illegible] | | | | | | | | | | |
| 50 | 96/2 | మెట్ట | పట్టా | 0.10 | [illegible] తండ్రి : సత్యనారాయణ | 96/1 | 96/1 | 96/1 | 96/1 | - | - |
| 51 | 96/2 | మెట్ట | పట్టా | 0.04 | [illegible] సత్యనారాయణ తండ్రి : లక్ష్మయ్య | 96/1 | 96/1 | 96/1 | 96/1 | - | - |
| | | మొత్తం | | 09.21½ | | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందేహక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నం. 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (కేంద్రచట్టం 30/2013), సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, ఖమ్మం మరియు భూసేకరణ అధికారి మరియు ఉప కలెక్టరు, కల్లూరు వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, ఖమ్మం వారు భూసేకరణ అధికారి మరియు ఉపకలెక్టరు, కల్లూరు వారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్-12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, ఖమ్మంగారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/తాకట్టు మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూయజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్-(15) ప్రకారం, జిల్లా కలెక్టర్, ఖమ్మం/భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, కల్లూరు గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియజేయవలసి యున్నది.

సం/-, సబ్ కలెక్టరు కల్లూరు | సం/- అదనపు కలెక్టరు ఖమ్మం జిల్లా | సం/-, కలెక్టరు ఖమ్మం జిల్లా

DIPR RO.NO: 733/LA/PP/Advt/Pub/2025-26

మావోయిస్టుల కట్టడికి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తనవంతుగా పోలీసు విభాగాలకు సహాయం అందించడం మరో విశేషం. ఈ విషయంలో తెలంగాణ పోలీసు తరపున మొదటి అడుగు పడగా ఆ తరువాత ఇతరరాష్ట్రాలు కూడాలబ్ధిపొందాయని చెప్పాలి. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిషా, ఛత్తీస్‌ఘడ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా వుండగాఈ సమస్య నుంచి గట్టేందుకు ఆయా రాష్ట్రాలు అనేక ఇబ్బందులు పడ్డాయి. అయితే వై.ఎస్‌రాజశేఖర్ రెడ్డి ఉమ్మడిఏపికి సిఎంగావున్న సమయంలో జరిగిన చర్చలు, అనంతర పరిణామాల నేపథ్యంలో నక్సలైట్ల ఉనికి చాలావరకు తగ్గింది. ఇదే సమయంలో నల్లమల అడవుల్లోని అనేక



ప్రాంతాలలో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో అనేకమంది మావోయిస్టుఅగ్రనాయకులు హతమవడం, ఇదే సమయంలో చాలామందిమావోయిస్టులు లొంగిపోవడం జరిగాయి. ఇలా జరగడానికి అప్పట్లో ఉమ్మడి ఎపి పోలీసు విభాగం ఉపగ్రహాల సహాయం తీసుకోవడం కారణమని హక్కులసంఘాలు వెల్లడించాయి. ఉపగ్రహాల సహాయంతో నక్సలైట్ల కదలికలపై నిఘా వుంచి వారిని మట్టుపెట్టారని ఆరోపణలు వచ్చాయి. నక్సలైట్ల కదలికలపై ఎప్పటికప్పుడు వివరాలు సేకరించేం దుకు ఇస్రోకు సంబంధించిన ఫోటోలను వాడుకోవాలని నిర్ణయించిన పోలీసు బలగాలు ఈ విషయంలో మెరుగైన ఫలితాలు అందుకున్నాయి.

# వరుస ఎన్‌కౌంటర్లు... భారీగా లొంగుబాట్లు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

విప్లవాల యుగం మనది విప్లవిస్తే జయం మనది" అంటూ భూమికోసం, భుక్తికోసం, పీడిత జనం విముక్తి కోసం అడవిబాట పట్టిన అన్నలపై పెరిగిన రాజ్య హింసతో అడవిలో అలజడి మొదలైంది. ప్రభుత్వం అడువుల్లో సైనిక క్యాంపులు పెట్టి డ్రోన్స్ అత్యాధునిక పద్ధతిలో ఏరివేతకు దిగడంతో ఏడాదిగా నక్సలైట్లకు వరుస దెబ్బలు తగులుతున్నాయి. వచ్చేఏడాది మార్చి నాటికి భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మారుస్తామని కేంద్రం ప్రకటించి అందుకు తగినట్లుగా ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తుండగా దీని కారణంగా ఓవైపు వరుస ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో నక్సలైట్లు మరణిస్తుండగా ఇంకోవైపు అంతకు రెట్టింపు సంఖ్యలో మావోయిస్టులు పోలీసులకు లొంగిపోతున్నారు. తమపై పోరాటం ఆపితే చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించగా వారికి మద్దతుగా ప్రజా సంఘాలు సైతం ఆందోళన చేసినా కేంద్రం ససేమిరా అనడంతో పోలీసుల కూంబింగ్ నిరంతరంగా కొనసాగుతూనే వుంది. ఈ క్రమంలో ఒకప్పుడు దేశంలోని అనేక రాష్ట్రాల్లో సమాంతర ప్రభుత్వాలను నడిపిన మావోయిస్టులు నేడు ఉనికి కోసం పోరాటం చేయాల్సి వస్తోందని నిపుణులు అంటున్నారు. ఇదే సమయంలో వేల నుంచి వందలకు పడిపోయిన నక్సలైట్ల సంఖ్య పోలీసు గణాంకాల ప్రకారం పదులకు చేరింది. మావోయిస్టు పార్టీ గురించి దేశంలో అందరికి తెలిసిందే. ఒకప్పటి పీపుల్స్ వార్‌గా వుండి ఆ తరువాత సిపిఐ (ఎంఎల్)తో కలిసి మావోయిస్టుగా ఏర్పాటయ్యాక మావోయిస్టు పార్టీ ఓ వెలుగు వెలిగింది. 2004లో మావోయిస్టు పార్టీ ఏర్పాటవగా దాని తరువాత ఆ పార్టీ దేశంలోని అనేక రాష్ట్రాలలో తమ పట్టును కొనసాగించింది. ఆ సమయంలోనే ఉమ్మడి ఎపి సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి మావోయిస్టులతో జరిపిన చర్చలు దేశ వ్యాప్తంగా సంచలనం రేపడంతో పాటు తీవ్రచర్చకు దారితీసింది. 1960లో బెంగాల్‌లో చారు మజుందార్ నాయకత్వంలో నక్సలైట్ల ఉద్యమం మొదలయ్యాక అనేక మార్పులకులోనైన మావోయిస్టు పార్టీ 2004లో పటిష్టమై ఆ తరువాత ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో వరుసగా ఎదురు దెబ్బలు తినాల్సి వచ్చింది.

2004కు ముందే నక్సలైట్ల ఏరివేతకు ఏర్పాటైన గ్రే హౌండ్స్ దళాలు చర్చల విఫలం తరువాత మావోయిస్టులపై వరుసగా దాడులు చేస్తూ వారి ఉనికిని ఉమ్మడి ఏపిలో నామమాత్రంగా చేయడంలో సఫలమయ్యింది. టెక్నాలజీని, ఉపగ్రహాలను వాడి పోలీసులు నక్సలైట్లపై పైచేయి సాధించారు. ఈ నేపథ్యంలోనే ఒకప్పుడు ఉమ్మడి ఏపిలో నల్లమలఅడవుల్లో పూర్తి ఆధిపత్యం కనబరచిన మావోయిస్టులు ఆతరువాత పట్టును



కోల్పోయి ప్రస్తుతం ఛత్తీస్‌ఘడ్, ఝార్ఖండ్, మహారాష్ట్రలకు వలసవెళ్లారు. ప్రస్తుతం నక్సలైట్ల ప్రభావిత జిల్లాలు ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్, సుకుమా, నారాయణపూర్‌లకే పరిమితమయ్యాయి. 2004 తరువాత మావోయిస్టులు కొంతకాలం ఉమ్మడి ఏపిసహా పలు ఒడిషా, బెంగాల్‌లలో పోలీసులపై దాడులకు పాల్పడ్డా 2014లో ఆపరేషన్ గ్రీన్ హంట్ మొదలవడంతో నక్సలైట్లపై పోలీసులు పైచేయి సాధించారు. ఈ సమయంలోనే సిఆర్‌పిఎఫ్‌లో కోబ్రా పేరిట ప్రత్యేక బలగాన్ని ఏర్పాటు చేసినక్సలైట్ల ఏరివేతకు రంగంలో దింపారు. ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను రద్దుచేశాక ప్రస్తుతం కగార్ కొనసాగుతోంది. మావోయిస్టుపార్టీ గురించి పోలీసులవద్ద వున్న గణాంకాల ప్రకారం ఛత్తీస్‌ఘడ్‌లోనే వారి ఉనికి వుంది. దీని తరువాత మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో కొంతమేర వుంది. ఉమ్మడి ఎపి సహా ఒడిషాలో వారి సానుభూతిపరులు కొంతమేర వున్నారు.

అయినప్పటికీ ఈ మూడు రాష్ట్రాల్లో నక్సలైట్ల వ్యతిరేక విభాగం బలంగానే వుండడంతో పాటు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో నిత్యం కూంబింగ్ చేస్తూనే వున్నారు. మావోయిస్టు పార్టీ గురించి పోలీసుల వద్ద వున్న రికార్డుల ప్రకారం కేంద్ర కమిటీలో 18 మందివరకు వుండగా ఇందులో తెలంగాణకు చెందిన వారు 12 మంది వున్నారు. వీరిలో పార్టీలో జరిగిన తీవ్రంగా విభేదించిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్, అలియాస్ భూపతితోపాటు మరో సీనియర్ నాయకుడు తక్కెళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్నలు తమ అనుచరులతో కలిసి ఆయుధాలతోసహా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ పోలీసులకు లొంగిపోయారు. ఇదే సమయంలో మావోయిస్టు పార్టీ దివంగత నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ సతీమణి పోతుల సుజాత సహా మరో ముగ్గురు ముఖ్య నాయకులు తెలంగాణ పోలీసులకు లొంగిపోయారు. వీరితోపాటు మరో 200మంది నక్సలైట్లు త్వరలో లొంగిపోతున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఢిల్లీలో ప్రకటించారు. ఇక మావోయిస్టు పార్టీ ప్రస్తుత కార్యదర్శి తిప్పిరి తిరుపతి నియమితుడైనట్లు వార్తలు వస్తుండగా దీనిని పోలీసులు ఇంకా ధృవీకరించలేదు. తిరుపతి నియామకాన్ని మల్లోజుల వేణుగోపాల్ రావు వ్యతిరేకించినట్లు వార్తలు రావడంతో ఈ కారణంగానే ఆయన తన అనుచరులతో ఆయుధాలతో సహా లొంగిపోయినట్లుగా పోలీసులు చెబుతున్నారు. ఆ పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాళ్ల కేశవరావు అలియాస్ బసవరాజ్ రెండు నెలల క్రితం ఛత్తీస్‌ఘడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోవడంతో ఆయన స్థానం చాలా రోజుల పాటు ఖాళీగా వుంది. గతంలో నక్సలైట్ల ఉద్యమం మొదలైన తొలినాళ్లలో పార్టీ అగ్రనేతగా వున్న చారు మజుందార్ పోలీసు కాల్పుల్లో మరణించగా ఆ తరువాత ఆ స్థాయి నాయకుడుగా వున్న బసవరాజ్ ఎదురుకాల్పుల్లో మరణించారు. మావోయిస్టు పార్టీ తెలంగాణ యూనిట్ వరకు వస్తే 72మంది వున్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా పార్టీలో వున్న వారి సంఖ్య 400 లోపేనని గణాంకాలు చెబుతున్నాయి. దీనిని మావోయిస్టు పార్టీఖండించడం గమనార్హం. అయితే ఛత్తీస్‌ఘడ్‌లో ఆ పార్టీ ఉనికి ఇంకా బలంగానే వుందని పోలీసులు చెబుతున్నారు. ఛత్తీస్‌ఘడ్‌తో పాటు మహారాష్ట్రలోని గడ్చిరోలిలో కొంతభాగం కలిపివున్న నక్సలైట్ల కోట అబూజ్‌మడ్‌లో పోలీసులు ఇప్పటికేవారి భాగాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అబూజ్‌మడ్ పరిధిలో దివంగత మావోయిస్టు అగ్ర నాయకులు అక్కిరాజు హరగోపాల్ అలియాస్ రామకృష్ణ సహా అనేకమంది స్మారకాలు వుండగా వాటిని పోలీసులు బుల్డోజర్లతో కూల్చి వేశారు. ఈ ప్రాంతంలో పదుల సంఖ్యలో పోలీసు క్యాంపులు ఏర్పాటు చేసి వేల సంఖ్యలో పారా మిలటరీ బలగాలను మోహరించారు. ఒకప్పుడు ఇదే అబూజ్‌మడ్‌లో జనత సర్కారు పేరిట మావోయిస్టు పార్టీ దళాలు పాటు సమాంతర సర్కారు నిర్వహించడం విశేషం. ఇప్పుడు ఇదేప్రాంతంలో వారు ఉనికి కోసం పోరాటం చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. అబూజ్‌మడ్‌లో నక్సలైట్ల ఏరివేతకు పోలీసులు డ్రోన్లను వాడడంతో పాటు స్థానికులతోకలిసి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడం గమనార్హం. ప్రస్తుతం ఆపరేషన్ కగార్ ఛత్తీస్‌ఘడ్‌తో పాటు మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో వేగంగా సాగుతోంది. వచ్చే ఏడాది మార్చి నాటికి ఈ ప్రాంతంలో నక్సలైట్లు లేకుండా చేయాలని కేంద్రం నిర్ణయించడంతో దానికి అనుగుణంగా పోలీసు బలగాలు ముమ్మరంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఓవైపు నక్సలైట్ల ఏరివేతకు కూంబింగ్ నిర్వహిస్తూనే మరోవైపు పార్టీలోవున్నకొద్దిమంది అగ్రనాయకులను కూడా జనజీవన స్రవంతిలోకి వచ్చేలా వారి కుటుంబ సభ్యులు, స్నేహితులచేత ఒత్తిడి తీసుకువచ్చేందుకు పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించింది. చిన్నాచితక నాయకులకన్నా ముఖ్య నాయకులుగా వయోభారంతో వున్న సెంట్రల్ కమిటీ సభ్యులు, రాష్ట్రస్థాయి నాయకుల లొంగుబాటు పోలీసుశాఖ తెరవెనుక వ్యూహాలను అమలుచేయసాగింది. లొంగిపోయిన నేతలకు భారీ పునరావాసప్యాకేజీ అందించడంతోపాటు అవసరమైతే వారువిదేశాలలో నివసించేందుకు ఏర్పాట్లు చేసేందుకు కూడా కేంద్రం అంగీకరించిందని తెలుస్తోంది. మావోయిస్టు పార్టీపై ఆపార్టీకిచెందిన వారిచేత విమర్శలు చేయించడం, లొంగిపోయిన వారిచేతపార్టీ తప్పిదాలను చెప్పించడం వంటివి చేయించాలని కేంద్రంవ్యూహాల్లో భాగంగా కనిపిస్తోంది. ఈ విషయంలో పోలీసుబలగాలు ఇప్పటికే కొంతమేరవిజయం సాధించగా దీనిని మరింతగా అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ●

---

బీహార్

# కింగా! మేకరా?

**ఎ.వి.వి ప్రసాద్**

ఇప్పుడు దేశంలో అందరి దృష్టి బీహార్ ఎన్నికల పైనే. అటు అధికార ఎన్డీయే కూటమి, ఇటు విపక్ష మహాఘట్‌బంధన్ హోరాహోరీ పోరు నడుమ 'జన్ సురాజ్' అనే కొత్త పార్టీ రంగంలోకి ప్రవేశించడమే అందుకు కారణం. ఆ పార్టీ వ్యవస్థాపకుడైన ప్రశాంత్‌కిశోర్ (పికె)కు 'ఎన్నికల వ్యూహ కర్త' గా దేశమంతా పేరు రావడంతో ఆయన పార్టీ కూడా 'ఆప్' తరహాలోనే ప్రారంభంనుంచే సంచలనం సృష్టించింది. అయితే ఆయన వ్యక్తిగతంగా తెచ్చుకున్న పేరు ఎన్నికల్లో పార్టీకి ఎన్నిఓట్లు, సీట్లు సాధించగలదన్నదే ప్రశ్న. సుదీర్ఘ పాలనానుభవం గల నేతగా జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ మరోసారి సిఎం కావడానికి యధాశక్తి ప్రయత్నిస్తుండగా, మహాఘట్ బంధన్‌లోని ఆర్జేడీ నేత, లాలూ కుమారుడైన తేజస్వి యాదవ్ కూడా ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. అయితే ఆ కూటమిలోని కాంగ్రెస్ ఆలోచనలు భిన్నంగా కనిపిస్తున్నాయి. రాహుల్ జరిపిన ఓట్ అధికార యాత్ర తరువాత ఆ పార్టీ పరిస్థితి కొంత మెరుగుపడినట్లు కనిపించినా మొత్తంమీద గత ఎన్నికల్లో వచ్చిన19సీట్ల కంటే మించకపోవచ్చనీ, రెండు మూడు సీట్లు అదనంగా వస్తే రావచ్చనీ పరిశీలకులు భావిస్తున్నారు. ఆర్జేడీకి 75, బిజెపికి 74 సీట్లు ఉండడంతో ఈసారి కూడా అదే తరహాలో పోటీ ఉండవచ్చనుకొంటున్నారు. దానికి ముందు 2015 ఎన్నికల్లో ఆర్జేడీకి 80రాగా, జెడియుకు 71, కాంగ్రెస్‌కు 27సీట్లు లభించాయి. అదే 2024 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి, జెడియుకు సమానంగా చెరో 12 సీట్లు లభించగా, ఆర్జేడీకి 4, కాంగ్రెస్‌కు 3 మాత్రమే లభించాయి. దీనిని బట్టి చూస్తే బిజెపి, జెడియు ఒక పక్క, ఆర్జేడీ, కాంగ్రెస్ మరో పక్క తమ బలాబలాలు తేల్చుకోవడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు స్పష్టమవుతుంది. బిజెపి, జెడియుకు కొన్ని పర్యాయాలు సీట్లలో హెచ్చు తగ్గులు ఉన్నా స్పష్టమైన ఓటుబ్యాంకు ఉంది. అలాగే ఆర్జేడీ, కాంగ్రెస్‌కు కూడా నికరంగా లభించే ఓట్లు ఉన్నాయి. ముఖ్యంగా అధికశాతం ఉన్న యాదవ ఓట్లు ఆర్జేడీకే ఎక్కువగా లభించడం గత ఎన్నికల్లో కనిపిస్తుంది. దశాబ్దాలుగా బీహార్ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఒబిసిల్లో యాదవులు అత్యధికంగా దాదాపు 15 శాతం ఉన్నారు. తర్వాత కోయిరీలు దాదాపు 5 శాతం ఉన్నారు. ముస్లింలు దాదాపు 18 శాతంతో కీలకపాత్ర వహిస్తున్నారు. 2020 ఎన్నికల్లో ముస్లిం ఓట్లను ఆర్జేడీ కూటమి 74శాతం పొందగా, ఎన్డీయే కూటమికి 5 శాతం లభించాయి. అంటే ముస్లిం ఓట్లు ఎటువంటి కీలకపాత్ర పోషిస్తున్నాయో అర్థమవుతుంది. బహుశా అందుకే కావొచ్చు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఈసారి 100 సీట్లలో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పరిస్థితిలో జన్ సురాజ్ పోషించే పాత్ర ఏమిటన్నదే ప్రశ్నార్థకంగా మారింది.



ప్రశాంత్ కిశోర్

18 యేళ్లుగా అధికారంలో ఉన్న నితీశ్ కుమార్‌వల్ల బీహార్ సాధించిన అభివృద్ధి ఏమీ లేదనీ, నిరుద్యోగం, వలసలు పెరిగిపోయాయనీ పికె తన ప్రచారంలో ప్రధానంగా ఆరోపిస్తున్నారు. కులం, కుటుంబ రాజకీయాల నుంచి బీహార్‌కు విముక్తి కలిగించవలసిన సమయం ఆసన్నమైందంటున్నారు. ఊరూరా పాదయాత్రలు చేస్తూసుపరిపాలన, సామాజిక న్యాయం, యువత, మహిళా సాధికారత వంటి అంశాలపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. ఆయన సొంత పార్టీ జన్ సురాజ్ ను స్థాపించి యేడాది మాత్రమే అయింది. గత సంవత్సరం అక్టోబర్ 2న పార్టీ ప్రారంభించినప్పటి నుంచి సామాజికవేత్తలు, మేధావులు, మాజీ ఉన్నతాధికారులను ఏకం చేసే ప్రయత్నం చేశారు. అధికార, విపక్షాలకంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. అన్ని స్థానాలకు పోటీ చేయడంతో పాటు 150 సీట్లు తమకు కచ్చితంగా వస్తాయంటున్నారు. అభ్యర్థుల జాబితాలో వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూలు కులాల వారు ఎక్కువ. ఎటువంటి నేరచరిత్ర లేనివారికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. తానుపోటీ చేయడంలేదనీ, పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యమనీ అంటున్నారు. తాను ఏ పార్టీతో జతకట్టబోనని పికె ప్రకటించినా, ఆర్జేడీ, కాంగ్రెస్‌తో ఆయన లోపాయికారీగా ఒక అవగాహనకు వచ్చారనే అభిప్రాయం వినిపిస్తోంది. అదేనిజమైతే అధిక సీట్లు సాధించి కింగ్ కావడం కంటే, ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమిని అధికారంలోకి తేవడానికి ప్రశాంత్ కిశోర్ కీలక పాత్ర పోషించగలరని తెలుస్తోంది. ఆయన చెబుతున్నట్లుగా జన్ సురాజ్‌పార్టీకి 150 సీట్లు వచ్చే పరిస్థితి లేకపోయినా మూడులేదా నాలుగుశాతం ఓట్లతో 20 నుంచి 25 సీట్లు సాధించగలదని అంటున్నారు. గతంలో ప్రధాని మోడీకి చాలా సన్నిహితంగా ఉన్న పికెతర్వాత విభేదాలు వచ్చినా తిరిగి చేతులుకలపడానికి కూడా అవకాశాలున్నాయి. రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే. పికె ఇప్పుడు సొంతపార్టీ రాజకీయవ్యూహంతో సాగుతున్నారు గనుక ఎన్నికల అనంతరం సమీకరణాలు ఎలామారినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఆర్జేడీ, బిజెపిమధ్య బలాబలాలు తేలవలసివచ్చినప్పుడు పికె ఎటు మొగ్గుచూపుతారనే అంశంపైనే కొత్త ప్రభుత్వం ఆధారపడి ఉంటుందనవచ్చు. రాహుల్ గాంధీ కూడా ఓట్ల చోరీ ప్రచారంతో కొంత సంచలనం సృష్టించినా, చెప్పిన 'హైడ్రోజన్ బాంబు' ఇప్పటికీ పేల్చకపోవడంతో ఆయన మాటలపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతున్నట్లే కనిపిస్తోంది. అంటే కాంగ్రెస్ కంటే జన్ సురాజ్ పార్టీయే ఎన్నికల అనంతరం కీలక పాత్ర పోషించవచ్చనీ, పికె కింగ్ మేకర్ పాత్రకే ప్రాధాన్యమిస్తారనీ భావిస్తున్నారు. బీహార్ రాజకీయాల్లోకి వేటగానిగా ప్రవేశించాననని చెప్పిన పికె ఎంత వేటాడుతారో, లేక ఆయన్నే మిగిలిన పార్టీలు ఆడుకుంటాయో చూడాలి. బీహార్ ప్రజలు కూడా ఈసారి ఎవరిని విశ్వసించాలో తెలియని అయోమయంలో పడినట్లు కనిపిస్తోంది. ఈసారి అంచనాలకు భిన్నమైన ఫలితాలే లభించగలవని పరిశీలకులు అంటున్నారు. ●

---

పెరూ

# కొత్త అధ్యక్షుడికీ 'జెన్‌జడ్' సవాళ్లు!

**గన్ని మోహన్**

దక్షిణ అమెరికా ఖండంలో చిన్న దేశం అయిన పెరూలో కూడా ఇప్పుడు జన్‌జడ్ ఆందోళనలు మిన్నంటాయి. ఫలితంగా ఉన్న అధ్యక్షురాలు పరారై ఇతర దేశానికి ఆశ్రయంకోసం పోవాల్సి వచ్చింది. ప్రస్తుత అధ్యక్షుడు జోస్ జెరీ కూడా రాజీనామా చేయాలన్నఆందోళనలు జెన్‌జడ్ కొనసాగిస్తోంది. పట్టుమని పదిరోజులు కూడా కాకముందే కొత్త అధ్యక్షుడికి జెన్‌జడ్ నిరసనల సెగ తీవ్రస్థాయిలోనే ఎదురైంది. నేపాల్, ఫిలిప్పీన్స్, ఇండోనేసియా, కెన్యా, మొరాకోల్లో భారీఎత్తున ఎగిసిపడిన ఈ జన్‌జడ్ ఆందోళనలు పెరూను కూడా చుట్టుముట్టాయి. ఆందోళనకారులు నల్ల జెండాలు ధరించి వీధుల్లోకి వచ్చి నినాదాలు ర్యాలీలతో హోరెత్తిస్తున్నారు. ఒకప్పుడు శ్రీలంక, బంగ్లాదేశ్‌లలో చోటు చేసుకున్న ఘర్షణలు హింసాత్మక సంఘటనలే ఇప్పుడు పెరూలో కూడా నెలకొన్నాయి. సుమారు వందమందికిపైగా గాయపడ్డారు. వీరిలో 80 మందివరకూ పోలీసులు పదిమంది జర్నలిస్టులు కూడా ఉన్నారు. మంచి వేతనాలు, పింఛన్లు అమలుచేయాలని, అవినీతిని అరికట్టాలని, అవినీతిని నిర్మూలించలేని ప్రభుత్వం మాకొద్దు అంటూ జన్‌జెడ్ యువతరం తమ ఆందోళనలు కొనసాగిస్తోంది. ఇందులో భాగంగానే దశాబ్దకాలంలో ఏడో అధ్యక్షుడు కొద్దిరోజుల క్రితమే ప్రమాణం చేసిన జోస్‌జెరీ కూడా రాజీనామా చేయాలంటూ నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో అతడు ఒక మహిళపై లైంగిక దాడి చేసాడని, పదవిలో కొనసాగేందుకు ఎంత మాత్రం అర్హుడు కాదని, అలాగే సంక్షేమకారక ప్రభుత్వం దిశగా తాను పనిచేస్తానని చెప్పినా నిరసనకారులు విశ్వసించడంలేదు. ప్రమాణం చేసిన వారం రోజుల్లోపే ఆయనతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు మొత్తం దిగిపోవాలంటూ నిరసనకారులు మరింత రెచ్చిపోతున్నారు. అవినీతిని సమూలంగా నిర్మూలించే ఆరుచట్టాలను నిర్వీర్యంచేసారని తక్షణమే ప్రస్తుత ప్రభుత్వం దిగిపోవాలంటూవారు డిమాండ్ చేస్తున్నారు. నేరాలను కట్టడిచేయాలని, తుదముట్టించేందుకు తనకు కొన్ని విస్తృత అధికారాలు కావాలని పార్లమెంటులోకూడా ప్రసంగించేందుకు వచ్చిన జోస్‌జెరీ ఆందోళనకు జడిసేది లేదని, రాజీనామా చేసే ప్రసక్తేలేదని మొండికేసారు. అయితే ఆందోళనల్లో కాల్పుల సంఘటనపై విచారణ జరిపిస్తామని హామీ మాత్రం ఇచ్చారు. చనిపోయింది హిప్‌హాప్ గాయకుడు ఎడ్యురాడో రూయిజ్ కావడంతో నిరసనలు మరింతపెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో చెలరేగిన యువతరం ఆందోళనలతరహాలోనే ఇప్పుడు పెరూలో కూడా ఉన్నాయి. ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్, ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం ఉన్న దేశంగా నిలిచింది. అయితే దేశంలో ప్రజ్వరిల్లిన ఈ ఉద్యమం మళ్లీ ప్రభుత్వాన్ని కుప్పకూల్చే స్థితికితెచ్చింది. బ్రెజిల్ అర్జంటీనాల తర్వాత దక్షిణ అమెరికా ఖండంలో మూడో అతి పెద్ద దేశం అయినా ఇటీవలికాలంలో చెలరేగిన హింస గతంలో ఎన్నడూ కూడా సంభవించ లేదు.



జోస్ జెరీ


కారణం ప్రభుత్వాల్లో పారదర్శకత ఉండా లని, ప్రజల సంక్షేమం, ఉపాధికల్పన వంటివి రానురాను కనుమరుగవుతున్నాయన్న ఆక్రోశం అక్కడి యువతలో పేరుకునిపోయాయి. గత అధ్యక్షురాలు డినా బోలువార్టేను పెరూకాంగ్రెస్ తొలగించి ఆయన స్థానంలో 38ఏళ్ల న్యాయవాది జోస్‌జెరీని నియమించింది. నేరాలను కట్టడి చేయడంలో డెన్ బోలువార్టే ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వంలో ఎంతమాత్రం కొనసాగేందుకు వీలులేదంటూ ప్రవేశపెట్టిన పదవీచ్యుతి తీర్మానం మెజార్టీ సభ్యులు ఆమోదించడంతో వెంటనే తొలగించడం, ఆపై జోస్‌జెరీ నియామకం చకచకా జరిగిపోయాయి. అయితే జెరీ నాయకత్వంపై జెన్‌జెడ్‌కు నమ్మకంలేదు. ఎందుకంటే దేశంలో ప్రజలను బెదిరించి దోపిడీ చేస్తున్న ఫిర్యాదులు 15,989కిపైగా వచ్చాయి. గత ఏడాదికంటే 28శాతం పెరిగిపోయాయి. రెండేళ్ల క్రితం కూడా ఇలాంటి ఉద్యమమే నడిచింది. అయితే ఆనాటి ఉద్యమాన్ని ప్రభుత్వం అణిచివేసింది. ప్రభుత్వం అధికార దమనకాండ నిర్వహించిందన్న విమర్శలు కూడా ఉన్నాయి. 50మందికిపైగా ఆనాడు చనిపోయారు. అయితే ఇప్పటి ఆందోళన వేరుగాఉంది. అవినీతి, నేరాలను సమూలంగా కట్టడిచేసే ప్రభుత్వం కావాలని, అలాగే యువతరానికి ఉపాధి భరోసాతోపాటు పింఛన్లు కూడా కల్పించాలంటూ ఆందోళనలు కొనసాగాయి. కొత్త ఉద్యమం నెలరోజులనుంచే ప్రారంభమైనా పెరూలో కొత్తఅధ్యక్షుడికి సైతం ఈనిరసన సెగలు తగిలాయి. అందుకు కారణాలు కూడా అనేకం కనిపిస్తున్నాయి. జోస్‌జెరీదికూడా నిరంకుశ మనస్తత్వమేనని, గతంలో ఒక మహిళపై అత్యాచారం చేసారన్న ఆరోపణలున్నాయి. పెరూలో లైంగిక హింస ఆరోపణలను తీవ్రంగా పరిగణిస్తారు. అందువల్లనే ఇప్పుడు జెన్‌జడ్‌తరం ప్రస్తుత అధ్యక్షుడు కూడా దిగిపోవాలని, అసలు మొత్తంప్రభుత్వం రాజీనామాచేసి తిరిగి ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌తో ఉన్నారు. అంతేకాకుండా జోస్‌జెరీ రద్దుచేసిన చట్టాలను పునరుద్ధరించాలని, నేరాలను కట్టడిచేయాలంటే ఈచట్టాలే ముఖ్యమని ఆందోళనకారులు చెపుతున్నారు. వీటిని రద్దుచేయడంవల్ల క్రిమినల్ ముఠాలకు మద్దతిచ్చినట్లయిందని జోస్‌పై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు జెన్‌జడ్ నిరసనల్లో పాల్గొంటున్న మహిళలే అధికశాతం జోస్‌ని అంగీకరించడంలేదు. రేపిస్ట్ జెరీ అని నినాదాలుచేస్తూ చప్పట్లుకొడుతూ దిగిపోవాలంటూ డిమాండ్ చేస్తుండటం కొత్త అధ్యక్షుడికి ఆదిలోనే సవాళ్లు ఎదుర్కొనక తప్పడంలేదు. కేవలం పింఛన్‌ఒక్కటే కాకుండా ఇతరత్రా ప్రజల్లో అభద్రతాభావం పెరిగింది. ప్రభుత్వ సామర్థ్యంపై అపనమ్మకం ఏర్పడింది. అవినీతిని కట్టడిచేయలేని ప్రభుత్వం మాకొద్దు అంటూ ఈయువతరం వీధుల్లోకి రావడంతో ఇపుడు పెరూ మొత్తం అసంతృప్తిజ్వాలల్లో రగిలిపోతున్నది. రాజీనామాకు మొండికేసిన కొత్త అధ్యక్షుడు జోస్‌జెరీ ఈసవాళ్లను ఎలా ఎదుర్కొంటారన్నదే ఇప్పుడు ఆదేశంలోరాజకీయ పరిశీలకులకు అంతుబట్టకుండా ఉంది. ●

---

# బిసి రిజర్వేషన్ల రక్షణ కవచం తొమ్మిదో షెడ్యూల్

**పుల్లెంల గణేష్**

భారతీయ పౌర సమాజంలో ప్రస్తుతం అంతర్గతంగా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలల్లో అతిపెద్దది కుల గణనతో కూడిన జనగణన. మరీ ముఖ్యంగా చెప్పాలంటే బీసీ కులాల సమస్యలే నేడు దేశసమస్య. మరిఇంత పెద్ద సమస్యకి శాశ్వత పరిష్కార మార్గం చూపించకుండా, అగ్రకుల పాలకవర్గాలు తరతరాలుగా బీసీల స్థితిగతులను మార్చడానికి పాటుపడడం లేదు అంటే ఉద్దేశపూర్వకంగానే ఆయా రాష్ట్రాలను, కేంద్రాన్ని పాలిస్తున్న అగ్రకుల పాలక వర్గాలు పార్టీలకతీతంగా బీసీ కులాల అభివృద్ధి వ్యతిరేకులుగా నిరూపించుకుంటున్నారు కదా. ప్రస్తుతం తెలంగాణ రాజకీయ సమకాలీన అంశాల్లో బీసీకులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్స్ కల్పించాలనే అంశం విపరీతంగా చర్చకు వస్తున్నది. అందుకు ప్రధాన కారణం 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి కమిటీ తీర్మానంలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తదనంతరం బీసీ కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. అందులో భాగంగా ముందుగా వివిధ సామాజిక వర్గం వారీగా కులగణన చేపట్టి 56 బీసీ కులాలు, 18ఎస్సీ కులాలు, 12ఎస్టి కులాలు, 15అగ్రకులాలు ఉన్నాయని లెక్కించడం జరిగింది. ఐతే భారత రాజ్యాంగంలో 50 శాతం పైబడి రిజర్వేషన్లు దాటకూడదని ఎక్కడ లేనప్పటికీ ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పులో(1992) ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు మించకూడదని తీర్పునివ్వగా, నేడు స్థానిక సంస్థల్లో కూడా 50 శాతం రిజర్వేషన్స్ మించకూడదని ఆధునిక అనాగరిక చర్యకు నిదర్శనం. ఎందుకంటే భారతదేశం అంటేనే విభిన్న సంస్కృతుల సమ్మేళనం కాబట్టి జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి వారి జనాభా ప్రకారం సామాజిక, రాజకీయ, ఆర్థిక ఇలా సమస్తరంగాల్లో సమాన వాట దక్కాలి. అదే స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య పార్లమెంటరీ ప్రభుత్వంతో కూడిన స్వాతంత్ర, గణతంత్ర రాజ్యానికి నిదర్శనం. కాబట్టి భారతీయ కుల, మత అసమానత సమాజంలో సామాజిక రుగ్మతలని రూపుమాపడానికి సమసమాజ నిర్మాణంలో భాగంగా భారత రాజ్యాంగంలో రిజర్వేషన్స్ పొందుపరచబడం వాటి ఉద్దేశం తప్ప, ఆర్థికంగా వెనుకబడ్డారని నెపంతో రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ మౌలిక సూత్రానికి విరుద్ధం, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా అగ్రకులాలని ఆకర్షించడానికి 5 శాతంకూడా లేని అగ్రకుల పేదల కోసం ఆర్థిక అంశాల పేదరికన్ని జోడించి ఈ ఈ బ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకురావడం అంటే ఒక రకంగా దేశంలో తరతరాలుగా ఏ ఆధారం లేక కడు పేదరికంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు అడ్డుకుంటున్నాయి. అగ్రకులాల నుండి ఎలాంటి సామాజిక రాజకీయ పోరాటలు జరగనప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం రెండవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తదనంతరం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చి, ఒకవిధంగా అణగారిన వర్గాల రిజర్వేషన్స్ పెంచకుండా అగ్రకులాల అభివృద్ధికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు మరింత ఉపయోగకరంగా ఉండడం గమనర్హం. ఇకపోతే నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్స్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసిలకి ఇస్తామని జీవో.9 ను తీసుకురవడం గమనార్హం. కానీ ఈ ఒక్క జీవో హైకోర్టులో టెక్నికల్‌గా బలపడలేక కోర్టు ఈ ఒక్క అంశంపై స్టే ఇవ్వడం జరిగింది. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లినా అక్కడ కూడా హైకోర్టు తీర్పును సమర్థించడం అంటే, తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ బీసిల 42 శాతం రిజర్వేషన్ల పట్ల నిబద్ధతతో లేదని నిరూపించుకుంది. నిజంగా కాంగ్రెస్ పార్టీకి, అగ్ర నాయకత్వం అయిన రాహుల్ గాంధీ, రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల అభివృద్ధిపట్ల చిత్తశుద్ధి, నిబద్ధత ఉంటే కేంద్రప్రభుత్వంపై సామాజిక, రాజకీయ పోరాటం చేసి పార్లమెంటు చట్టం ద్వారా 9వ షెడ్యూల్లో బీసీ




రిజర్వేషన్ల అంశాన్ని పెట్టించి శాశ్వత పరిష్కార మార్గం చూపే వజ్రకవచం లాంటి రక్షణ చట్టాన్ని తేవాల్సి ఉండే, కానీ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం, రాష్ట్ర నాయకత్వం బీసీల అభివృద్ధి పట్ల నిబద్ధతో లేదని స్పష్టంగా నిరూపితం అవుతున్నది. అదేవిధంగా రాష్ట్రంలో సామాజిక, రాజకీయ పోరాటం చేసే బీసీ సంఘాలు, నాయకులు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకి 42 శాతంరిజర్వేషన్స్ ఇవ్వాలనే అంశంపై దృష్టి పెడుతున్నారు తప్ప, విద్యా, ఉద్యోగ అంశాల్లో కూడా సమాజంలో 56 శాతం ఉన్న బీసీలకు కనీసం 42శాతం ఐన విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు ఇవ్వాలనే అంశంపై పోరాటం చేయకపోవడం రాష్ట్రంలో బీసీ సమాజంలో సరైన అవగాహన, చైతన్యం లేదని చెప్పడానికి నిదర్శనం. నాడు స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా అంబేద్కర్ వెంట ఎస్సీ, ఎస్టీలు ఉండబట్టి రాజ్యాంగబద్ధ విద్యా, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు దక్కాయి. కానీ అంబేద్కర్ వెంట నడవకుండా, అగ్రవర్ణ నాయకుల పెత్తనం ఉండే కాంగ్రెస్‌లోని పెద్దల మాయలోపడి నాడు బీసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు సాధించుకోలేకపోయారు. తర్వాత మండల కమిషన్ ఉద్యమంలో బీసీలు అధికంగా పాల్గొని జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్స్ సాధించుకోలేకపోయారు. గతంలో మండల కమిషన్ సిఫారసులని అమలు చేయాలని మాన్యశ్రీ కాన్షీరాం దాదాపు రెండు నెలల పాటుపార్లమెంట్ ముందు టెంట్ వేసుకొని ధర్నా చేయడం మూలంగా వి.పి.సింగ్ ప్రభుత్వం ఓబిసిలకి విద్య, ఉద్యోగాల్లో 27 రిజర్వేషన్లు ఇవ్వడానికి చట్టం చేయడం గమనించడం. అందులో భాగంగానే ఆయా రాష్ట్రాల్లో ఉన్న బీసీకులాలకు తగిన విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు ఇవ్వగలుగుతున్నాయి. కానీ ఒక తమిళనాడు రాష్ట్రంలో మాత్రం ఆ రాష్ట్రంలో ఉన్న సామాజిక, రాజకీయ చైతన్యం మూలంగా పార్టీలకతీతంగా నాటి ముఖ్యమంత్రి ఐన జయలలిత కేంద్ర ప్రభుత్వంతో పోరాడి బీసీల కోసం 69 శాతం రిజర్వేషన్స్ సాధించుకొని రక్షణ కవచం లాంటి 9వ షెడ్యూల్లో పెట్టించుకోవడం గమనార్హం. తమిళనాడు రాష్ట్రం మాదిరిగా తెలంగాణలో కూడా 9 వ షెడ్యూల్లో బిసి రిజర్వేషన్స్ అంశాన్ని పెట్టించి బలమైన రక్షణ కవచం తీసుకురావాలని కొందరు పెద్దలు 42 శాతం రిజర్వే షన్స్ సాధన సమితి పేరుతో బలమైన సామాజిక, రాజ కీయ పోరాటలు చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కానీ బీసీల విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతంరిజర్వేషన్స్ సాధించడం కోసం పార్టీలకి అతీతంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోవడం అంటే అగ్రకుల పార్టీలలో ఉండే ఆధిపత్య పాలక వర్గాల మధ్య ఉండే సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక స్వార్థ స్వభావం ఏవిధంగా ఉందో బహిర్గతంగా నిరూపణ కబడుతున్నది. కానీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకి, బిఆర్ఎస్ నాయకులకు, బిజెపి నాయకులకు బీసీల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత ఉంటే ఎందుకు కేంద్ర ప్రభుత్వంపై బలమైన సామాజిక రాజకీయ పోరాటాలుచేసి బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్స్ సాధించలేకపోతున్నారు. ఇందులో ఉన్న సత్యాన్ని గ్రహించి 56 శాతం ఉన్న బీసీ సమాజం అగ్రకుల నాయకులకు అభిముఖంగా స్వశక్తిగా, స్వధర్మంతో స్వీయ రాజకీయ వేదికతో పోరాటం చేసి బీసీ సమాజమే తమ హక్కులను సాధించుకోవాలి తప్ప, అగ్రకుల పార్టీ నాయకులపై ఆధారపడడం అంటే, బలమైన జనబలాన్ని కలిగిఉండి, తమశక్తిని తాము తెలుసుకోకపోవడం అంటే బీసీలు స్వీయ పరీక్ష చేసుకోవాలి. ఇకనైనా బిసి సమాజం ఈ అగ్రకుల పాలక వర్గాలైన రెడ్డి, వెలమ, కమ్మ భూస్వామ్య రాజకీయ, పెట్టుబడిదారుల క్షుద్ర రాజకీయాలను గమనిస్తూ స్వీయ రాజకీయ పార్టీ వేదికగా స్వశక్తి, స్వధర్మ రాజకీయాలు చేస్తూ.. ఉత్తరప్రదేశ్, బీహార్, తమిళనాడు వంటి బీసీ నాయకత్వం కలిగిన ప్రభుత్వాలని ఆదర్శంగా తీసుకొని తెలంగాణరాష్ట్రంలో కూడా బీసీ కులాల ఆధ్వర్యంలో బలమైన నాయకత్వాన్ని నడిపిస్తూ, రాష్ట్రంలో అగ్రకులాలకి అభిముఖంగా బీసీలసామాజిక, రాజకీయ, సాంస్కృతిక చైతన్యాన్ని, ఐక్యతని ప్రదర్శించి రాష్ట్రం, కేంద్రంలో బీసీల నాయకత్వాన ప్రభుత్వాలనిఏర్పా టు చేసినప్పుడే ఒక్క బీసీలవే కాదు, ఎస్సీ, ఎస్టీల అణగారిన వర్గాల తరతరాల సకల సమస్యలకి శాశ్వత పరిష్కార మార్గం చూపబడుతాది అనే చారిత్రక సత్యాన్నిఅందరూ గ్రహించాలి. ●


# మీరు రగిలించిన నిప్పు.. మీ ఇంటినే కాలుస్తోంది!

## పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై అఫ్ఘాన్ మాజీ ఎంపి తీవ్ర విమర్శలు



**కాబూల్, అక్టోబరు 18:** పాకిస్థాన్–అఫ్ఘానిస్థాన్ మధ్య ఘర్షణలు మళ్లీ భగ్గుమన్నాయి. అఫ్ఘాన్‌లోని పాక్టికా ప్రావిన్స్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ముగ్గురు యువ క్రికెటర్లుసహా పలువురు మృతి చెందారు. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీంమునీర్‌పై అఫ్ఘాన్ మాజీ ఎంపి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ ఎగదోస్తున్న ఉగ్రవాదం అనే మంట.. ఆయన ఇంటినే (పాక్‌ను ఉద్దేశిస్తూ) కాల్చేస్తోందని వ్యాఖ్యానించారు. తాజా దాడులపై అఫ్ఘాన్ మాజీ ఎంపి మరియం సోలైమాంఖిల్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. పాక్‌ది పిరికిచర్య అంటూ దాడులను తీవ్రంగా ఖండించారు. భారత్, అఫ్ఘాన్‌లపై పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, దాని సైన్యం దశాబ్దాలుగా ఇదే హింసకు పాల్పడుతోందన్నారు. వాళ్లు చేసే దాడుల్లో యువ క్రికెటర్లు, చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకరమన్నారు. ఈ క్రమంలోనే ఆమె పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఉగ్రవాదుల్ని పెంచి, వారిని ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారన్నారు. 'మీరు ఎగదోసిన మంటే..

మీ సొంత ఇంటిని కాల్చేస్తోందని గుర్తు పెట్టుకోండి' అని వ్యాఖ్యానించారు. ఇక, అఫ్ఘాన్‌కు భారత్ మద్దతును ఆమె ప్రశంసించారు. ఇటీవల అఫ్ఘాన్ విదేశాంగ మంత్రి ఆమీర్ ముత్తాఖీ ఇక్కడ పర్యటించిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్‌కు అఫ్ఘాన్ దగ్గరవ్వడాన్ని పాక్ సహించలేకపోతుందని విమర్శించారు. మా ఇరుదేశాల మధ్య శాంతిని చూడలేకపోతుందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా తీవ్రవాద భావజాలానికి వ్యతిరేకంగా భారత్–అఫ్ఘాన్ మధ్య బలమైన సహకారం ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం అర్ధరాత్రి అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇందులో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో పాకిస్థాన్, శ్రీలంక జట్లతో తలపడబోయే ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఎసిబి) ప్రకటించింది. 48 గంటపల కాల్పుల విరమణ పూర్తయిన వెంటనే ఈ దాడులు జరగడం గమనార్హం.



# అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడులు

**- ముగ్గురు క్రికెటర్లతో సహా 8 మంది మృతి - మరో ఏడుగురికి గాయాలు - పిరికిపంద చర్యగా అభివర్ణించిన అఫ్ఘాన్ - భారత్ సహా ప్రపంచ దేశాలు ఖండన - దాడులు మా పనే: పాక్ అంగీకారం - తీరుమారని పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ - భారత్‌పై మళ్లీ అణు బెదిరింపులు**

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ పాకిస్తాన్, అఫ్ఘన్‌పై వైమానిక దాడులకు పాల్పడింది. ఈస్ట్రన్ పాక్టికా ప్రావిన్స్‌పై శుక్రవారం రాత్రి జరిపిన వైమానిక దాడుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ఏడుగురు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు అఫ్ఘన్ క్రికెటర్లు ఉన్నారు. ఆ ముగ్గురిని కబీర్, సిగ్బతుల్లా, హారూన్‌లుగా గుర్తించినట్లు అఫ్ఘన్ క్రికెట్ బోర్డు తెలిపింది. పాక్ సరిహద్దులోని తూర్పు పాక్టికా ప్రావిన్స్‌లోని షరానా నుంచి ఉర్గున్‌కు తిరిగొచ్చి సమావేశమై ఉండగా దాడి జరిగిందని అఫ్ఘన్ అధికార వర్గాలు వెల్లడించాయి. పాక్ దాడిని పిరికిపంద చర్యగా తాలిబన్ ప్రభుత్వం అభివర్ణించింది. భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయి. ఈ దాడికి నిరసనగా, పాకిస్థాన్‌తో జరగాల్సిన త్రైపాక్షి క టీ20 సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్లు అఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు(ఎసిబి) ప్రకటించింది. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు నిర్ణయంతో నవంబర్ 5 నుంచి 29 వరకు లాహోర్, రావల్పిండిలలో జరగాల్సిన ఈ ట్రైసిరీస్ అనిశ్చితిలో పడింది. అయితే, ఆఫ్ఘన్ సరిహద్దుల్లోని టీటీపీ అనుబంధ సంస్థ అయిన హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకుని కచ్చితత్వంతో కూడిన వైమానిక దాడులు చేశామని పాక్ అంగీకరించింది. ఈ ఘటనపై ఆఫ్ఘన్ క్రికెట్ కెప్టెన్ రషీద్ ఖాన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక పాకిస్తాన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాక్ చర్యను పూర్తిగా అనైతికంగా, అమానుషంగా ఆయన పేర్కొన్నారు. పౌరులు, మహిళలు, పిల్లలు, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కంటున్న యువ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా అనైతికం, అమానుషమని, పాకిస్థాన్ చట్టవిరుద్ధమైన చర్యలతో మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించిందంటూ ఫైర్ అయ్యాడు. ఈ మానవ హక్కుల ఉల్లంఘనలను అంతర్జాతీయ వేదికపై లేవనెత్తాలని రషీద్ ఖాన్ డిమాండ్ చేశారు. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో తోక ముడిచిన పాక్ ఇప్పటికీ తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ తాజాగా మరోసారి భారత్‌ను అణ్వాయుధాల పేరుతో బెదిరించే ప్రయత్నం చేశారు. కాకుల్‌లోని పాకిస్థాన్ మిలటరీ అకాడమీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆసిమ్ మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. అణ్వాయుధ ప్రపంచంలో పోరాటాలకు తావులేదని అంటూనే భారత్‌పై విషం కక్కారు. భారత్ నుంచి రెచ్చగొట్టే చర్యలు చిన్నగా ఉన్నా పాకిస్తాన్ ఊహించని విధంగా నిర్ణయాత్మకమైన జవాబు ఇస్తుందని అన్నారు. పాక్ తన శక్తి సామర్థ్యాలను పెంచుకుంటోందని, భారత భౌగోళిక భద్రతను దెబ్బతీయగలమని అన్నారు. యుద్ధం తర్వాత పరిణామాలకు భారత్ బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. భారత్ ఏదైనా రెచ్చగొట్టే చర్యకు పాల్పడితే తమ నుంచి నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు. పాక్‌లో ఉంటున్న అఫ్ఘనిస్తానీలు వెంటనే దేశాన్ని వీడాలని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ తేల్చి చెప్పారు. పాక్ భూభాగం, ఇక్కడి వనరులు 250 మిలియన్‌ల మంది పాక్ పౌరులకేనని స్పష్టం చేశారు. ఆత్మగౌరవం ఉన్న ఏ దేశం విదేశీ భూమి, వనరులపై ఆధారపడదని అన్నారు. అఫ్ఘనిస్తానీల కోసం కాబుల్‌లో ఇస్లామిక్ ప్రభుత్వం ఒకటి ఉందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఖవాజా ఆసిఫ్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "ఒకప్పుడు మా ఆశ్రయంలో తలదాచుకున్న కాబూల్ పాలకులు, ఇప్పుడు భారత్ ఒడిలో కూర్చుని మాపై కుట్ర చేస్తున్నారు. ఇకపై శాంతి చర్చలు, విజ్ఞప్తులు ఉండవు. ఉగ్రవాదం ఎక్కడి నుంచి పుట్టుకొచ్చినా, వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటికే ఎనిమిది యుద్ధాలను పరిష్కరించానని, ఇప్పుడు పాకిస్తాన్– అఫ్ఘనిస్తాన్ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించడమే తన తదుపరి లక్ష్యమని ఆయన ప్రకటించారు. ఆ వివాదాన్ని పరిష్కరించడం తనకు చాలా సులువైన పని అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో లంచ్ సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. పాక్ దాడి చేసిందో లేదా అఫ్గాన్ నుంచి దాడి జరుగుతుందో నాకు అర్థమైంది. నేను గానీ దానిని పరిష్కరించాల్సి వస్తే, దాన్ని పరిష్కరించడం నాకు సులభం అని వ్యాఖ్యానించారు.



# ట్రంప్‌తో భేటీ వేళ పుతిన్‌ను అరెస్టు చేస్తారా?

**వాషింగ్టన్, అక్టోబరు 18:** అమెరికా రాష్ట్రం అలాస్కాలో భేటీ తర్వాత.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మరోసారి సమావేశమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్–రష్యా మధ్య యుద్ధాన్ని ముగించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోన్న ట్రంప్.. ఈసారి ఐరోపాకు చెందిన హంగరీ దేశంతో పుతిన్‌తో భేటీ కానున్నారు. దీనికి సంబంధించి ఇంతవరకు తేదీలు ఖరారు కాలేదు. ఈ సమావేశం వేళ.. అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిసి) జారీ చేసిన వారెంట్ కింద పుతిన్‌ను అరెస్టు చేస్తారంటూ వార్తలు వస్తున్నాయి. ఐసిసికి ప్రత్యేకంగా పోలీసు దళం అంటూ ఏదీ లేకపోవడంతో సొంతంగా అరెస్టులు చేయలేదు. అరెస్టు వారెంటును అమలు చేయడానికి సభ్య దేశాలపై అధారపడుతుంది. దీని ప్రకారం.. రష్యా అధ్యక్షుడి విమానం తమ గగనతలంలోకి ప్రవేశించగానే హంగరీ, దాని పొరుగు దేశాలు సెర్బియా, రొమేనియా ఆయనను అరెస్టు చేసేందుకు వీలుంటుంది. దీనికి సంబంధించి జర్మనీ నుంచి హంగరీకి రిక్వెస్ట్ కూడా వచ్చింది. ఐసిసిలో హంగరీ సభ్యదేశమే అయినప్పటికీ.. ఆ సభ్యత్వాన్ని వదులుకోవాలని ప్రధాని విక్టర్ ఒర్బన్ నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్‌లోనే దానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. అయినాసరే, అరెస్టు చేయడానికి అవకాశం ఉంటుంది. అధ్యక్షుడు ట్రంప్‌నకు ఒర్బన్ చిరకాల మిత్రుడు. అదే సమయంలో రష్యాతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పుతిన్ రక్షణకు హంగరీ హామీ ఇస్తోంది.

# ప్రశాంత్‌కిశోర్‌కు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ ప్రశంసలు!

**పాట్నా, అక్టోబరు 18:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటున్న తరుణంలో జన్ సూరజ్ పార్టీ అధినేత, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌పై రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిశోర్ చేపట్టిన ఉద్యమం రాష్ట్ర రాజకీయాలపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతుందని, ఈ ఎన్నికల్లో ఆయన పార్టీ కచ్చితంగా కొన్ని స్థానాలను గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. హరివంశ్ మాట్లాడుతూ, ప్రధాన రాజకీయ పక్షాలు పట్టించుకోవడం మానేసిన కీలకమైన ప్రజా సమస్యలను ప్రశాంత్ కిశోర్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. అయితే, ఈ సమస్యలకు పరిష్కారం దొరకడానికి చాలా సమయం పడుతుందని అభిప్రాయపడ్డారు. పీకే లేవనెత్తుతున్న అంశాలను ప్రస్తుతం ఇతర పార్టీలు కూడా ప్రస్తావిస్తున్నప్పటికీ, వాటికి తగినంత ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ రాజకీయ విధానాన్ని ఆయన ప్రముఖ సోషలిస్టు నేతలు జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియాలతో పోల్చారు. 1967 నాటికి ఆ నేతలు లేవనెత్తిన ప్రజా సమస్యలు రాజకీయాలను ఎలా ప్రభావితం చేశాయో గుర్తుచేశారు. అదేవిధంగా, ప్రశాంత్ కిశోర్ ప్రస్తావిస్తున్న అంశాలు కూడా భవిష్యత్తులో బీహార్ రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపుతాయని ఆయన అంచనా వేశారు. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు.

# రిజర్వుబ్యాంకు బంగారం నిల్వలు రూ.9 లక్షలకోట్లు!

**న్యూఢిల్లీ,అక్టోబరు 18:** భారత రిజర్వ్ బ్యాంక్ పెద్ద ఎత్తున బంగారం కొనుగోళ్లు జరుపుతోంది. ఇప్పుడు చరిత్రలో తొలిసారి భారత్‌లో బంగారం నిల్వలు 100 బిలియన్ డాలర్ల మార్కును అధిగమించాయి. చరిత్రలో ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. ఈ మేరకు ఆర్బీఐ ఇటీవల విదేశీ మారకపు నిల్వలకు సంబంధించిన డేటా విడుదల చేసింది. బంగారం ధరలు విపరీతంగా పెరుగుతుండటం వల్ల కూడా ఆర్బీఐ గోల్డ్ కొనుగోలు చేస్తోంది. మొత్తం భారత్‌లో బంగారం నిల్వలు ఇటీవల వారం వ్యవధిలోనే 3.595 బిలియన్ డాలర్లు పెరిగి విలువ అక్టోబర్ 10 నాటికి 102.365 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది భారత కరెన్సీలో చూస్తే ఏకంగా రూ. 9 లక్షల కోట్లకుపైనే ఉంటుంది. అయితే ఇక్కడ బంగారం నిల్వలు పెరిగినా ఓవరాల్‌గా విదేశీ మారకం నిల్వలు మాత్రం తగ్గాయి. ఇది 2.18 బిలియన్ డాలర్లకుపైగా తగ్గి 697.784 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మొత్తం ఫారెన్ ఎక్స్ఛేంజ్ రిజర్వ్‌ల్లో బంగారం నిల్వలు 14.7 శాతానికి చేరగా 1996–97 తర్వాత ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి కావడం విశేషం. గత దశాబ్ద కాలంలో భారత్.. బంగారం నిల్వల్ని వేగంగా పెంచుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో విదేశీ మారకంలో అప్పుడు 7 శాతంగా ఉండగా ఇప్పుడు రెట్టింపు చేస్కొని ఏకంగా 15 శాతానికి పెంచుకోవడం విశేషం. ఇది కేంద్ర బ్యాంక్ బంగారం కొనుగోలు చేయడాన్ని ధరల పెరుగుదలను ప్రతిబింబిస్తుందని చెప్పొచ్చు. ఏదేమైనా గతేడాది కంటే ఈ సంవత్సరం.. ఆర్బీఐ బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేయలేదు.

# ప్రపంచ మార్కెట్లను శాసించే సత్తా భారత్‌కే

## కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్‌లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌ను శాసించే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన వరల్డ్ సమ్మిట్‌లో ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్‌ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు. ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజనీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్‌లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం అని వివరించారు. చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. ఒక చిన్న వేఫర్‌పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్ నెట్‌వర్క్, సర్క్యూట్‌లు అన్నీ ఉంటాయి. చిప్‌లోని సర్క్యూట్‌లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి.

# 27 నెలలుగా జీతాలే లేవు..

## పంచాయితీ ఆఫీసు ముందే వాటర్ మ్యాన్ ఆత్మహత్య!




**కాలాబురాగి, అక్టోబరు 18:** 27 నెలలుగా జీతం రావడం లేదన్న మనస్తాపం ఓపక్క.. అధికారుల వేధింపులు మరోపక్క. తాళలేక ఓ వాటర్ మ్యాన్ తాను పనిచేస్తున్న పంచాయతీ కార్యాలయం ముందే ఆత్మహత్య చేసుకున్నాడు. కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. హుంగనూరు గ్రామ పంచాయతీలో 2016 నుంచి వాటర్ మ్యాన్‌గా పనిచేస్తున్న చికూస నాయక అనే వ్యక్తి, తనకు రావాల్సిన జీతాల కోసం ఏళ్లుగా పోరాడుతున్నాడు. తన ఆవేదనను వివరిస్తూ రాసిన సూసైడ్ నోట్‌లో పలు కీలక విషయాలను వెల్లడించాడు. నాకు 27 నెలలుగా జీతం రాలేదు. ఈ విషయంపై పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ), గ్రామ పంచాయతీ అధ్యక్షురాలికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. చివరికి జిల్లా పంచాయతీ సీఈఓను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేగాక పీడీఓ రామే గౌడ, పంచాయతీ అధ్యక్షురాలి భర్త మోహన్ కుమార్ తనను మానసికంగా తీవ్రంగా వేధించారని చికూస నాయక ఆరోపించాడు. సెలవు అడిగితే నా స్థానంలో వేరే వ్యక్తిని చూసుకుని వెళ్లమనేవారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆఫీసులోనే ఉండమని బలవంతం చేసేవారు. వారి వేధింపుల వల్లే నేను చనిపోతున్నాను. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూసైడ్ నోట్‌లో కోరాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. సూసైడ్ నోట్ ఆధారంగా పీడీఓ, గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు, ఆమె భర్తపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. ఘటన జరిగిన వెంటనే జిల్లా పంచాయతీ సీఈఓ స్పందించి, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పీడీఓ రామే గౌడను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దురదృష్టకర సంఘటనపై కర్ణాటక బీజేపీ, సిద్ధరామయ్య ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఆత్మహత్యల భాగ్యంలో మరో ప్రభుత్వ ఉద్యోగి బలి అయ్యాడు.

# స్వదేశీ పరిజ్ఞానంతో శ్వాసకోశ వ్యాధులకు ఔషధం తయారీ

## కొత్త యాంటీ బయాటిక్ 'నాఫిథ్రోమైసిన్' అభివృద్ధి

**న్యూఢిల్లీ,అక్టోబరు 18:** వైద్య పరిశోధన రంగంలో భారత్ ఒక కీలక మైలురాయిని అందుకుంది. దేశంలోనే తొలిసారిగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 'నాఫిథ్రోమైసిన్' అనే కొత్త యాంటీబయాటిక్‌ను అభివృద్ధి చేసినట్టు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డాక్టర్ జితేంద్ర సింగ్ శనివారం ప్రకటించారు. మొండిగా మారిన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో ఈ యాంటీబయాటిక్ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఒక వైద్య సదస్సులో ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా క్యాన్సర్ రోగులు, మధుమేహం అదుపులో లేని వారికి ఈ కొత్త ఔషధం ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ఈ ఔషధానికి సంబంధించిన ఆలోచన, అభివృద్ధి, క్లినికల్ ప్రయోగాలు అన్నీ పూర్తిగా భారత్‌లోనే జరగడం ఫార్మా రంగంలో ఆత్మనిర్భరతకు నిదర్శనమని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో, హీమోఫిలియా వ్యాధికి జన్యు చికిత్సలో కూడా భారత్ చరిత్రాత్మక విజయం సాధించిందని మంత్రి వెల్లడించారు. దేశీయంగా నిర్వహించిన తొలి క్లినికల్ ట్రయల్ విజయవంతమైందని, ఈ చికిత్స ద్వారా 60 నుంచి 70 శాతం వరకు వ్యాధిని సరిదిద్దగలిగామని ఆయన చెప్పారు. ప్రయోగాల ఫలితాలను ఖిన్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌ఖిలో ప్రచురించారని, వైద్య పరిశోధనల సత్తాను ప్రపంచానికి చాటిందని అన్నారు.

# మొజాంబిక్ తీరంలో పడవ బోల్తా ముగ్గురు భారతీయులు మృతి



**మపుటో, అక్టోబరు 18:** మొజాంబిక్‌లోని బీరా పోర్టు తీరంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారతీయులతో ప్రయాణిస్తున్న ఒక బోటు బోల్తా పడటంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు గల్లంతయ్యారు. ఈ దురదృష్టకర సంఘటనను మొజాంబిక్‌లోని భారత హైకమిషన్ అధికారికంగా ధ్రువీకరించింది. అసలేం జరిగిందంటే సముద్రంలో లంగరు వేసి ఉన్న ఒక ఆయిల్ ట్యాంకర్‌లోకి సిబ్బందిని తరలించేందుకు 14 మంది భారతీయులతో ఒక బోటు బయలుదేరింది. బీరా పోర్టు సమీపంలో ఈ సిబ్బంది బదిలీ ప్రక్రియ జరుగుతుండగా, అనుకోని రీతిలో బోటు నీటిలో బోల్తా పడింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.



# ఉక్రెయిన్ అధ్యక్షుడితో అమెరికా అధ్యక్షుడి భేటీ!

## అందంగా ఉన్నారంటూ జెలెన్‌స్కీకి ట్రంప్ కితాబు

**వాషింగ్టన్, అక్టోబరు 18:** గాజాపై హమాస్ ఇజ్రాయెల్‌లమధ్య ఒప్పందం పూర్తిచేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు ఉక్రెయిన్‌రష్యా యుద్ధంపై పూర్తిగా దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ భేటీ అయ్యారు. తోమహాక్ క్షిపణులు, ఇతర ఆయుధాల కోసం జెలెన్‌స్కీ అమెరికా చేరుకున్నారు. వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. క్యాబినెట్ రూమ్‌లో జరిగిన లంచ్ మీటింగ్‌కి జెలెన్‌స్కీ స్టైలిష్ షూట్ ధరించి వచ్చారు. ఆ సూట్ అధ్యక్షుడి దృష్టిని ఆకర్షించింది. జాకెట్ నిజానికి చాలా స్టైలిష్‌గా ఉంది. ఇందులో మీరు చాలా అందంగా కనిపిస్తున్నారు అంటూ అధ్యక్షుడు కితాబిచ్చారు. అక్కడితో ఆగకుండా అవును, చాలా అందంగా అంటూనే ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

# సంక్షిప్తంగా..

## విమానం గాలిలో ఉండగా లగేజీలో మంటలు

**బీజింగ్, అక్టోబరు 18:** విమానం గాల్లో ఉన్న సమయంలో ఓ ప్రయాణికుడి లగేజీలో మంటలు చెలరేగిన ఘటన చైనాలో చోటుచేసుకుంది. లగేజీలోని బ్యాటరీ పేలడంతో ప్రయాణికులంతా భయభ్రాంతులకు గురయ్యారు. విమానంలో పొగ చేరడంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఎయిర్ చైనా విమానయాన సంస్థకు చెందిన విమానం శనివారం తూర్పు చైనాలోని హాంగ్‌జౌ నుంచి కొరియాలోని సియోల్ సమీపంలోని ఇంచియాన్‌కు బయల్దేరింది.



విమానం గాలిలోకి లేచిన కొంత సేపటికే ఓ ప్రయాణికుడి లగేజీలోని లిథియం బ్యాటరీ పేలడంతో మంటలు అంటుకున్నాయి. మంటలు ఓవర్‌హెడ్ బిన్ నుంచి బయటకు రావడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు.

## సమీర్ వాంఖడే కేసులో కేంద్రానికి రూ.20 వేలు జరిమానా

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఐఆర్ఎస్ ఆఫీసర్, మాజీ ఎన్సీబీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడే కేసులో కేంద్రానికి 20 వేల జరిమానా విధించింది ఢిల్లీ హైకోర్టు. సమీర్ వాంఖడే ప్రమోషన్‌కు చెందిన కేసులో దాఖలు చేసిన పిటీషన్‌లో కొన్ని వాస్తవాలను దాచిపెట్టిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు ఫైన్ వేసింది. జస్టిస్ నవీన్ చావ్లా, మధు జైన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. అభ్యర్థన దాఖలు చేయడానికి ముందు కేంద్రం అన్ని అంశాలను వాస్తవికంగా చెప్పాలని ధర్మాసనం పేర్కొన్నది. షారూక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్‌ను ఓ రేవ్ పార్టీ కేసులో అరెస్టు చేసిన సమయంలో సమీర్ వాంఖడే అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం సమీర్ వాంఖడే ఆర్థిక శాఖకు చెందిన రెవెన్యూ డిపార్టుమెంట్‌లో అదనపు కమిషనర్‌గా చేస్తున్నారు. షారూక్ కుమారుడిని అరెస్టు చేసిన సమయంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోలో ముంబై జోనల్ డైరెక్టర్‌గా చేశారు. ఒకవేళ అర్హుడైతే వాంఖడేను జాయింట్ కమిషనర్‌గా ప్రమోట్ చేయాలని కేంద్రానికి క్యాట్ ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు ఆగస్టు 29వ తేదీన తన తీర్పులో సమర్థించింది.

## శబరిమలై ఆలయ ప్రధాన పూజారిగా ఇడి ప్రసాద్



**పతనంతిట్ట, అక్టోబరు 18:** కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి ప్రధాన పూజారిగా ఈడీ ప్రసాద్ ఎంపికయ్యారు. ఆయన స్వగ్రామం త్రిసూరు జిల్లాలోని చాల కుడి. సంప్రదాయ పద్ధతిలో డ్రా విధానంలో మేల్‌సంతిని ఎంపిక చేశారు. ఇవాళ ఉదయం 8 గంటలకు సన్నిధానంలో ప్రధాన పూజారి ఎంపిక ప్రక్రియ జరిగింది. ప్రస్తుతం ఆరేశ్వరం శ్రీ ధర్మ శాస్త ఆలయంలో ప్రసాద్ పూజారిగా చేస్తున్నారు. పాండలం రాచ కుటుంబానికి చెందిన కశ్యప వర్మ ఆధ్వర్యంలో శబరిమల మేల్‌సంతి డ్రా జరిగింది. శబరిమల మేల్‌సంతి ఎంపిక ప్రక్రియను పాండలం రాచ కుటుంబీకుల చిన్నారులతో చేపట్టాలని 2011లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం డ్రా నిర్వహించారు. కశ్యప్ ప్రస్తుతం అయిదో గ్రేడ్ చదువుతున్నాడు. నెదర్లాండ్స్‌లోని అల్మేర్‌లో ఆ పిల్లోడు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు.

## మంటల్లో చిక్కుకున్న గరీబ్‌రథ్‌కోచ్



ఫతేఘర్‌సాహిబ్, అక్టోబరు 18: అమృత్‌సర్ సహర్సా గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీకి హటాత్తుగా మంటలు అలుముకున్నాయి. సమీపంలోని సిర్‌హింద్ రైల్వేస్టేషన్‌కు సమీపంలో ఈ మంటలు ఉన్న బోగీ దగ్ధం అవుతుండటంతో ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు తెలిపారు. రైల్వేబోర్డు వివరాలప్రకారం ఒక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతున్నట్లు రైల్వేబోర్డు ప్రకటన విడుదలచేసింది. ఉదయం 7.30 గంటలకు మంటలు అలుముకున్నాయి. అమృత్‌సర్‌నుంచి వస్తున్న ఈ రైలు సిర్‌హింద్ స్టేషన్ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. జిఆర్‌పి పోలీసులు మాత్రం ఒక ఎసి కోచ్‌నుంచి పొగరావడాన్ని గమనించామని చెప్పారు ప్రయాణీకుడు ఒకరు అలారమ్ చైన్ లాగారు. దీనితో ప్యాసింజర్లు అందరూ సురక్షితంగా కోచ్‌నుంచి బయటపడ్డారు.

# పత్తి కొనుగోళ్లలో సిసిఐకి సహకారం

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లలో సీసీఐకు ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో సీసీఐ కొత్తగా తెచ్చిన నిబంధనలతో జిన్నర్లు ముందుకు రాని సమయంలో పలు దఫాలు చర్చలు జరిపి కొనుగోళ్లలో ప్రతిష్టంభన తొలగించి, ప్రక్రియ వేగవంతము చేసింది రాష్ట్ర ప్రభుత్వమే అన్నారు. పత్తి రైతులకు మద్ధతు ధర విషయములో సీసీఐతో చర్చలు, కపాస్ కిసాన్ అప్లికేషన్ పై అవగాహన, జిల్లాల వారీ అధికారుల నియమాకం, రైతునేస్తం ద్వారా నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్ల ద్వారా సేకరణ కేంద్రాలను నోటిఫై చేయించడం వంటి వాటిని తాము నిర్వహించామని తెలిపారు. కేంద్రం అన్ని పంటలకు మద్ధతు ధరలు ప్రకటించడంతో రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందా? ఆ మద్దతు ధర రైతులకు దక్కేటందుకు ఏమన్నా చర్యలు తీసుకొంటున్నా? ఆ ధరలకు ఏమన్నా చట్టబద్ధత ఉందా అని నిలదీశారు. సుంకాల మిన హాయింపుతో బహిరంగ మార్కెట్లో ఇప్పటికే పత్తి ధరలు గణనీయంగా పడిపోయాయని చెప్పారు. అధిక వర్షాల వలన, వివిధ తెగుళ్ల వలన రంగు మారిన పత్తిని కఠిన నియమాల కారణంగా సీసీఐ ఆ పత్తిని సేకరించనప్పుడు బహిరంగ మార్కెట్లో విక్రయిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. రాష్ట్రం నుండి గత సీజన్‌లో, ఈ సీజన్‌లో మొక్కజొన్న, జొన్న పంటలను మద్ధతు ధరకు సేకరించడానికి రాష్ట్రానికి చేయుత నివ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసామని వెల్లడించారు. అదేవిధంగా మిగతా పంటలపై పరిమితులు ఎత్తివేసే విధంగా పలుమార్లు కేంద్ర మంత్రులను కలుస్తున్నా ఇప్పటికీ ఆ విషయంలో కేంద్రం నుండి స్పష్టత లేదని విమర్శించారు. పత్తి రైతే కాదు, ఏ ఒక్క రైతు కూడా నష్ట పోకూడదని రాష్ట్ర ప్రభుత్వమే ఆర్థిక భారం మోస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని పంటలను కేంద్రం ప్రకటించిన మద్ధతు ధరకు కొనుగోలు చేస్తూ రైతుల ప్రయోజనాలను కాపాడుతున్నామని స్పష్టం చేశారు రైతులు తమ మొబైల్ నంబర్‌ను సులభంగా అప్‌డేట్ చేసుకునేందుకు వ్యవసాయ శాఖ యాప్ లో ప్రత్యేక ఆప్షన్‌ను అందుబాటులోకి తెచ్చిందని పేర్కొన్నారు.

# డిజైన్ల లోపంతో అన్నారంలో ఇసుక మేట

## క్రెస్ట్‌లపైనే మూడు లక్షల క్యూబిక్‌మీటర్ల ఇసుక

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగమైన అన్నారం బ్యారేజి డిజైన్ లోపాల కారణంగా ఇసుక మేటలు వేస్తు ప్రాజెక్టు అస్థిత్వంకు దిగువ ప్రాంతాల భద్రతకు పెను ముప్పుగా పరిణమిస్తోంది. అన్నారం బ్యారేజిలో నీటిని నిల్వచేయడానికి గేట్లు కిందికి దించాల్సి వస్తే ఇసుకపైనే దించాల్సి వస్తుంది. బ్యారేజి గేట్లు ఎత్తడం దించడం వంటి ఆపరేషన్ అండ్ మేంటనెన్స్ చేయడం ఇసుక మేటలువేయడం తప్పనిసరి తద్దినంవలే ప్రధాన సమస్యగా మారే అవకాశం ఉంది. మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవడం అన్నారం బ్యారేజికి బుంగలు పడటంతో ఈ బ్యారేజిలను ప్రస్తుతం నీటిని నిల్వ చేయకుండా ఎన్‌డిఎస్‌ఏ సూచనలమేరకు తెల్లఏనుగు వలె మేపుతూా నిర్థకంగా వదిలేశారు. అన్నారం బ్యారేజి వద్ద గోదావరి నది మద్రాస్ సీ లెవల్‌కు ఒకవైపు 103 నుంచి 104 మీటర్ల ఎత్తులో ఉంటే ఇంకోవైపు 111 నుంచి 112 మీటర్ల ఎత్తువరకు ఉంటుంది. దీనిని 106మీటర్ల ఎత్తువరకు సరిచేసి క్రస్ట్‌ను నిర్మించి గేట్లు బిగించారు. ఎంత కృత్రిమంగా సరిచేసినా వరద వచ్చినప్పుడు నది తన సహజ స్థితికి అక్కడి భూభౌతిక రీతిని మార్చుతోంది. దీనితో ఇసుక క్రస్ట్‌పై పెద్ద ఎత్తున పేరుకు పోతోంది. వానాకాలం ప్రతి సారీ వరద వచ్చినప్పుడు ఇసుక గేట్లు ఎత్తినప్పుడు ఇసుక సమస్య పరిష్కరించి గేట్లు దించాల్సి వస్తుందేమోఅనే అభిప్రాయం నీటి పారుదలశాఖ సాంకేతిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సెప్టెంబర్ గోదావరిలో వచ్చిన వరదల కారణంగా నది గర్భంలోనే కాకుండా బ్యారేజి నిర్మాణలపై కూడా రెండుమీటర్ల వరకు ఇసుక కుప్పలు పేరుకుపోయాయి. క్రస్ట్‌పై సుమారు మూడున్నర లక్షల క్యూబిక్ మీరట్లమేరకు ఉంటుందని గనులు భూగర్బశాఖ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ సూచనలకు అనుగుణంగా భూభౌతిక పరిస్థితి ప్రాజెక్టు పునాదులు ఇతర నిర్మాణల పై పరీక్షలు చేయడానికి వీలుగా అన్నారం బ్యారేజీ ఎగువన, దిగువన ఇసుకను తొలగించాల్సి ఉంది. కాళేశ్వరం రామగుండం సర్కిల్ ఎస్ఇ బ్యారేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పనిని ఇసుక కాంట్రాక్టు తీసుకొన్న సంస్థలతోనే చేయించాల్సి ఉంటుంది. టిజిఎం డిసికి సౌజన్యంతో ఇసుక తొలగించే పనిని చేపట్టాలని ఆదేశాలు కూడా క్షేత్రస్థాయికి వెళ్లాయి. ఏదిఏమైన అన్నారం బ్యారేజి డిజైన్‌లోపాలు ఇసుక మేటవేయడానికి ప్రతి సంవత్సరం అవకాశం ఉందని తెలుస్తోంది.

# కొత్తగా రెండు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు మంజూరు

## ధర్మపురి, గంగాధర మండలాల్లో ఏర్పాటు: సర్కారు ఉత్తర్వులు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెండు కొత్త ప్రభుత్వ డిగ్రీలు ఏర్పాటు కానున్నాయి. జగిత్యాల జిల్లాలో ఒక కాలేజీని, కరీంనగర్ జిల్లాలో ఒక డిగ్రీ కాలేజీని కొత్తగా ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాల జిల్లా ధర్మపురిలో కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తూ జీవో ఎంఎస్ నంబర్ 38ని విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలంలో కొత్తగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేస్తూ జీవో ఎంఎస్ నంబర్ 39ని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు.

### ధన్వాడ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి రూ. 6.10 కోట్లు

నారాయణపేట్ జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నూతన భవన నిర్మాణం కోసం రూ. 6.10 కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ధన్వాడ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నూతన భవన నిర్మాణం కోసం రూ. 6.10 కోట్లకి పరిపాలన అనుమతులు ఇస్తూ జీవో ఆర్‌టీ నంబర్ 153ని విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

# టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి

## జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** దీపావళి పండుగలో టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. దీపావళి పండుగను అత్యంత సురక్షి తంగా జరుపుకో వాలని, మానవ శరీరంలో కళ్లు అత్యంత ముఖ్యమైనవని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో టపాసులు కాల్చేటప్పుడు కంటిలో ఏదైనా పడితే శుభ్రమైన నీరు, సెలైన్ ద్రావణంతో శుభ్రం చేసుకోవాలని సూచిస్తున్నారు. వీలైనంత వరకు శుభ్రంగా, పొడిగా ఉండే వస్త్రం కంటిపై కప్పాలని, గాయం పెద్దది కాకుండా ఉండాలంటే కంటిని మూసి ఉంచాలంటున్నారు. గాయపడిన వ్యక్తిని వెంటనే కంటి వైద్యుడు దగ్గరకు తీసుకు వెళ్లడం మంచిదన్నారు. ఈ క్రమంలో వైద్యుల సూచనలను కచ్చితంగా పాటించాలన్నారు. గాయపడిన కంటిపై ఒత్తిడి పెట్టకూడదన్నారు. ఎందుకంటే, ఇది గాయాన్ని మరింత తీవ్రతరం చేయవచ్చన్నారు. గాయపడిన కంటిని తడవడం, మర్దన చేయడం వద్దన్నారు. ఇంట్లో తయారు చేసిన ఔషధాలు ఉపయోగించడం ప్రమాదకర మని, అయింట్‌మెంట్స్, క్రీములు వాడకూడ దన్నారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో కంటిలో ఏదైనా పడితే దానిని స్వయంగా తీయడానికి ప్రయత్నం చేయవద్దని, గాయం చిన్నగా అనిపించినా వైద్య సహాయాన్ని ఆలస్యం చేయకుండా.. వెంటనే చికిత్స పొందడం ముఖ్యమన్నారు. తీవ్రమైన నొప్పి, దృష్టిలో మార్పు, అధిక రక్తస్రావం వంటి లక్షణా లు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలన్నారు. పిల్లలను.. గ్యాస్ సిలిండర్లు, నూనె పదార్థాలకు దూరంగా ఉంచడం మంచిదన్నారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పు డు పెద్దలు పర్యవేక్షి ంచడం తప్పని సరి అన్నారు. ఒక్కసారి ఒక్కరే టపాసులు కాల్చాలన్నారు. మిగిలినవారు సురక్షి తమైన దూరం నుంచి చూడా ల న్నా రు. కాల్చడానికి ఎత్తైన, ఖాళీ ప్రదేశాలను ఎంచుకోవాలన్నారు. టపాసులు వెలిగించడానికి పొడవైన అగరబత్తులు ఉపయోగించాలన్నారు. దగ్గరలో రెండు బకెట్ల నీరు ఉంచుకోవడం శ్రేయస్కరమన్నారు. టపాసులు కాల్చే సమయంలో కాటన్ వస్త్రాలు ధరించాలని ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల, కల్లం అంజి రెడ్డి క్యాంపస్ (హైదరాబాద్) ఎమర్జెన్సీ సర్వీసెస్ ఇన్చార్జ్ డాక్టర్ నవ్య చెరుకూరి తెలిపారు. కాలిన ప్రదేశంలో క్రీములు, ఆయింట్‌మెంట్లు, నూనెలు రాయకూడదని సూచిస్తున్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లును అడ్డుకొన్న కేంద్రం

## స్వచ్ఛందంగా బంద్ పాటించిన ప్రజలు

## పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల వారికి విద్య, ఉద్యో గం, రాజకీయ అధికారం కోసం మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి 42శాతం రిజర్వేషన్ బిల్లులను గవర్నర్ దగ్గరికి పంపితే కేంద్రం అడ్డు కుంటున్నదని పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం మహేష్ కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ బిసి జెఎసి పిలుపు మేరకు ప్రజలు శాంతి యుతంగా స్వచ్ఛందంగా బంద్ పాటించారని అన్నారు. ఒక్కబస్సు కూడా డిపోల నుంచి బయటకు రాలేదని ఆయన తెలిపారు. ఈ బంద్ న్యాయ మైనది యేళ్ల తరబడి చూస్తున్న ఆకాంక్ష నెర వేర్చుకునే సమయం ఆసన్నమైందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ జివో ఇచ్చి ఎన్ని కలకు వెళ్తే న్యాయపరంగా చిక్కులు వస్తున్నాయి న్యాయమైన కోరిక ఉత్పన్నమైన ప్పుడు అధికారంలో ఉన్నా మద్దతు పలకాలని భావించామని, ఇది రాహుల్‌గాంధీ భుజాన వేసుకున్న అంశం సంపూర్ణ మద్దతిస్తూ బంద్‌లో పాల్గొంటున్నామని తెలిపారు కేంద్రం వద్ద ఇది పెండింగ్‌లో ఉందని ప్రజలకు తెలుసు ఈ బంద్ వల్ల ప్రధా నికి కనువిప్పు కలుగుతుందని అన్నారు. బిజెపి బిఆర్‌ఎస్ నాయకులను కోరుతున్నా, రాజకీ యాలు ఎన్నికల వరకే పార్టీలకు అతీ తంగా ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపు నిచ్చారు. ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి తో ఉంది. ఇందులో ఎలాంటి అపోహలు లేవు బందు విజయ వంతమైన స్ఫూర్తితో రిజర్వేషన్ సాధించే వరకు మేము పోరాడు తామని ఆయన తెలిపారు.

# పప్పుధాన్యాలలో స్వావలంబన

## ధన్ ధాన్య కృషి యోజన సకాలంలో అమలు చేయాలి

## కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త** పప్పు ధాన్యాలలో స్వావలంబన మిషన్, ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకాలను సకాలంలో అమలు చేయాలని కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదేశించారు. రెండు కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సకాలంలో అమలు చేయడం వల్ల రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుతుం దని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో శనివారం శివరాజ్ సింగ్ సీనియర్ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా పథకాలను కాలపరిమితి లోగా అమలుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధన్‌ధాన్య కృషి యోజనను త్వరితగతిన అమ లు చేయడానికి త్వరలో 11 మంత్రిత్వ శాఖలకు చెందిన మంత్రులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయి క్లస్టర్ల ఏర్పాటు ద్వారా పప్పుధాన్యా లలో స్వావలంబన మిషన్ అమలు చేయబడుతుందన్నారు. ఈ క్లస్టర్ల ఏర్పాటుకు రాష్ట్రాల నుండి మద్దతు కోరుతున్నామని పేరొకన్నారు. ధన్‌ధాన్య కృషి యోజనను అట్టడుగు స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన 11 మంత్రిత్వ శాఖలకు చెందిన 36 ఉప పథకాలను సమగ్రపరచడం ద్వారా దేశవ్యాప్తంగా 100 ఆకాంక్షాత్మక జిల్లాల్లో వ్యవసాయ పురోగతిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ పథకం యొక్క గరిష్ట ప్రయోజనాలు రైతులకు చేరేలా చూసుకోవడానికి నీతి ఆయోగ్ అధికారులతో పాటు, ఈ 11 మంత్రిత్వ శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పప్పుధాన్యాలలో స్వావలంబన మిషన్ విజయవంతంగా అమలయ్యేలా చూసుకోవడానికి దానికి సంబంధించిన రాష్ట్రాల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు వివరించారు. ధన్‌ధాన్య కృషి యోజన పథకం 2025-26 ఆర్థిక సంవత్సరం నుండి ప్రారంభమై ఆరు సంవత్సరాల కాలానికి, వార్షికంగా రూ.24,000 కోట్ల వ్యయంతో అమలు చేయబడుతుందని వెల్లడించారు. అదేవిధంగా పప్పుధాన్యాలలో స్వావలంబన మిషన్‌కు సంబంధించి ఆరు సంవత్సరాల కాలంలో రూ.11,440 కోట్ల వ్యయంతో అమలు చేయబడుతుందన్నారు. 2030-31 నాటికి పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని 275 లక్షల హెక్టార్ల నుండి 310 లక్షల హెక్టార్లకు, ఉత్పత్తిని 242 లక్షల టన్నుల నుండి 350 లక్షల టన్నులకు, ఉత్పాదకతను హెక్టారుకు 1,130 కిలోలకు పెంచడం ఈ మిషన్ లక్ష్యమని తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలకు పరిష్కారం



## మంత్రి సీతక్క హామీ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ప్రజా భవన్‌లో పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను తెలంగాణ పంచాయత్ సెక్రటరీస్ ఫెడరేషన్ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సమావేశమ య్యారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరిస్తూ, సానుకూలంగా స్పందిస్తున్న మంత్రి సీతక్కను శాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ, తమకు రూ.104 కోట్ల బిల్లులు విడుదల చేయించడం, డిప్యూటేషన్‌లకు అనుమతి ఇవ్వడం వంటి నిర్ణయాలు తీసుకున్నందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర కోశాధికారి ఎం. శశిధర్, రాష్ట్ర నాయకులు ఎం. హరికృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సాపాటి పాండు తదితరులు మంత్రి సీతక్కను కలసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ కాలం గణన, ప్రొబేషన్ డిక్లరేషన్, ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేసి ఓపిఎస్‌లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరణ, స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన 98 మంది అభ్యర్థులను విధుల్లోకి తీసుకోవడం, టిఆర్ఎస్ హయంలో 16 రోజుల సమ్మె కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించడం, మెడికల్ బిల్లుల క్లియరెన్స్, స్పౌస్, మ్యూచువల్ ట్రాన్స్ఫర్లకు అనుమతి, ఎక్స్ సర్వీస్ మెన్ పే ఫిక్సేషన్ వంటి అంశాలను వివరించారు. పంచా యతీ కార్యదర్శుల వినతి పట్ల సానుకూలంగా మంత్రి స్పందించారు. కార్యదర్శులు సమస్యలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజనకు సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖ స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలపై వెంటనే ఫైలు సిద్ధం చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలన్నింటికీ న్యాయమైన పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, త్వరలోనే పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అన్ని అంశాలపై నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్కకు పంచాయతీ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

# రిజర్వేషన్లు అడ్డుకునే వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం

## బిసి జెఎసి చైర్మన్, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ అక్టోబరు 18, ప్రభాతవార్త:** సంపూర్ణ రాష్ట్ర బంద్ స్ఫూర్తితో బీసీల పోరాటాలు తీవ్రతరం చేస్తామని బిసి జెఎసి చైర్మన్, ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీ రేజర్వేషన్లు అడ్డుకునే వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తా మన్నారు. శనివారం బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ గుజ్జ కృష్ణలతో కలిసి బీసీ బంద్‌లో భాగంగా బర్కత్‌పుర ఆర్టీసి డిపో ఎదుట ఆయన బైఠాయించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధించేవరకు పోరాటాలను ఆపేది లేదని, రానున్నరోజుల్లో బీసీల పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రాజ్యాధికారంలో బీసీలకు భాగస్వామ్యం కల్పించేలా స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా అమలు చేసి బీసీ సమాజానికి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలనీ అన్నారు. జీవోల పేరిట కాలయాపన చేస్తే సహించేదిలేదని, రాజ్యాంగబద్ధ అమలుకు వెంటనే ప్రయత్నాలు చేయాలనీ కోరారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 9పై హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో న్యాయపరమైన సవాళ్లు ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయ పరంగా గట్టి ప్రయత్నాలు చేయాలనీ, బీసీ రేజర్వేషన్లు అడ్డుకునే వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తామని హెచ్చరించారు. బీసీ రేజర్వేషన్లు సాధించే వరకు తమ ఉద్యమాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ 42 బీసీ రిజర్వేషన్ల హామీని కాంగ్రెస్ ఇచ్చిందని, దానిని అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. బీసీలను మోసం చేస్తే ఉరుకునేదిలేదని తాటతీస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో బీసీ సంక్షేమ సంఘం నేతలు ఆలంపల్లి రామకోటి, గవ్వల భారత్, నందగోపాల్, రాజేందర్, ఉదయ్ నేత, నిఖిల్, రామ్మూర్తి, మనికంఠ, శ్రావణి, దాసుసురేష్ బీజేపీ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, వినయ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# కంటిచూపు పూర్తి చికిత్స చేయిస్తా

## మొగులయ్యకు మాజీమంత్రి కెటిఆర్ అండ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** ఇంటిస్థల సమస్య, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకు మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అండగా నిలిచారు. శనివారం కేటీ ఆర్‌ను మొగులయ్య కలిశారు. ఈ సంద ర్భంగా మొగులయ్య తన సమస్యను మాజీ మంత్రికి వివరించారు. తాను కట్టుకున్న ఇంటి గోడలను కబ్జాదారులు కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడి తమ కుటుంబానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. కంటి చికిత్స చేయిస్తానంటూ హామీ ఇచ్చారు. కెటీఆర్‌ను కలిసిన మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేటీ ఆర్.. మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గత ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటా యించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుంచి ఎదురవు తున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు మొగులయ్య వివరించారు. తాను కట్టుకున్న గోడలను, ఇంటిని కూడా కూల గొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభు త్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీ ఆర్‌ను కోరారు. అనేకసార్లు కలెక్టర్ల దృష్టికి తీసు కెళ్లినప్పటికీ తనకు పరిష్కారం దొరక లేదని, తనకు అండగా నిలవాలని మొగులయ్య కోరారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్‌చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్క రించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను మాజీమంత్రి కేటీఆర్ కోరారు.

# మంత్రి సీతక్కతో పంచాయతీ కారోబార్ల ఉద్యోగుల సంఘం భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖలో పనిచేస్తున్న గ్రామ పంచాయతి ఉద్యోగులు (కారోబార్లు) సంఘం ప్రజా భవన్‌లో పంచాయతీరాజ్ గ్రామీణ అబి వృద్ధి మహిళా శాఖ మంత్రి సీతక్కతో శనివారం భేటి అయ్యారు. గత 35 సంవత్స రాలుగా గ్రామపంచాయతిలో కారోబార్లుగా పనిచేస్తున్న తమకు 51 జిఓను మినహాయించి, బిల్ కలెక్టర్లుగా ప్రమోషన్ ఇచ్చి పే స్కేల్ వర్తింపచేయాలని మంత్రికి వినతి పత్రం సమ ర్పించారు. వెంటనే స్పందించిన మంత్రి సీతక్క 51జిఓ బిల్ కలెక్టర్ ప్రమోషన్‌కు సంబం ధించిన ఫైల్‌ను సిద్ధం చేయాలని అధికా రులను ఆదే శించారు. పే స్కేల్‌పై చర్చించి నిర్ణయం తీసుకుం టామని హామీ ఇచ్చారు. కార్యక్రమములో గ్రామ పం చాయతీ కారోబార్స్ రాష్ట్ర నాయకులు మామి డాల నర్సింహులు, శ్రీనివాసచారి, రవి యాద వ్, నాగరాజు, శ్రీధర్‌యాదవ్, వెంకటేష్, సురేందర్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నిబంధనల ఉల్లంఘన

## తక్కువ గ్రేడ్ బొగ్గును పంపుతుందన్న టిజి జెన్కో

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు ఎదుర్కొంటున్న బహుళ సమస్యలకు మరో ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ సింగరేణిని దోషిగా తేల్చింది. బొగ్గు సరఫరా ఒప్పందాన్ని సింగరేణి ఉల్లంఘిస్తోందని తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిజి జెన్కో) ఆరోపించింది. తాము చేసుకున్న ఒప్పదంలో అంగీకరించిన గ్రేడ్ కంటే క్వాలిటీ తక్కువ ఉన్న బొగ్గును తమ థర్మల్ స్టేషన్లకు సరఫరా చేస్తోందని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు సింగరేణి యాజమాన్యానికి జెన్కో లేఖ రాసింది. తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొ రేషన్ లిమిటెడ్‌కు సరఫరా చేయ బడుతున్న అధిక బూడిద కంటెంట్ యొక్క అదనపు భారంతో పాటు, తక్కువ కేలరీల విలువ కలిగిన బొగ్గు సరఫరా చేయడంతో సమస్య తీవ్రత ఎంతగా ఉందనేది అర్థమవుతోందని తెలిపింది.

# బిసి రిజర్వేషన్లపై అన్యాయం చేస్తోన్న కాంగ్రెస్

## బిజెపి అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచుకోని 6 గ్యారం టీలు, 420 హామీలలాగే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కూడా అన్యా యం చేస్తోందని బిజెపి అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్ అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి బిసిలకు వ్యతి రేకమని, షెడ్యూల్-9లో పెట్టడం లేదంటూ అనేక తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టిందన్నారు. తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో లా స్టూడెం ట్‌కు ఉన్న అవగాహన కూడా కాంగ్రెస్ పెద్దలకు, సిఎం రేవంత్ రెడ్డి సలహా దారు లకు, ఆ పార్టీ లాయర్లకు లేదన్నారు. చెల్లదని తెలిసి నంబర్-9 పేరుతో జిఓ ఇచ్చారన్నారు. ఆ జిఓపై కోర్టు స్టే ఇస్తుందని తెలిసి కూడా గంటకు లక్షల్లో ఫీజులు తీసుకునే లాయర్లను పెట్టుకున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ పోవ డంతో తెలంగాణకు కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన సుమారు 4 వేల కోట్లు రాలేదన్నారు. గత 18 నెలలుగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడ టానికి కారణం కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో బిజెపిని దోషిగా చూపించాలనే కాంగ్రెస్ దురాలోచనను, కుట్రను ప్రజలు గమనిస్తున్నారని, రాహుల్‌గాంధీకి ఎంతమంది అడ్వైజర్లు ఉన్నా, వారి మాట వినరని, అదే బాటలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుందన్నారు. బిసిలను మోసం చేస్తూ, వారి మనోభా వాలను తుంగలో తొక్కుతుందని, 1990 నుండి వివిధ సందర్భాల్లో రిజర్వేషన్లు 50శాతం మించకూ డదని సుప్రీంకోర్టు 8 సార్లు తీర్పు ఇచ్చిందని తెలు సునన్నారు. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుందని కూడా తెలుసునని, ఈ విషయం తెలిసీ కూడా కాంగ్రెస్ పార్టీ గత 20 నెలలుగా మోసం చేస్తూనే ఉందన్నారు. బడ్జెట్‌లో ప్రతి యేడాది బిసిలకు రూ.20 వేల కోట్ల బడ్జెట్ పెడతామని కాంగ్రెస్ చెప్పింది, కానీ ఆ కేటాయింపులు చేయ లేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పనులు ఒక్కొక్క టిగా బయటకొస్తు న్నాయి. ఇప్ప టికే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ ఇటీవల ఓటరు కార్డులను పంపిణీ చేసి ప్రలోభపెట్టగా, తాజాగా మరో బాగోతం బయట పడిందని, ఒకే ఇంట్లో 43 ఓట్లను నమోదు చేయించడం వెలుగులోకి వచ్చిందన్నారు.

# అఫ్ఘానిస్థాన్-పాక్ యుద్ధం ఆపడం నాకో లెక్కకాదు!

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, అక్టోబరు 18:** అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రతరమయ్యాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్ అఫ్ఘాన్‌పై వైమానిక బాంబు దాడులు చేసింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. రెండుదేశాలమధ్య యుద్ధం ఆపడం దాదులు కట్టడిచేయడం తనకో లెక్కకాదని చాలా సులువు అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే ద్యురాండ్ లైన్ వెంబడి అఫ్ఘాన్‌లోని పాక్టికా ప్రావిన్స్‌లోని పలు ప్రాంతాల్లో పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడిలో ముగ్గురు అఫ్ఘాన్ దేశవాళి క్రికెటర్లు సహా మొత్తం పది మంది మరణించారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘర్షణలను ఆపడం తనకు చాలా తేలికైన విషయం అని పేర్కొన్నారు. 'ఇప్పటికే ఎనిమిది యుద్ధాలు ఆపాను. నా తదుపరి లక్ష్యం పాక్‌అఫ్ఘాన్ మధ్య శాంతికి మధ్యవర్తిత్వం వహించడమే. అఫ్ఘాన్‌పై పాక్ దాడి చేసిందనే విషయం నాకు అర్థమైంది. ఈ సంఘర్షణను పరిష్కరించాల్సి వస్తే అది నాకు చాలా సులభం. యుద్ధాలను ఆపడం అంటే నాకు చాలా ఇష్టం. రెండు దేశాల మధ్య సంఘర్షణలను ఆపడం నాకు చాలా తేలిక. ఇది నేను ఆపబోయే తొమ్మిదో యుద్ధం అవుతుంది. అయినా నాకు నోబెల్ శాంతి బహుమతి రావడం లేదు' అంటూ ట్రంప్ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ట్రంప్ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఈ నెల 14న తాలిబన్ సైనిక స్థావరాలపై పాక్ సైన్యం పెద్దఎత్తున దాడులకు పాల్పడింది. దీంతో తాలిబన్ సైన్యం కూడా ప్రతిదాడులకు దిగడంతో సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాల మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అయితే 48 గంటల పాటు కాల్పుల విరమణ పాటించాలని రెండు దేశాలు నిర్ణయించడంతో దాడులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. తాజాగా రెండ్రోజుల కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్ అఫ్ఘాన్‌పై మరోసారి దాడులకు దిగింది. డ్యూరాండ్ లైన్ వెంబడి అఫ్ఘాన్‌లోని పాక్టికా ప్రావిన్స్‌లోని పలు ప్రాంతాల్లో పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. దీంతో పది మంది మరణించారు. వారిలో ముగ్గురు అఫ్ఘాన్ దేశవాళి క్రికెటర్లు కూడా ఉన్నారు. మృతిచెందిన క్రికెటర్లను కబీర్, సిబాతుల్లా, హారూన్‌గా గుర్తించారు.



# ఎంపిల కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** దేశ రాజధాని ఢిల్లీలో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎంపీల నివాస సముదాయమైన బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం రేగింది. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది సుమారు గంటపాటు తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. మధ్యాహ్నం సుమారు 1:20 గంటల ప్రాంతంలో ఢిల్లీలోని బిషంబర్ దాస్ మార్గ్‌లో ఉన్న బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో మంటలు చెలరేగినట్లు అగ్నిమాపక విభాగానికి సమాచారం అందింది. తక్షణమే స్పందించిన అధికారులు దాదాపు 14 ఫైర్ ఇంజిన్లను ఘటనా స్థలానికి పంపించారు.

ఈ అపార్ట్‌మెంట్‌లోని ఒక అంతస్తులో మంటలు మొదలై వేగంగా వ్యాపించాయి. ఈ నివాస సముదాయం లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు కేటాయించిన ఫ్లాట్లతో కూడిన బహుళ అంతస్తుల భవనం కావడంతో.. భద్రతా కారణాల దృష్ట్యా అధికారులు అత్యంత వేగంగా సహాయక చర్యలను చేపట్టారు. దాదాపు ఒక గంటకు పైగా శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అగ్నిమాపక శాఖ అధికారి భూపేందర్ తెలిపారు. అయితే ఈ ఘటనలో ఒకే ఫ్లాట్‌కు చెందిన భార్యాభర్తలు, ఒక పిల్లవాడితో సహా కొందరికి కాలిన గాయాలైనట్లు సమాచారం. వారికి వెంటనే రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో ఒకరు, తన కుమార్తె పెళ్లి కోసం కొనుగోలు చేసిన నగలు, విలువైన వస్తువులు మంటల్లో కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# దీపావళి బహుమతిగా ఫాస్ట్‌ట్యాగ్ పాస్‌గిఫ్ట్

**హైదరాబాద్, అక్టోబరు 18,ప్రభాతవార్త:** దీపావళి పండగ వేళ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఫాస్ట్‌ట్యాగ్ పాస్ బహుమతి కూపన్ల తోపాటు టోల్‌ప్లాజ్‌లో మరుగుదొడ్ల నిర్వహణలో శుభ్రతస్థాయిని పెంపొందించే దిశగా చర్యలు చేపట్టింది.దేశ జాతీయ రహదారులపై అతి తక్కువ ఖర్చుతో ప్రయాణించేందుకు వీలుగా కేంద్రం తీసుకొచ్చిన ఫాస్టాగ్ వార్షిక టోల్ పాస్ మీకు నచ్చిన వారికి గిఫ్ట్ గానూ ఇచ్చేలా కొత్త పథకం అందుబాటులోకి తెచ్చినట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రకటించింది. రాజమార్గ్ ద్వారా ఈ పాస్‌ను బహూకరించొచ్చని తెలిపింది. యాప్‌లోని యాడ్ పాస్ విభాగంలోకి వెళ్లి మీరు గిఫ్ట్ గా ఇవ్వాలనుకుంటున్న వ్యక్తి వాహన నంబర్, కాంటాక్ట్ వివరాలు ఇవ్వాల్సి ఉంటుందని గిఫ్ట్‌కూపన్ పొందే విధానం వివరించింది. వన్‌టైమ్ పాస్‌వర్డు వెరిఫికేషన్ తర్వాత్ వార్షిక పాస్ యాక్టివేట్ అవుతుందని ఎన్‌హెచ్ఎఐ గిఫ్ట్ పాస్టట్యాగ్ నమోదు ఉపయోగ విధానంను వివరించింది.

దేశవ్యాప్తంగా 1150 టోల్ ప్లాజ్‌వద్ద టోల్ ప్లాజాల వద్ద ఈ ఫాస్టాగ్ వార్షిక పాస్ చెల్లుబాటు అవుతుంది. ఒక్కసారి రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకుంటే ఏడాది పాటు 200 సార్లు మించకుండా టోల్‌ప్లాజాలు దాటొచ్చు. యేడాదిలో 201వ టోల్ ప్లాజ్ దాటడానికి మాత్రం వార్షిక పాస్ ఉపయోగపడదు. ఏడాదిలోగా 200 టోల్ ప్లాజాలు దాటకపోయినా 365రోజు తరువాత ఎన్ని టోల్‌ప్లాజాలు దాటడానికి అవకాశం ఉన్నా అది నిరుపయోగ మౌతుంది. ఇది కేవలం ప్రైవేటు వ్యక్తిగత వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది. వాణిజ్య అవసరాలకు ఉప యోగించే వాహనాలకు ఇది జారీ చేయరు. రాజ మార్గ యాప్‌లో యాక్టివేట్ చేసుకున్న రెండు గంటల్లో ఈ పాస్ యాక్టివేట్ అవుతుంది. ఈ ఏడాది ఆగస్టు 15 న ఈ పాస్ ను అందుబాటులో తీసుకొచ్చారు. రెండు నెలల్లో 25 లక్షల మంది వార్షిక టోల్‌ప్లాజాను కొనుగోలు చేశారు. 5.67 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయని ఎన్‌హెచ్ఐఎ అధికారులు గణాం కాలతో వివరించారు.

టోల్‌ప్లాజా అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లపై ఫిర్యాదు చేసే వాహనదారుల ఫాస్టాగ్ అకౌంట్లకు రూ.1,000 బహుమతి రూపంలో జమచేస్తామని ఎన్‌హెచ్ఐ ప్రకటిం చింది. ఈ రివార్డు అక్టోబరు 31 వరకు మాత్రమే అమలులో ఉంటుందని స్పష్టంచేసింది. జాతీయ రహదారుల వాడకందారులు 'రాజ మార్గ్ యాత్ర' యాప్‌ను ఉపయో గించి తమ యూజర్‌నేమ్, లొకే షన్, వాహన రిజిస్ట్రేషన్ నంబర్, మొబైల్ నంబర్ వంటి వివరాలతో పాటు అపరిశుభ్రంగా ఉన్న టోల్ ప్లాజా శౌ చాలయాల చిత్రాలను అప్లోడ్ చేయవచ్చని అధికారిక ప్రకటన తెలియజేసింది. టోల్ ప్లాజా టాయిలెట్ల అపరిశుభ్రతపై ఈ పద్ధతిలో ఫిర్యాదు చేసే అర్హత గల వాహనదారులకు రూ. 1,000 ఫాస్ట్‌టాగ్ రీఛార్జి రూపంలో అందిస్తామని ప్రకటన తెలిపింది.

> టోల్‌ప్లాజా అపరిశుభ్ర మరుగుదొడ్ల ఫొటో తీయండి.. వెయ్యి కొట్టండి
>
> ఎన్‌హెచ్ఎఐ పండుగ వేళ బొనాంజా



## శ్రీలక్ష్మీనరసింహా స్వామివారి సేవలో ప్రముఖ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పివి సింధు

**భువనగిరి, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ప్రముఖ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పీవీ సింధు కుటుంబసభ్యులతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని శ్రీలక్ష్మీ నరసింహాస్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. సాంప్ర దాయ దుస్తుల్లో ఆలయానికి విచ్చేసిన సింధు కుటుంబం, మొక్కులు చెల్లించుకుని స్వామివారి కళ్యాణోత్సవాన్ని వీక్షించారు. అనంతరం ప్రధాన ఆలయంలో స్వయంభు నరసింహా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించి, వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ప్రసాదం అందజేశారు. తరువాత సింధు కుటుంబం క్షేత్రపాలక ఆంజ నేయస్వామివారిని, ధ్వజస్తంభం దర్శించారు. స్వామివారి దర్శనంతో ఆనందభరితులైన పీవీ సింధు కుటుంబ సభ్యులు, యాదగిరిగుట్టలోని పవిత్ర వాతావరణం, భక్తుల ఉత్సాహం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# నేటి నుంచి సీమ మీదుగా ఇంకొన్ని పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 18, ప్రభాత వార్త:** ప్రస్తుత పండుగల సీజన్ లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రాయలసీమ జిల్లాల మీదుగా వివిధ ప్రాంతాలకు నేటి నుంచి పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి గుల్బర్గా నుంచి ధర్మవరం యశ్వంతపూర్ వెళ్ళే నెంబర్ 06204 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈనెల 19న ఆదివారం ఉదయం 09:35 గంటలకు గుల్బర్గా నుంచి బయలుదేరి అదే రోజు రాత్రి 08:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైలు యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు,ఆదోని, మంత్రా లయం, రాయచూరు, క్రిష్ణా,యాద్గిర్, షాహ బాద్ స్టేషన్లలో నిలుస్తోంది.




బిఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థిగా శనివారం నామినేషన్ దాఖలు చేస్తున్న మాగంటి సునీత, చిత్రంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తదితరులు

# కొత్తరేషన్ కార్డుదారులకు అందని గ్యాసు, విద్యుత్ రాయితీ

## బియ్యంతోనే సరిపెడుతున్నారని ఆవేదన

**హైదరాబాద్, అక్టోబరు18,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దకాలం తరువాత కొత్త రేషన్ కార్డులు లబ్దిదారులకు పంపిణీ చేసినా రాయితీ సన్నబియ్యం మినాహా ఇతర సంక్షేమ పథకాలు అందక రాష్ట్రవ్యాప్తంగా సుమారు మూడు లక్షల కుటుంబాలకుపైగా తీవ్ర నిరాశకు గురవుతున్నారు. గృహజ్యోతి, రూ.500కు ఎల్పిజి గ్యాస్,పెన్షన్ వంటి అనేక సంక్షేమ పథకాలు పొందవచ్చని భావించినవారు నాలుగు నెలలు గడిచినా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకు నేందుకు మాత్రం వెబ్ ఆప్షన్ ఇవ్వడకపోవడంతో అసంతృప్తికి గురవుతున్నారు. ముస్సి పాల్టీలు, మండల పరిషత్తు కార్యాలయాల్లో ప్రజాపాలన కేంద్రాలు లేక నేరుగా దరఖాస్తులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. బియ్యంతోపాటు ఇతర సంక్షేమ పథకాల కోసం కొత్తగా వచ్చిన రేషన్‌కార్డు చేతపట్టుకొని అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అధికారులు కూడా ఆఫీసులకు వచ్చే కొత్తరేషన్ కార్డుదారులకు సమరైన సమాధానం చెప్పలేక ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగిఉన్న వారిని కనీస అర్హతగా తీసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. తెలంగాణలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకంటే అత్యధికంగా కార్డులు ఉండ టంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళుగా ఒక్కటంటే ఒక్క కార్డుకు ఇచ్చిన పాపాన పోలేదు. కెసిఆర్ ప్రభుత్వ హయంలో రేషన్ కార్డులు లేక, సంక్షేమ పథకాలు అందక వేలాది నిరుపేదలు నష్టపోవాల్సి వచ్చింది. 2014 వరకు కాంగ్రెస్ జారీ చేసిన 89.98లక్ష కార్డుదారులకు మాత్రమే రేషన్ ఇచ్చారు.

ఇందులో కేంద్ర పరిధిలోని కార్డులు 54.66లక్షలు కాగా, రాష్ట్ర పరిధిలోని కార్డులు 35.43లక్ష రేషన్‌కార్డులు ఉన్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి సెప్టెంబర్ నెలవరకు కొత్తగా 2.89లక్షల అదనంగా రేషన్ కార్డులు జారీచేశారు. రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ నిరంతంగా ఉంటుందని కూడా ప్రభుత్వం అభయం ఇచ్చింది నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్తును వినియోగించే వారికి గృహజ్యోతి, పింఛన్లు, రూ.500లకే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు వారికి దక్కకపోవడంతో తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. ఈ సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన వేలాది మంది ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నా ప్రభుత్వం మాత్రం దరఖాస్తు స్వీకరించడానికి అవకాశమివ్వడం లేదు. మీసేవలో వెబ్ ఆప్షన్ ఇచ్చిన తర్వాతే దరఖాస్తు చేసుకోవాలని అప్పటివరకు ఆ అధికారులు ఏం చేయలేమని చెబుతున్నారు. కొత్త రేషన్‌కార్డులు తీసుకున్న వారంతా ఇకెవైసి చేసుకోవాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కార్డులో పేర్లున్న కుటుంబసభ్యులందరూ దగ్గరలోని రేషన్ షాపుకు వెళ్లి ఈ పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు అప్‌డేట్ చేయించుకోవాలని అధికారులు కోరుతున్నారు. గత రెండేళ్ల నుంచి అందరు ఇకెవైసి నమోదు చేయుంచుకోవాలని ప్రభుత్వం పలుమార్లు విజ్ఞప్తి చేసింది. అయితే ఇప్పటికి అనేకసార్లు గడువు పెంచు కుంటూ వెళ్తోంది. ఆధార్ అప్‌డేట్ లేకపోవడంతో కొందరు ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా ఆధార్ కేంద్రాలకు వెళ్లి అప్‌డేట్ ప్రక్రియ పూర్తి చేయించుకున్నప్పటికీ ఇకెవైసి ప్రక్రియలో కొందరికి సమస్యలు వస్తున్నాయి.

## సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

### కార్యక్రమాల అమలులో అలసత్వాన్ని సహించం

### కార్యదర్శుల పనితీరుపై సిఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను అమలు చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగ అధిపతులను హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయినప్పటికీ కొందరు అధికారుల పనితీరులో మార్పు లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అలసత్వం వీడాలని అన్నారు. ఎవరికివారు సొంత నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, అన్ని విభాగాల సమన్వయంతో ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివా సంలో సీఎంవో కార్యదర్శులు, సీఎస్ రామకృష్ణారావుతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే విషయంలో అధికారులు మరింత చురుగ్గా పని చేయాలని చెప్పారు.

అన్ని విభాగాల కార్యదర్శుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు. ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సీఎంవో అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా ఫైలు ఆగిపోవడానికి, పనులు ఆగిపోవడానికి వీల్లేదని హెచ్చరించారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రావాల్సిన నిధులను రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలని అన్ని శాఖల కార్యదర్శులను ఆదేశించారు.


ఏయే పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లిస్తే, కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందో, వాటికి ముందుగా ప్రాధాన్య మివ్వాలని సూచించారు. ఇకపై సీఎస్ తో పాటు సీఎంవో అధికారులు తమ పరిధిలోని విభాగాలపై ప్రతివారం తనకు నివేదికలు అందించాలని, తానే స్వయంగా వాటిపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

# ఓ కుటుంబం కులబహిష్కరణ!

**కట్టుబాట్లు తప్పి కుమారునికి పెళ్లి నిశ్చయించాడని కులపెద్దల ఆగ్రహం**

**జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదుచేసిన బాధిత ఎంబిసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్**

**ఉరవకొండ, అక్టోబరు 18 ప్రభాతవార్త:** సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతూ ప్రపంచమే ఒక కుగ్రా మంగా మారుతున్న ఈరోజుల్లో ఉరవకొండలో జరిగిన అనాగరిక, అమానుష ఘటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసో_ంది. విద్యావంతుడైన తన కుమారుడికి మంచి చదువుకున్న అమ్మాయిను చూసి పెళ్లి చేయాలని ఆ తండ్రి నిర్ణయించి నిశ్చితార్థం చేయడమే నేరమైంది. ఉన్న ఊరు, కట్టుబాట్ల మేరకు కాకుండా బయటి ఊరికి వెళ్లి ఎలా వివాహాన్ని నిశ్చంచావంటూ సదరు కుటుం బాన్ని కుల పెద్దలు కులం నుంచి 12 సంవత్స రాలు బహిష్కరించడం సంఛలనం రేకెత్తిస్తోంది. ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నివాసముంటున్న మాజీ వార్డు సభ్యులు, ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్ కుటుంబానికి జరిగిన అన్యాయం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితుడు తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను సైతం ఆశ్ర యించడం ఆసక్తికరంగా మారింది. బాధిత జోగి వెంకటేష్ తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నివాసముండే వ్యవసా యం ద్వారా జీవనం సాగిస్తున్న ఎంబీసీ కార్పొరే షన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్ ఎంసీఏ వరకు చదివిన తన కుమారుడికి కర్నాటక రాష్ట్రం లోని స్థిరంగా ఉండే కుటుంబంలో చదువుకున్న అమ్మాయితో వివాహం చేయడానికి నిశ్చయిం చారు. ఈ విషయం కులంలోని పెద్దలకు నచ్చక పోవడంతో నీవు కట్టుబాట్లు తప్పి మన గుంపులో అమ్మాయిను కాకుండా వేరే గుంపులోని సంబం ధాలు కలుపుకోకూడదంటూ కులం నుండి బహి ష్కరిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఖంగుతిన్న బాధిత జోగి వెంకటేష్ నేను మన కులానికి చెందిన అమ్మాయితోనే నా కుమారుడికి పెళ్లి చేయాలనుకోవడం ఎలా తప్పవుతుందని పెద్ద మనుషులను ప్రశ్నించారు. దీంతో పెద్ద మను షులు ఉద్యాల గ్రామంలో గత నెల 17న పం చాయతీ పెట్టి నీవు అక్కడికి రావాలని ఆదేశించగా ఆయన అక్కడికి పలువురు పెద్ద మనుషులతో కలిసి వెళ్లగా వివాహ నిశ్చయ తాంబూలాల సమ యంలో తన వెంట వచ్చిన కుటుంబాలు సైతం కట్టుబాట్లు తప్పాయంటూ వారినుండి 1,200 రూపాయలు చొప్పున తప్పు కట్టించుకున్నారు. ఎవరూ తప్పు చేయకున్నా కేవలం తన వెంట వచ్చినందుకు తప్పు ఎలా వసూళు చేస్తారని తాను ప్రశ్నించగా నీవు పెళ్లి చేయాలని నిర్ణ యించిన కుటుంబం జోగి కులం అని ఎలా నిరూ పిస్తావని చెప్పారని దీంతో తమ కుల ఆచారం ప్రకారం కర్నాటక రాష్ట్రం మొలకల్‌మూర్‌లో సూగేశ్వరస్వామి మఠంలో మన కుటుంబ వివరాల గ్రంధంను పరిశీలించండని కోరానని జోగి వెంకటేష్ తెలిపారు. ఈనెల 9వ తేదీన కుల పెద్దలు మఠంకు వెళ్లి వాటిని పరిశీలించగా తాను సంబంధం కలుపుకుంటున్న వారిది కూడా జోగి కులంగా నిర్ణయించారన్నారు. అయితే చాలా సంవత్సరాలుగా మన 6 గ్రామాల కులస్థులతోనే పెళ్లి చేసుకుంటున్నాము కనుక కొత్తవారితో మన కులం అయినా సంబంధాలు కలుపుకోవద్దని చెబుతూ తన కుటుంబంతోపాటు తన వెంట వచ్చిన వారిని కూడా కుల బహిష్కరణ చేశారని బాధిత జోగి వెంకటేష్ తెలిపారు. తన ఇంట్లో పెళ్లిళ్ళ, చావులకు కనీసం తన ఇంటిలో మంచినీళ్ల తాగినా, భోంచేసినా వాళ్లు ఒక లక్ష రూపాయలు తప్పు చెల్లించి 12 సంవత్సరాలు కులబహిష్కరణకు గురి కావాల్సి వస్తుందని తన కుటుంబాన్ని 12 సంవత్సరాలు బహిష్కరించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈక్రమంలో బాధితుడు జోగి వెంకటేష్ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈనెల 13వ తేదీన పిర్యాదు చేయగా వారు విచారణకు ఆదేశించినట్లు సమాచారం. దీపావళి పండుగ తరువాత ఈ విషయమై అధికారులు విచారణ చేసి తగిన ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిసింది.



అధికారులు స్వాధీనం చేసుకున్న ఇంజక్షన్లు

## 'జిమ్‌లలో మెఫెంటెర్‌మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్ల దుర్వినియోగంపై చర్యలు'

**హైదరాబాద్ (సికిందరాబాద్), అక్టోబరు 18, ప్రభాతవార్త:** హైదరాబాద్ డీజీ డ్రగ్ కంట్రోలర్ షానవాజ్ కాసిం ఐపీఎస్ ఆదేశాల అనుసారం సికింద్రాబాద్ డ్రగ్ ఇన్స్‌పెక్టర్ గోవింద్ సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో సికిందరాబాద్ సీతాఫల్‌మండి నామాల గుండులో అక్రమంగా నిల్వచేసి విక్రయించిన మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్‌ల నిల్వలను డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎం.నరేశ్ అనే మెడికల్ వ్యాపారి నుంచి గుండె ఉద్దీపన మందులు టెర్మిన్ ఇంజెక్షన్లు, టెర్మివా ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకున్నారు. జిమ్‌లలో బాడీబిల్డింగ్ దుర్వినియోగం కోసం ఈ మందులను జిమ్‌కు వెళ్లే వారికి చట్టవిరుద్ధంగా విక్రయిస్తున్నారు. త్వరగా బాడీ బిల్డప్ చేసుకోవాలని అత్యాశతో యువత ఈ ఇంజక్షన్‌లకు అలవాటు పడి మిస్ యూస్ కావడం వలన గుండెపోటుకు సంబంధించిన వ్యాధులకు అత్యధికంగా గురవుతున్నారని, ఈ మధ్యకాలంలో వీటి ఉపయోగం వల్ల మరణాల సంఖ్య పెరిగిందని అధికారులు తెలిపారు.

# అమెరికా వ్యాప్తంగా 2700 కేంద్రాల్లో 'నోకింగ్స్' నిరసనలు!




**వాషింగ్టన్, అక్టోబరు 18:** అమెరికా దేశవ్యాప్తంగా ట్రంప్ పాలనయంత్రాంగానికివ్యతిరేకంగా 50 రాష్ట్రాల్లో కూడా నిరసన ప్రదర్శనలు నిర్వ హించారు. దేశం మొత్తం ఆధిపత్యధోరణుల్లోకి వెళ్లిపోతుందని, ఈ విధానాలు మారాలంటూ పెద్ద ఎత్తుననిరసనలు జరిగాయి. దేశంలోని 50 రాష్ట్రాల్లో సుమారు 2700 కేంద్రాల్లో ఈనిరసన ప్రదర్శనలు జరిగాయి.

ఈ ర్యాలీకి నోకింగ్స్ నిరసనలు అని పేరుపెట్టారు. గతంలో ఒకసారి జూన్‌లో జరిగింది. అయితేనేటి నిరసన రాలీ మాత్రం అమెరికా చరిత్రలోనే అతిపెద్ద నిరసన అని తెలుస్తోంది. చిన్నపట్టణాలనుంచి పెద్దనగరాల వరకూ ట్రంప్ వ్యతిరేక నిరసన ఉద్యమాలు ప్రారంభం అయ్యాయి. ఆయన మొదటి అధ్యక్ష పాలన కాలంలోకూడా ఇదేవిధంగా నిరసనలు వెల్లువెత్తాయి.

జార్జియాలో కనీసం పదివేల మంది అట్లాంటా సివిక్‌సెంటర్ నిండిపోయేలా పాల్గొని నిరసన తెలిపారుఅధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ నిరసన తెలపడాన్ని, అసమ్మతి వ్యక్తంచేయడాన్ని కూడా నేరంగా మార్చేసారని ఆర్మీని రంగంలోకి దించి అణిచివేసే కుట్రలుచేస్తున్నారని ప్రజాహక్కుల సంఘాల ప్రతినిధులు ఆరోపించారు. యాంటిఫా ఆధ్వర్యంలో జరుగుతున్న అమెరికా వ్యతిరేక శక్తుల కుట్రలే నోకింగ్స్ నిరసనలని ట్రంప్ మద్దతుదారులు నిరసనలకు కౌంటర్ ఇస్తున్నారు. నియంత వ్యతిరేక ఉద్యమం పేరిట యాంటిఫా ఈ ప్రదర్శనలకు ఆజ్యంపోస్తున్నట్లు వారు ఆరోపించారు. దీని వల్ల ప్రభుత్వ షట్‌డౌన్ మరికొంతకాలం కొన సాగేప్రమాదం ఉందని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబ్బట్ ప్రకటించారు. ఆస్టిన్‌కు నేషనల్ గార్డ్సును పంపి స్తామని తెలిపారు. కొందరు రాజకీయ నాయకులు డెమొక్రాట్ సెనేటర్లు స్వతంత్రసెనేటర్ బెర్నీ శాండర్స్ వంటివారుక ఊడా ఈ నిరసనల్లో పాల్గొన్నారు. కనీసం 200కిపైగా సంఘాలు శనివారం నాటి నిరసనలపై సంతకాలుచేసారు. వాషింగ్టన్ డిసి, శాన్‌ఫ్రాన్సిస్కో, శాన్‌డీగో, అట్లాంటా, న్యూయార్క్ సిటీ, హూస్టన్, హోనోలులు, బోస్టన్; కన్సాస్ సిటీ బోజేమాన్ చికాగో, న్యూ ఓర్లియాన్స్ వంటి ప్రాంతాల్లో ఈనిరసనలు శాంతియుతంగా భారీ ఎత్తున నిర్వహించారు.

అధ్యక్షుడు ట్రంప్ పాలనలో ఆధిపత్యధోరణులు మరింతగా పెరిగిపోతున్నాయని నిరసనకారులు ఆరోపిస్తుంటే ప్రతినిధులసభ స్పీకర్ మైక్‌జాన్సన్ మాత్రం ఈ నిరసనలను అమెరికాపై విద్వేష ర్యాలీలని పేర్కొనడం గమనార్హం.

# తెర




## 'ఎల్లమ్మ 'హీరోయిన్ ఫిక్స్.. దేవీశ్రీ ప్రసాద్‌కి జోడీగా మహానటి

టాలీవుడ్ మ్యూజిక్ రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఇప్పుడు నటుడిగా మారుతున్నారు. బలగం ఫేమ్ వేణు ఎల్దండి దర్శకత్వంలో తెరకెక్కనున్న 'ఎల్లమ్మ'సినిమాలో ఆయన కథానాయకుడిగా పరిచయం కానున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్‌రాజునిర్మించనున్నారు. హీరోయిన్‌గా కీర్తి సురేశ్ నటించనున్నట్లు సమాచారం. దేవిశ్రీ గతంలో ఎన్నో ఆఫర్లు వచ్చినా, ఇప్పటివరకు అంగీకరించలేదు. కానీ 'ఎల్లమ్మ'కథవినగానేఆయనఒప్పుకున్నారని తెలిసింది.సంగీతాన్ని కూడా స్వయంగా దేవిశ్రీ అందించనున్న ఈ చిత్రం త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.

# 'జటాధర'వందశాతం థ్రిల్ ఇస్తుంది :ఈవెంట్‌లో హీరో సుధీర్




నవ దళపతి సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ సూపర్‌నేచురల్ ఫాంటసీ థ్రిల్లర్‌జటాధార నవంబర్7న థియేటర్లలోకి రానుంది. సూపర్‌స్టార్ మహేష్ బాబు ఈ సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ ప్రేక్షకులకు టెర్రిఫిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది.పురాతన కాలంలో సంపదను దాచడానికి 'పిశాచ బంధనం' అనే ఘోర మంత్రాన్ని ఉపయోగించేవారు. ఇదిఆ సంపదను కాపాడేందుకు రాక్షసాత్మల్ని ఆహ్వానించే మంత్రం.భూతాలులేవని నిరూపించాలను కునే ఒక స్కెప్టిక్ ఘోస్ట్ హంటర్, ఒకరి లోభం కారణంగా ఈ బంధనాన్ని భంగం చేస్తాడు. దీంతో 'ధనపిశాచ' అనే శాపగ్రస్త దయ్యం మేల్కొంటుంది. ఒకచిన్నారి బలి జరగబోతోందన్న భయంకర కలతో, ఆ హంటర్ ఒక దుష్ట శక్తిని అడ్డుకోవడానికి బయలుదేరు తాడు.ఈ అల్లకల్లోలానికి అర్థంకానిదశలో ప్రారంభమవు తుంది శివుడు, సృష్టి వినాశనానికి ప్రతిరూపమైన ఆ దివ్య శక్తి.ట్రైలర్‌లో భూతపిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలు కళ్ళుతిప్పుకోలేని విధంగా చూపించారు. ముఖ్యంగా సుధీర్ బాబు నేలపై వున్న రక్తం త్రాగుతూ తపస్సులోకి వెళ్ళే సన్నివేశం గూస్ బంప్స్ తెప్పించింది. పాత్ర కోసం ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అద్భుతంగా వుంది. సోనాక్షి సిన్హా ధన పిశాచిగా అదరగొట్టింది. అవసరాల శ్రీనివాస్, శిల్పా శిరోద్కర్ పాత్రలు ఆసక్తి రేకెత్తిస్తున్నారు. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హారర్ ఎలిమెంట్స్ తో పాటు భారతీయ పురాణ వైభవాన్ని అద్భుతంగా చూపిస్తున్నాయి. సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ గ్రాండ్‌గా వుంది. రాజీవ్‌రాజ్ సంగీతం ప్రతిరేచువలోసీన్‌లోనూటెన్షన్, థ్రిల్‌ని పెంచింది.జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా (ఎంటర్‌టైన్‌మెంట్) సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం, డివోషనల్ ఫాంటసీ హారర్ జానర్‌ని రిడిఫైన్ చేసేలా వుంది. ట్రైలర్ సినిమాపైబజ్ మరింతగా పెంచింది. సినిమా నవంబర్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లోహీరో సుధీర్‌బాబు మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ట్రైలర్ లాంచ్ చేసిన మహేష్ బాబుకి థాంక్యూ. చిన్నప్పుడు విన్న ఓ స్త్రీ రేపు రా, లంకె బిందెలు కదలి విన్నప్పుడు చాలా థ్రిల్ ఫీల్ అవుతాం.వెంకట్‌వచ్చికథ చెప్పినప్పుడు అంతేగా థ్రిల్ అనిపించింది. ఆడియన్స్ కూడా థియేటర్స్‌లో అదే త్రిల్ ఫీల్ అవుతారు. ఈ సినిమాలో అద్భుతమైన కథఉంది. చాలామంచి ఎమోషన్స్ ఉంటాయి. తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు. సినిమా అద్భుతంగా రావడానికి కారణమైన టీమ్ అందరికీ థాంక్యు. సోనాక్షి చేసిన పెర్ఫార్మెన్స్ ఇంకెవరు కూడా మ్యాచ్ చేయలేరు. ధన పిశాచి పవర్ ఫుల్ రోల్. సోనాక్షి మరింత పవర్‌ని యాడ్ చేశారు. డైరెక్టర్ వెంకట్ అభిషేక్ కి ఇది ఫెంటాస్టిక్ డెబ్యూ. క్లాస్ మాస్ అందరికీ కనెక్ట్ స్క్రిప్ట్ ఇది. పక్కాగా తెలుగు హిందీలో రిలీజ్ అవుతుంది. శిల్పా క్యారెక్టర్ ఇందులో చూస్తే భయమేస్తుంది. సినిమా ఒక దమ్ బిర్యానిలా తయారైంది. ఆడియన్స్ మనీ టైం కి వాల్యూ ఇచ్చినప్పుడు ఆ సినిమా 100 బ్లాక్ బస్టర్. జటాధర కూడా 100 బ్లాక్ బస్టర్. నవంబర్ 7న ఇంట్లో ఉన్న అందరిని తీసుకెళ్లండి. ఈ సినిమా చూసి వాళ్లంతా మిమ్మల్ని పొగుడుతారు. హీరోయిన్ సోనాక్షి సిన్హా మాట్లాడుతూ.. ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా, చాలా స్పెషల్. ఇంత అద్భుతమైన టీం తో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది. మీ అందరి సపోర్ట్‌కు ధన్యవాదాలు. జటాధర సినిమాని తప్పకుండా థియేటర్స్ చూడండి. మీ అందరికీ నచ్చుతుంది. సుదీర్ బాబు తో కలిసి నటించడం వండర్ఫుల్ ఎక్స్పిరియన్స్. ధన పిశాచి లాంటి రోల్ ఇప్పటివరకూ చేయలేదు. డైరెక్టర్స్‌కి థాంక్యూ. ఒక యాక్టర్‌గా ఇలాంటి క్యారెక్టర్ చేయడం చాలాఆనందాన్ని ఇచ్చింది.శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ తెలుగులోకి రావడం చాలా ఆనందంగా ఉంది. బ్రహ్మా నా ఫస్ట్ తెలుగు రిలీజ్. మళ్లీ జటాధరతో రావడం చాలా హ్యాపీగా ఉంది. ప్రతి ఒక్కరు మీ ప్రేమ సపోర్ట్ ని అందిస్తారని కోరుకుంటు న్నాను. మహేష్ బాబు ట్రైలర్ లాంచ్ చేసి బెస్ట్ విషెస్ చెప్పారు. ఇండస్ట్రీలోకి మళ్ళీ వెల్కం చేశారు. అది మాకు చాలా స్పెషల్.నిర్మాత ఉమేష్ మాట్లాడుతూ, తెలుగు ఇండస్ట్రీ మాకు చాలా స్పెషల్. ట్రైలర్ ఇక్కడలాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది.ఎ. తప్పకుండా ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని కాన్ఫిడెంట్‌గా ఉన్నాము..నిర్మాత శివిన్‌నారంగ్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. సుధీర్ బాబు సినిమాలంటే చాలా ఇష్టం. మాకు ఈ అవకాశం ఇచ్చిన సుదీర్ బాబుకి థాంక్యూ. ఇది బ్లాక్ బస్టర్ స్క్రిప్ట్. తప్పకుండా సినిమా మీ అందరికీ నచ్చుతుంది. దర్శకులు వెంకట్ కళ్యాణ్ అభిషేక్ జైస్వాల్ మాట్లాడుతూ... ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేసాం. సినిమా ట్రైలర్‌కి మించి ఉంటుంది. కొత్తకాన్సెప్ట్‌తో వస్తున్నాం. ఇది 100గ్యారంటీ. మాకు ఈ అవకాశం ఇచ్చిన సుదీర్ బాబుకి నిర్మాతలకి థాంక్యూ సో మచ్. ఈ ఏడాదికి ఇది ఫెంటాస్టిక్ ఫిల్మ్ అవుతుందని నమ్మకం ఉంది .




## దీపాల వెలుగుల్లో రకుల్.. ఎంత అందంగా ఉందో!

ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పొడుగు కాళ్ళ సుందరి పంజాబీ బ్యూటీ అయినటువంటి రకుల్ ప్రీత్ సింగ్ కి పేరు ఉండేది ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పొడుగు కాళ్ళ సుందరి పంజాబీ బ్యూటీ అయినటువంటి రకుల్ ప్రీత్ సింగ్ కి పేరు ఉండేది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ మిరమిట్లు గొలుపే వెలుగుల కాంతిలో ఓ తారాజువ్వలా వెలిగిపోతోంది. దివాళి పండగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఎంతోమంది హీరోయిన్లు ట్రెడిషనల్ డ్రెస్సుల్లో ఫోటోలకు ఫోజులిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఫ్యాషన్ కి అనుగుణంగా ఉండే లేటెస్ట్ డ్రెస్ ధరించి ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేయడమే ఫీలింగ్ లైక్ ఏ పటాకా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ కి సంబంధించిన ఈ తారాజువ్వలాంటి ఫోటోలు సోషల్ మీడియాలో టాప్ ట్రెండింగ్ లోకి వచ్చేసాయి

## దుమ్ము రేపిన 'డ్యూడ్' ప్రెస్ మీట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్



యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ దీపావళి బ్లాస్ట్ డ్యూడ్. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అయ్యారు. మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. అక్టోబర్ 17న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకొని హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ డ్యూడ్ దివాళి బ్లాస్ట్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

డ్యూడ్ దివాళి బ్లాస్ ప్రెస్ మీట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. డ్యూడ్ ని ఇంత అద్భుతంగా రిసీవ్ చేసుకున్న ఆడియన్స్ కి కృతజ్ఞతలు. మీరందించిన ప్రేమ మర్చిపోలేనిది. డ్రాగన్ కంటే నాలుగైదు రెట్లు ఎక్కువ కలెక్షన్స్ డ్యూడ్ చేసిందని మా నిర్మాతలు చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. దీనికి కారణం మా నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. తెలుగు లో అద్భుతంగా రిలీజ్ చేశారు. నన్ను యాక్సెప్ట్ చేసిన తెలుగు ఆడియన్స్ అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. లవ్ టుడే డ్రాగన్ సినిమాలకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. ఇప్పుడు అంతకుమించిన ఆదరణ అభిమానం డ్యూడ్ సినిమాకి చూపించారు. తమిళనాడులో కూడా నా గత సినిమాలు కంటే ఎక్కువ రెస్పాన్స్ కలెక్షన్స్ డ్యూడ్ సినిమాకి వస్తున్నాయి. సినిమాని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. థియేటర్స్ లో ప్రేక్షకుల ఆనందం చూస్తుంటే చాలా జాయ్ ఫుల్ గా ఉంది. నాకు ఇంత మంచి సినిమా ఇచ్చిన డైరెక్టర్ కీర్తికి థాంక్యూ. సాయి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇంత అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు.నిర్మాత నవీన్ యర్నేని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సినిమా విజయం పట్ల మాకు చాలా ఆనందంగా ఉంది. మాకు మంచి దివాళి గిఫ్ట్ ఇచ్చినందుకు హీరో ప్రదీప్ గారికి, డైరెక్టర్ కీర్తి, టీం అందరికీ తథాంక్ యూ. సినిమాకి ఎక్స్ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తుంది. ప్రదీప్ గత సినిమాలతో పోల్చుకుంటే కొన్ని ఏరియాల్లో నాలుగు ఐదు రెట్లు ఎక్కువ చేస్తోంది. ఫస్ట్ డే వరల్డ్ 22 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. అన్ని చోట్ల నుంచి అద్భుతమైన నెంబర్స్ వస్తున్నాయి. ఇది దివాళి బిగ్ విన్నర్. కీర్తి అద్భుతమైన కథ రాసుకొని అద్భుతంగా చేశాడు. ప్రదీప్ గారు నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లారు. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ మాకు ఇచ్చినందుకు ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. అందరూ ఫ్యామిలీతో కలిసి థియేటర్స్ లో సినిమా చూడండి. తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు.

## టీజర్ విడుదల చేసిన ఎన్టీఆర్.. కథానాయకుడిగా శింబు



వెట్రిమారన్ దర్శకత్వంలో వి క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ తమిళ నిర్మాత కలైపులి ఎస్ థాను ఓ సినిమా నిర్మిస్తున్నారు. రాక్ స్టార్‌అనిరుధ్ రవిచందర్‌సంగీతం అందిస్తు న్నారు. ఈచిత్రానికి తమిళంలో 'అరసన్', తెలుగులో సామ్రాజ్యం టైటిల్ ఖరారు చేశారు. 'మ్యాన్ ఆఫ్ మాసెస్' ఎన్టీఆర్ చేతుల మీదుగా సోషల్ మీడియాలో తెలుగు ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. చిత్ర బృందానికిబెస్ట్ విషెష్ అందించారు. శింబు బెస్ట్ ఇంకా తెరపైకి రావాల్సి ఉందని, వెట్రిమారన్ కంటే వెండితెరపై అతడిని ఇంకెవరు బాగా చూపిస్తారని" ఎన్టీఆర్ పేర్కొన్నారు. ప్రోమో లేదా టీజం‌రెండుమూడునిమిషాల నిడివిలో ఉంటాయి. అందుకు భిన్నంగా ఐదున్నర నిమిషాల వీడియో విడుదల చేసింది 'సామ్రాజ్యం' చిత్ర బృందం.సామ్రాజ్యం ప్రోమో ప్రారంభంలో విజువల్స్ ప్రారంభం కావడానికి ముందు వచ్చే అనిరుధ్ నేపథ్య సంగీతం ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. కోర్టు బయట తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్‌కు ఓ వ్యక్తి కథ చెబుతున్న దృశ్యంతో ప్రోమో ప్రారంభమైంది. సార్... నేను చెప్పబోయే మ్యాటర్ మొత్తం రియాలిటీ. నరికినోళ్లు, చచ్చినోళ్ళు, స్థలం,పేరు, టైం, ఊరు... మొత్తం రియాలిటీనే. కానీ మీరు అలా చూపించకండి. ఈ సినిమాలో వచ్చేదంతా ఉట్టి భూటకం అని కార్డు వేస్తారు కదా! అలా వేయండి అని శింబు చెబుతుంటారు. ఆ పాత్రలో ఎన్టీఆర్ అయితే అదరగొడతారని చెబుతారు.ఆ తర్వాత కోర్టులో వాయిదాకు సమయం కావడంతో వెళతారు. ముగ్గురు మనుషుల్ని అత్యంత కిరాతకంగా నరికి చంపిన కేసులో ఆయన ముద్దాయి. అయితే తాను ఎవరినీ చంపలేదని, తనపై అన్యాయంగా కేసు బనాయించారని న్యాయమూర్తి ముందు ఆవేదన వ్యక్తం చేస్తారు శింబు. ప్రోమోలో రెండు భిన్నమైన గెటప్పుల్లో ఆయన కనిపించారు. కోర్టు సన్నివేశాల్లో కాస్త నెరిసిన గడ్డంతో, ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాల్లో యువకుడిగా ఉన్నారు. ఆ కేసు ఏమిటి? అనేది సినిమాలో చూడాలి. ధనుష్ హీరోగా వెట్రిమారన్ దర్శకత్వం వహించిన 'వడచెన్నై' విమర్శకులతో పాటు ప్రేక్షకుల మన్ననలు అందుకుంది. 'వడ చెన్నై' ప్రపంచంలో ఎవరికీ చెప్పని కథ అంటూ ప్రోమో చివర్లో వేశారు. సురేష్ ప్రొడక్షన్స్ సంస్థతో కలిసి తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.వి క్రియేషన్స్ అధినేత కలైపులి ఎస్ థాను. ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకరణ పూర్తి అయ్యింది. త్వరలో రెండో షెడ్యూల్ స్టార్ట్ చేయనున్నారు.'

## మిస్టికల్ థ్రిల్లర్'శంబాల'థియేట్రికల్‌రిలీజ్ డేట్‌అనౌన్స్‌మెంట్..

యంగ్ అండ్ వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటించిన సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'శంబాల': ఎ మిస్టికల్ వరల్డ్. ఇప్పటికే 'శంబాల' మీద ఉన్న అంచనాల గురించి అందరికీ తెలిసిందే. పోస్టర్లు, గ్లింప్స్, మేకింగ్ వీడియో, టీజర్‌తో సహా ఇప్పటివరకు విడుదలైన కంటెంట్‌తో'శంబాల్లపై ట్రేడ్ సర్కిళ్లలో భారీ డిమాండ్ నెలకొంది. ఆడియెన్స్‌లోనూ ఈ చిత్రంపై మంచి పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్‌తో సినిమా విడుదల తేదీని కూడా ప్రకటించారు. ఈ మూవీ డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా తెరపైకి రానుంది. క్రిస్మస్ సెలవుల్లో బాక్సాఫీస్ రేసులో ప్రధాన పోటీదారులలో ఒకటిగా'శంబాల్ల నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో ఆది కనిపించిన తీరు,



పోస్టర్‌లో కనిపించిన ఓ కుక్క, వెనకాల పొగతో ఏర్పడిన ఓ ఆకారం ఇవన్నీ చూస్తుంటే మూవీపై మరింత క్యూరియాసిటీ పెరిగేలా ఉంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై ఆకాశన్నంటే హైప్ క్రియేట్ అయింది. ఈ అంచనాలు శంబాల మార్కెట్ విలువను మరింతగా పెంచేస్తోంది. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. రాజశేఖర్ అన్న భీమోజు, మహీధర్ రెడ్డి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్, రాజీలేని నిర్మాణంతో సినిమాను ఎంతో క్వాలిటీతో రూపొందిస్తు న్నారు. విజువల్ వండర్‌గా ఈ మూవీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తు న్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి.

## 'కరావళి'తో ఆకట్టుకున్న దర్శకుడు



ఒకప్పుడు నవలల్ని సినిమాగా తెరపైకి తీసుకు వస్తుండేవారు. కానీఇప్పుడు వాటి సంఖ్య తగ్గిపోయింది. కానీ ప్రముఖ రచయిత పూర్ణచంద్ర తేజస్వి ప్రసిద్ధ నవల జుగారి క్రాస్‌ను సినిమాగా రూపొందిస్తున్నారు.' కరావళి' తోఅందరినీ ఆకటు కోనున్న దర్శకుడు గురుదత్త గనిగ ఈ ప్రాజెక్ట్‌ను టేకప్ చేశారు. 'కరావళి' టైటిల్, టీజర్ అందరిలోనూ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందేకరావళిలో రాజ్ బి. శెట్టి ప్రముఖ పాత్రను పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీ విడుదలకు ముందు గురుదత్త గనికి, రాజ్ బి.శెట్టి కాంబోలో మరో చిత్రం ప్రారంభమైంది.ఇక జుగారి క్రాస్‌కు సంబంధించిన ప్రకటన కోసం రిలీజ్ చేసిన టైటిల్ ప్రోమో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అద్భుతమైన విజువల్స్, గూస్ బంప్స్ తెప్పించే బీజీఎంతో టైటిల్ ప్రోమో దుమ్ములేపేసింది. ఇక ఇందులో చూపించిన పుర్రెలు, పారే రక్తం, మారణాయుధాలు చూస్తుంటే భారీ యాక్షన్ చిత్రంగా రానున్నట్టు కనిపిస్తోంది. రాజ్ బి. శెట్ తన పాత్రల ఎంపిక విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటున్నారో అందరికీ తెలిసిందే. ఎల్లప్పుడూ ప్రత్యేకమైన, అసాధారణమైన పాత్రలను చేస్తూ విజయాన్ని అందుకుంటున్నారు. చివరగా 'సు ఫ్రమ్ సో'లో గురూజీగా ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక త్వరలోనే 'కరావళి'లో మరో అద్భుతమైన పాత్రతో మెప్పించబోతోన్నారు. ఈ మూవీ విడుదల కాకముందే ఈ దర్శకుడు, రాజ్ బి. శెట్టి కలిసి ఇప్పుడు 'జుగారి క్రాస్' అనే శక్తివంతమైన ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు.రాజ్ బి.శెట్టి, గురుదత్త గనిగ మధ్య ఇలానే మున్ముందు మరిన్ని చిత్రాలు వస్తాయని, వారిద్దరి మధ్య సహకారం ఇలానే కొనసాగుతుందని టీం చెబుతోంది. టైటిల్ ప్రోమో ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది. 'కరావళి' చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం గురుదత్త ఇప్పుడు 'జుగారి క్రాస్' కోసం సిద్ధమవుతూనే 'కరావళి' పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లోనూ బిజీగా ఉన్నారు. దర్శకత్వంతో పాటు గురుదత్త గనిగ గురుదత్త గనిగ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## 'రామ్‌గోపాల్ వర్మపై రాజమండ్రిలో కేసు నమోదు



రాజమండ్రి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు హిందూ దేవుళ్ళ, ఆర్మీని కించపరిచారని ఆరోపణఆర్జీవీతో పాటు ఇంటర్వ్యూ చేసిన యాంకర్‌పైనా కేసు న్యాయవాది మేడా శ్రీనివాస్ ఫిర్యాదుతో చర్యలు విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఫిర్యాదులో ఆరోపణవివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచే ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు గాను ఆయనతో పాటు సదరు కార్యక్రమ యాంకర్‌పై కూడా రాజమండ్రిలో కేసు నమోదైంది. హిందూ ఇతిహాసాలు, దేవతలు, భారత సైన్యంతో పాటు ఆంధ్రులను కించపరిచేలా వర్మ మాట్లాడారని ఆరోపిస్తూ ఈ ఫిర్యాదు దాఖలైంది. వివరాల్లోకి వెళితే, రాజమండ్రికి చెందిన న్యాయవాది, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్.. రాజమండ్రి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా యాంకర్ కూడా ఉద్దేశపూర్వకంగానే వర్మను వివాదాస్పద ప్రశ్నలు అడిగి ప్రోత్సహించారని ఆరోపించారు. వర్మ చేస్తున్న ఇలాంటి పనుల వెనుక విదేశీ టెర్రరిస్టుల హస్తం ఉండవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు.




## దీపావళికి ఓటీటీకి వచ్చిన..40 సినిమాలు,సిరీస్‌లు

దీపావళి పండుగ సందర్భంగా టాలీవుడ్ లో సినీ సందడి మొదలైంది. ఈసారి ఫెస్టివల్ సీజన్ ని క్యాష్ చేసుకోడానికి 4 సినిమాలు వచ్చాయి. 'మిత్ర మండలి', 'తెలుసు కదా', 'డ్యూడ్', 'రేర్యాంప్' వంటి చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేశాయి. ఓవైపు థియేటర్లలో కొత్త సినిమాలు నడుస్తుంటే, మరోవైపు ఓటీటీలో సరికొత్త కంటెంట్ స్ట్రీమింగ్ కు రెడీ అయింది. ఈ వీకెండ్‌లో బ్లాక్ బస్టర్ సినిమాలు, ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీసులు ఓటీటీ ప్రియులను అలరించడానికి సిద్ధంగా ఉన్నాయి. బెల్లంకొండ కిష్కింధపురి..బెల్లకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా'కిష్కింధపుర్తి. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. సెప్టెంబర్ 12న థియేటర్లలో రిలీజైన ఈ హారర్ థ్రిల్లర్ బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు ఓటీటీలో అలరించడానికి వచ్చేసింది. ప్రస్తుతం జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. మంచు వారి దక్ష.. మంచు లక్ష్మీ ప్రసన్న ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'దక్ష'. ఇందులో మంచు మోహన్ బాబు కీలక పాత్ర పోషించారు. వంశీ కృష్ణ మల్లా దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. ఇటీవలే థియేటర్‌లోకి వచ్చిన ఈ మూవీ పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి వచ్చింది. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. దగ్గుబాటి వారి ఆనందలహరి. సురేష్ ప్రొడక్షన్స్ మినీ సమర్పణలో రూపొందిన రొమాంటిక్ కామెడీ సిరీస్'ఆనందలహరి. ఇందులో అభిషేక్ బొడ్డేపల్లి, భ్రమరాంబికా టుటిక ప్రధాన పాత్రల్లో నటించారు. సాయి వనపల్లి దర్శకత్వం వహించగా, ప్రవీణ్ ధర్మపురి నిర్మించారు. దీపావళి కానుకగా తెలుగు ఓటీటీ ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

# ఆరు పదుల వయసులో..



ఆరు పదుల వయసు..అయినా క్రీడలపై తగ్గని మక్కువ. వివిధ స్థాయిల్లో 300కి పైగా పతకాలు! తాజాగా భూటాన్‌లో సౌత్ ఏషియన్ ఫెడరేషన్ ఫర్ ఆల్ స్పోర్ట్స్ (ఎస్ఎఫ్ఎస్) నిర్వహించిన పోటీల్లో రెండు స్వర్ణాలు, ఒక రాష్ట్రం! ఇదీ విశాఖకు చెందిన బొడ్డు విజయలక్ష్మి స్ఫూర్తిగా! ఎంకామ్ పూర్తి చేసి... ఈపీడీసీఎల్(తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ) లో జూనియర్ అసిస్టెంట్‌గా చేరాను. 2021లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పదవీ విరమణ చేశా. ఈపీడీసీఎల్ సర్కిల్ నిర్వహి స్తున్న ఓపెన్ టోర్నమెంట్స్‌లో పాల్గొని లాంగ్జంప్, రన్నింగ్, టెన్నికాయిట్, షటిల్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్‌లో బహుమతులు గెలిచాను. ఇవన్నీ ఎలా సాధ్యమంటే... మావారు యమునాచార్యులు ప్రైవేటు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు. ఆయన తోడ్పాటుతో వివి క్రీడల్ని నేర్చుకునే దాన్ని. ఆయనా పోటీలకు వెళ్తారు. అబ్బాయి శ్రీహర్ష నేషనల్ బాక్సర్. ముగ్గురం ఉదయాన్నే మైదానాలకు వెళ్లి ప్రాక్టీసు చేస్తాం. ఇల్లంతా మేం గెల్చుకున్న బహుమతులతో నిండి పోయింది. ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయుల్లో 300కి పైగా బహుమతులు అందుకున్నారు. 2024లో ఉడుపిలో నిర్వహించిన సౌత్ ఇండియా మాస్టర్ అథ్లెటిక్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో 100మీ. పరుగులో మూడోస్థానంలో నిలిచా. గత సెప్టెంబర్‌లో ఎస్బీకేఎఫ్ గేమ్స్‌ను నేపాల్ పోఖ్రాలో నిర్వహించగా 60, 100 మీటర్ల పరుగులో స్వర్ణాలు, పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణం, డిస్కస్ త్రోలో రజతం సాధించాను. విశాఖలో నిర్వహించిన వెటరన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లోనూ లాంగ్‌జంప్, డిస్కస్‌త్రోల్లో స్వర్ణాలు సాధించాను. ఏపి ప్రభుత్వం ఈ ఏడాది నిర్వహించిన డెడ్‌లిఫ్ట్ ఛాంపియన్‌షిప్‌లోనూ రెండు బంగారు పతకాలొచ్చాయి. ఈనెల 8-11 మధ్య భూటాన్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో 100మీ. పరుగులో స్వర్ణం. 200మీ పరుగులో రజతంతోపాటు డిస్కస్ త్రోలో స్వర్ణం సాధించా.

**ఆ నిర్లక్ష్యం చేయొద్దు..**

మగవాళ్లు ఉదయాన్నే వాకింగ్‌కు వెళ్తారు కానీ, వెంట భార్యను తీసుకెళ్లారు. ఇది ఆమె ఆరోగ్యాన్ని నిరక్ష్యం చేసినట్లే టీషర్టు, షూ వేసుకుంటే ఎవరేం అనుకుంటారోననే బిడియం ఇంకా కొంతమంది మహిళల్లో ఉంది. ఆరోగ్యంకంటే ఇతరుల మాటలు ఎక్కువ కాదు. మీకు అనువైన చుడీదార్లు, చీరల్లోనే ముందు వాకింగ్‌కు వెళ్లండి సెల్‌ఫోన్‌లు, టీవీలకు అతుక్కుపోవడం వల్ల... అనారోగ్య సమస్యలు చుట్టుముడు తున్నాయి. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తే ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం రాదు. రోజూ ఉదయం క్రమం తప్పకుండా ప్రాక్టీసుకు వెళ్తా. పోటీలు ఉంటే సాయంత్రం అదనపు సమయం కేటాయిస్తా! అదే నా విజయ రహస్యం! కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలోనూ ముందుంటా. □

# కైవల్యమిచ్చే కార్తీక మాసం



**శివకేశవులిరువురికీ ప్రీతికరమ్మైన సేవలనందించి, అనుగ్రహం పొందడానికి అనుకూలమైన మాసం కార్తిక మాసం. మాసం పూర్తిగా భగవద్ కైంకర్యానికే ప్రాధాన్యమిచ్చే సంప్రదాయం అనుసరించే పరంపరభారతీయులది. కేవలం జలం మాత్రమైనా అభిషేకించి శివపార్వతుల నుండి వరాలను సులభంగా పొందవచ్చని, అభిషేకప్రియునికి మాసవ్రతం ఆచరిస్తారు. అయితే కేశవుని కూడా ఈ కార్తికంలో ఆరాధిస్తే అనంతపుణ్యఫలం అంటారు.**

కార్తీకమాసానికి సమానమైన మాసమేదీ లేదు, సత్య యుగంతో సమానమైన యుగమేదీ లేదు, వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు, గంగానది వంటి పవిత్రమైన నది మరొకటి లేదు. చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో, ఆనక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుంది. కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసమని పేరు. ప్రతిఏటా దీపావళి వెళ్లిన మర్నాటి నుంచి కార్తీక మాసం ప్రారంభం అవుతుంది. వెన్నెల శోభలతో అలరారే శరత్ ఋతువులో వచ్చే రెండవ నెల కార్తీకమాసము. పూర్వం నైమిశారణ్య ఆశ్రమములో శౌనకాది మహామునులకు సూతమహాముని కార్తీకమాస వ్రతము వైభవమును వివరించినట్లు మనకు పురాణాల ద్వారా తెలుస్తోంది. కార్తీకమాసము మానవులకు ఇహమును ఈతిబాధలు తొలగించి పరమును మోక్షము కలిగించునని తెలియచేస్తాడు.

ఈ మాసంలో శుద్ధ విదియ నాడు సోదరి చేతివంట భగనీ హస్తభోజనము చేసి యధాశక్తి వారికి కానుకలు సమర్పించుటంతో పాటు, సమీప వనంలో బంధువులు, స్నేహితులతో కలిసి ఉసిరిచెట్టును పూజించి, సాత్విక ఆహారంతో వనభోజనాలు చేస్తూ వుండటం మంచిది. అందువల్ల మన జీవన గమనంలో మంచి ఆహ్లాదంతో పాటు అన్నదాన ఫలితం, సమాజములో సఖ్యత సమకూరుతుంది. శ్రీ మహావిష్ణువు పాలకడలిలో ఆదిశేషుని పాన్పుపైన ఆషాఢ శుద్ధ ఏకాదశినాడు తన యోగ నిద్రను ప్రారంభించి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశినాడు కనులు తెరచి యోగ నిద్ర నుండి మేల్కొనటం జరుగుతుంది. అందుకే కార్తీక శుద్ధ ఏకాదశిని ఉత్థాన ఏకాదశి అని వ్యవహరిస్తారు. ఈ రోజు ఎంతో పవిత్రమైనది.

ఈ రోజున విష్ణువునకు ప్రీతికరమైన విష్ణుసహస్రనామ పారాయణము, గోవింద నామ సంకీర్తన చేయాలి. ఈ మాస శుద్ధ ద్వాదశి ద్వాదశినాడు శ్రీ మహాలక్ష్మీ సమేతుడైన శ్రీ మహావిష్ణువు తులసీ ధాత్రివనంలో ఉంటాడని చెప్తారు. ఈ ద్వాదశిని క్షీ రాబ్ధి ద్వాదశి అంటారు అంటే, పూర్వం కృతయుగంలో దేవదానవులు పాలసముద్ర మధనం చేసిన రోజు. కనుక దీనికి క్షీరాబ్ధి ద్వాదశి అను పేరు వచ్చింది. పాల సముద్రాన్ని చిలికారు కనుక చిల్కు ద్వాదశి అని కూడా అంటారు. విష్ణువు దామోదర నామంతో పిలవబడతాడు. తులసి చెంత హరిపూజ పుణ్యప్రదం. నిత్యము క్షీ రసముద్రములో శయనించే శ్రీమహావిష్ణువు ఈ రోజు దేవతలతో కలసి బృందావనమునకు వస్తారు. ఈ రోజు విష్ణువును పూజించినవారి మహాపాతకములన్నియు నశించి పోతాయి. బృందావన సన్నిదియందు దీపదాన విశేషము చెప్పనలవి కానిది. ఈ మాసములో మధ్యర్కొజెన పౌర్ణమి అత్యంత శుభప్రద మైనది. కార్తీక పూర్ణిమ నాడు శంకరుడు త్రిపురాసురుణ్ణి వధించిన రోజు. అందువలన ఈరోజును త్రిపుర పూర్ణిమ అనికూడా పిలుస్తారు. కార్తీకమాసం నెలరోజులు చేసే పూజలన్నింటి కంటే కార్తీకపౌర్ణమి నాడు చేసే పూజకు ఫలితము అధికముగా వుంటుంది. కార్తీక పౌర్ణమి నాడు చేసే పౌర్ణమి అరుదైన పర్వదినంగా "ఎర్కొన"వచ్చును. ఈరోజు శివాలయంలో ఈశ్వరునికి నవరసాలతో, పంచామృతాలతో మహన్యాస పూర్వక రుద్రాభిషే కాలు, ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. తదనంతరం లక్షపత్రి పూజు, లక్ష కుంకుమార్చలను నిర్వహిస్తారు. ధాత్రీపూజను కూడా చేస్తారు. తులసి మొక్కకి, ఉసిరి చెట్టుకి వివాహం చేసినట్లయితే లక్ష్మీనారాయణుల ఆశీర్వచనం లభిస్తుంది. ఉసిరి చెట్టు లభ్యం కాకపోతే కనీసం ఉసిరి కొమ్మ్కనెనా తులసి కోటలో వుంచి పూజిస్తే మంచిది. కార్తీక శుద్ధ పౌర్ణమి సాయంత్రము సంధ్యా సమయంలో శివాలయంలో జ్వాలాతోరణం నిర్వహిస్తారు. ఎండు గడ్డితో తాడును తయారుచేసి ఆలయం ముంగిట తోరణంగా అమర్చి దానిని ఆవునేతి దీపంతో వెలిగి స్తారు. పార్వతీపరమేశ్వరులను పల్లకీలోనుంచి ఈ తోరణం నుండి మూడుసార్లు ఊరేగిస్తారు. ఆ పల్లకీని అనుసరించి భక్తులందరూ ముక్తకంఠంతో శివనామ జపం చేస్తూ ప్రదక్షి ణలు చేస్తారు. అనేక జన్మలనుండి



చేసిన పాపాలన్నీ పటాపంచలయి, ఆనందము కలుగుతుందని శాస్త్రవచనం. ఈ పౌర్ణమి రోజు అరుణాచల క్షేత్రములో అఖండ జ్యోతి వెలిగిస్తారు. ప్రాముఖ్యత గలిగిన ఈ జ్యోతి దర్శనానికి అనేక రాష్ట్రాలనుండి భక్తులు వస్తారు. ఈ మాసవారాలలో సోమవారానికి ప్రత్యేకత ఉంది. సోమవారానికి చంద్రుడు అధిపతి. దేవతలలో ప్రథముడైన అగ్ని నక్షత్రాలలో మొదటిదైన కృత్తికను అధిపతిగా ఉండటం, చంద్రుడు పూర్ణుడై ఈ నక్షత్రం మీద ఉండటం వల్ల మాసంలోని సోమవారాలకు విశిష్టత కలిగింది. చంద్రుని వారమైన ఈ సోమవారం శివునికి ఎంతో ప్రీతికరమైనది. శైవభక్తులు ఈ మాసంలో ముఖ్యంగా సోమవారాలలో భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో శివుణ్ణి ఆరాధిస్తారు. ఈ సోమవార వ్రతవిధి ఆరు రకాలుగు ఉంటుంది. అవి - ఉపవాసము, ఏకభుక్తము, నక్తము, అయాచితము, స్నానము, తిలదానము. శివకేశవులకు ప్రీతికరమైన మాసం కాబట్టి ఈ మాసంలో చేసే పూజలు వారిరువురి అనుగ్రహం కలిగిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. ఈ మాసంలో శివార్చన చేసినవారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివాలయములో ప్రార్థన, లింగార్చన, బిల్వార్చన వంటి పుణ్య కార్యములు ఆచరించుట ఈ మాసంలో విశేష ఫలాన్ని ప్రసాదిస్తాయి. ఏక భుక్తము లేక కొన్ని విశేష దినములలో ఉపవాసములు, నిత్యము తులసి దగ్గర దీప ప్రజ్వలన, యధాశక్తి దాన ధర్మములు, దీప దానము మున్నగునవి అత్యంత శుభప్రదములు. ఈ మాసం వివిధ వ్రతాలకు శుభప్రదమైంది. ఈ నెల రోజులు హరిహరులకు విశేషార్చనలు చేస్తూ 'కార్తీకనత్తాళ్' అనుసరించి తరిస్తారు. "హరిః ఓం నమస్తే అస్తు భగవన్విశ్వేశ్వరాయ మహాదేవాయ త్ర్యంబకాయ త్రిపురాంతకాయ త్రికాలాగ్నికాలాయ కాలాగ్ని రుద్రాయ నీలకంఠాయ మృత్యుంజయాయ సర్వేశ్వరాయ సదాశివాయ శ్రీమన్మహాదేవాయ నమః అనే రుద్ర నమకం మంత్రభాగం ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. శివాలయములు, జ్యోతిర్లింగ క్షేత్రములు భక్తులతో నిండిపోతాయి. కార్తీక పురాణ పఠనము ఎంతో ప్రసిద్ధి చెందినది. రోజుకొక్క అధ్యాయము పఠించి, దానిలోని ఆంతర్యమును గ్రహించి, ఆచరించినవారి జన్మ ధన్యతచెందుతుంది. ఈ పురాణ పఠనములో మనకు ఎన్నో విలువైన విషయాలు తెలుస్తాయి. దీపదాన మహాత్యము, దీపప్రజ్వల విధివిధానములు, వనభోజన ప్రాశస్త్యము, అర్చన విధివిధానములు, ఎందరో భక్తుల జీవిత గాథలు, నదీస్నాన విశేషములు మున్నగునవి మానవులకు మార్గనిర్దేశము చేస్తాయి.అత్యంత ఫలప్రదమైన ఈ కార్తీక మాసమును భక్తి శ్రద్ధలతో ఆచరించి మన సంప్రదాయ విధివిధానాలను ముందు తరాలకు పదిలపరచి లోకక్షేమానికి కృషిచేద్దాం. మన హిందూ పండుగలలో, ఉత్సవాలలో ఆధ్యాత్మిక తత్వంతో పాటు లోక కల్యాణము, ప్రకృతి పరిరక్షణ వంటి విజ్ఞాన విషయాలు కూడా దాగివుంటాయి. సర్వేజనా: సుఖినోభవన్తు.

**- డా. దేవులపల్లి పద్మజ**

# బుజ్జాయి భద్రం మరి !



**పసిపిల్లలు పాకడం మొదలు పెట్టగానే... ఉప్పొంగిపోతాం. బుడిబుడి అడుగులు వేస్తుంటే చూసి మురిసిపోతాం. కానీ, వాళ్లను కనిపెట్టుకోవడంలోనూ, ఇంటిని జాగ్రత్తగా ఉంచుకోవడంలోనూ కాస్త ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాలు పొంచి ఉంటాయి. అలాకాకుండా ప్రతి ఇంటినీ బేబీ ప్రూఫ్ చేసుకోవాల్సిందే. అదెలాగంటే...**

♦ ముఖ్యంగా పిల్లలకు అందే ఎత్తులో ఉండే ప్రతి స్విచ్బోర్డుకీ కవర్ వేసేయాల్సిందే. తీగలు, వైర్లు, ఛార్జర్లు, స్టాండింగ్ ల్యాంపులు, హీటర్ల స్థానాలు వారికి అందుబాటులో ఉంచకండి.

♦ .టేబుల్, కుర్చీల మూలలు కాస్త మొనదేలి ఉంటాయి. అవి ఏమాత్రం గుచ్చుకున్నా ఏడుస్తారు. వీటికి కార్నర్ గార్డ్స్ అమర్చండి. అలానే బరువైన వస్తువులు, అలంకార వస్తువులు పై భాగంలో పెట్టకండి. అవి కిందపడితే ప్రమాదం. అల్మారాలు, డ్రాయర్లకు లాక్స్ వేయడం మరవొద్దు.

♦ పిల్లలు పాకుతున్నప్పుడైనా, తప్పటడుగులు వేస్తున్నప్పుడైనా తరచూ దెబ్బలు తగిలించుకుంటూ ఉంటారు. వారెక్కువగా ఆడే గదిలో ఫోమ్ మ్యాట్లను వేస్తే సరి. నేలపై పడిన గాయాలు కావు.

♦. ఇక, వంట గదిలో ఉన్న అమ్మదగ్గరకు వెళ్లామని ప్రయత్నం చేయని పిల్లలు ఉండరు. ఇలాంటివారికి సిలిండర్, కత్తులు, గాజువస్తువులు, మసాలా సీసాలు అందకుండా పై అరలో పెట్టండి. స్టవ్‌పై వంట పాత్రల హ్యాండిల్స్ కూడా వెనకకు తిప్పి పెట్టడం మేలు.


♦.బాత్రూంలో తడి లేకుండా చూసుకోండి. టాయ్లెట్ సీట్లు సేఫ్టీలాక్స్ పెట్టాలి. బకెట్లు, టబ్‌లలో నీళ్లు ఉంచొద్దు. సబ్బులు, ఫినైల్ వంటివి పిల్లలు సులువుగా తీయగలిగే చోట ఉంచరాదు.

6. మెట్లకు సేఫ్టీగేట్స్ ఏర్పాటు చేయడంతో పాటు తలుపులు అకస్మాత్తుగా మూసుకుపోకుండా డోర్‌స్టాపర్స్ బిగించాలి. కిటికీలకు గ్రిల్స్ పెట్టండి. □

# వెండి నగ కొంటున్నారా?

**బంగారం ఎటూ కొనలేం. కనీసం వెండి నగలైనా కొందాం అనుకునే అమ్మాయిల సంఖ్య పెరుగుతోంది. దొంగల భయానికీ చాలామందికాలేజీలకి ఆఫీసులకీ వెళ్లేవాళ్లు సింపుల్‌గా ఉంటే వెండి నగల్ని ఇష్టపడుతున్నారు. అయితే బంగారానికైతే హాల్ మార్కింగ్ ఉంటుంది. ఆభరణాలకి వాడే 22 క్యారట్ల బంగారాన్ని 91.6 అని విక్రయిస్తారు. మరి వెండి నగలెలా కొనాలి. అది స్వచ్ఛమైనదా కాదా, మార్చుకోవడానికి వీలుంటుందా..?**

ప్రముఖ జ్యువెలరీ షాపులన్నీ బంగారంతోపాటే సంప్రదాయం, ఆధునిక డిజైన్లలో వెండి నగల్ని



ప్రవేశపెట్టాయి. అచ్చంగా వెండి నాగల్ని అమ్మేవీ ఉన్నాయి. ఒకప్పుడు బంగారం కొన లేని వాళ్లు వన్డిమ్మి వెళ్లేవారు. కానీ ఆ కొనేదేదో వెండితోకొను క్కుంటే ఎప్పటికీ ఉంటుంది కదా అనుకుంటోంది తరం. పైగా మున్ముందు వెండి కూడా సామాన్యులకు అందుబాటులో ఉండదు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే ఈమధ్య వెండి నాగ చిన్నాపెద్దా అందర్నీ ఆకట్టుకుంటోంది.

♦ బంగారం మాదిరిగానే వెండికి బీఐఎస్ 92.5 శాతం హాల్మార్కింగ్ ఉంటుంది. వీటినే స్టెర్లింగ్ సిల్వర్ ఆభరణాలుగా విక్రయిస్తారు.

♦ బంగారంలో 22, 18, 16, 14... క్యారట్లు ఉన్నట్లే వెండి స్వచ్ఛతకు సంబంధించి 80, 83.5, 92.5, 95.8, 99, 99.9 ఉన్నాయి. అయితే 92.5తోనే ఆభరణాలను ఎక్కువగా తయారు చేస్తున్నారు. కాబట్టి హాల్‌మార్కింగ్ లేదా క్రెడిబిలిటీ ఉండి,

♦ సర్టిఫికెట్ ఇచ్చే ఉత్పత్తులనే కొనుగోలు చేయండి. మళ్లీ మార్చుకోవచ్చు. స్టెర్లింగ్ సిల్వర్తో చేసే ఆక్సిడైజ్డ్ నగల్లో నల్లని పూత ఏర్పడేందుకు సల్ఫర్తో చర్య జరుపుతారు. అయితే మార్కెట్లో దొరికే ఆక్సిడైజ్డ్ నగలన్నీ స్వచ్ఛమైనవని చెప్పలేం. ఇత్తడిమీద వెండి పూత పూసో లేదా విభిన్న లోహాల సమ్మేళనంతోనే చేసేవీ ఉంటాయి. కాబట్టి కొనేటప్పుడు జాగ్ర!


♦ వెండి గాల్లోని ఆక్సిజన్‌తో చర్య పొందడంతో త్వరగా నల్లబడుతుంది. దాన్నిబట్టి అది నకిలీ అనుకోవద్దు. వెండి మెరుపును కాపాడుకోవాలంటే తరచూ నిమ్మ టూత్పేస్ట్ లేదా శుభ్రం చేస్తుండాలి.

♦ వెండికి యాంటీ బ్యాక్టీరియల్ గుణం ఉంటుంది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. అలర్జీలు ఉండవు అందుకే పూర్వం వెండిని ఎక్కువగా ధరించేవారు. మధ్యలో తగ్గినా ఇప్పుడు అచ్చంబంగారంలో మాదిరే అన్ని రకాల రాళ్లనీ పొదిగి చేస్తున్నారు. దాంతో ఒక్కసారి పట్టీలు, మెట్టెలతోనే సవ్వడి చేసిన వెండి ఇప్పుడు మరెంతో అందంగా మెరుస్తోంది. □

# దీపావళి పండివంటలు

**మన పండుగలన్నీ ఆహ్లాదాన్ని పంచేవే. ముఖ్యంగా దీపావళి మరీ మరీ ప్రత్యేకమైంది. ఆకాశంలో చుక్కలు.నేల మీద రాలినట్లు.. దీపాలు వెలుగులు చిందిస్తుంటే.. అంతులేని ఆనందానికి సంకేతంగా టపాసుల మోత హోరెత్తిస్తుంది. ఆ సందడికి ఈ వంటల ఘుమాయింపులు తోడైతే.. ఇక చెప్పేదేముంది.. సంతోషాల వెల్లువే !**

## పైనాపిల్ రైస్



**కావలసినవి:** బియ్యం 4 కప్పులు, సోయా సాస్ 3 టేబుల్ స్పూన్లు, జీలకర్ర, ధనియాలు, పసుపు, మిరియాల పొడి చెంచా చొప్పున, శొంఠి పొడి అర చెంచా, లవంగాలు 6, యాలకులు 2, దాల్చిన చెక్క 2 ముక్క, బిర్యానీ ఆకులు 2, పచ్చిమిర్చి 4, పచ్చి బఠాణీలు కప్పు బీన్స్, టొమాటో, క్యారెట్, బంగాళదుంప ముక్కలు అర కప్పు చొప్పువా అనాస ముక్కలు ఒకటిన్నర కప్పు, జీడిపప్పు అర కప్పు, నిమ్మరసం చెంచా, పుదీన, కొత్తి తరుగు చారెడు చొప్పున, అల్లం అంగుళం సైజు ముక్క, నెయ్యి 3 చెంచాలు, ఉప్పు తగినం

**తయారీ:** కూరగాయలు కడిగి ముక్కలుగా కోసుకోవాలి. కుక్కర్లో నెయ్యి వేసి.. యాలకులు, లవంగాలు, జీలకర్ర, ధనియాలు, పసుపు, మిరియాల పొడి, శొంఠి పొడి, అల్లం మిర్చి ముద్ద, బిర్యానీ ఆకులు, జీడి పప్పు, పుదీనా, బఠాణీలు, కూరగాయల ముక్కలు, అనాస ముక్కలు.. ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. 8 కప్పుల నీళ్లు, కడిగిన బియ్యం, ఉప్పు వేసి మూత పెట్టా మూడు విజిల్స్ వచ్చిన తర్వాత దించేసి.. నిమ్మరసం, కొత్తిమీర తరుగు వేస్తే సరిపోతుంది.

## చమ్ చమ్ మీఠా



**కావలసినవి:** చిక్కటి పాలు5 కప్పులు, చమ్ చమ్ మీఠావి ఎల్క్ పౌడర్ అర కప్పు, కొబ్బరి తురుము అర కప్పు, మైదా పిండి పావు కప్పు, పంచదార ఒకటిన్నర కప్పు, నెయ్యి, కుంకుమపువ్వు పాలు, నిమ్మరసం 2 చెంచాలు చొప్పున, పంచదార పొడి టేబుల్ స్పూన్, టూటీ ఫ్రూటీ పావు కప్పు, యాలకుల పొడి అర చెంచా

**తయారీ:** అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పాలను మరిగించి నిమ్మరసం వేయాలి. విరిగిన పాలను పల్చని వస్త్రంతో వడకట్టాలి. నీళ్లు తీసేసి పక్కనుంచాలి. అరగంట తర్వాత అందులో మైదా పిండి వేసి బాగా కలపాలి. దాన్ని చిన్న ఉండలుగా తీసుకుని కోలగా వచ్చేట్లు ఒత్తుకోవాలి. మరో పాత్రలో పంచదార పాకం పట్టాలి. అందులో యాలకుల పొడి వేసి.. సన్న సెగ మీద ఉంచాలి. అందులో చమ్ చమ్లు వేసి.. మూత పెట్టి పావుగంట ఉడికించాలి. కడాయిలో నెయ్యి, పావు కప్పు పాలు, పాల పొడి వేసి తిప్పాలి. కొంచెం గట్టిగా అయ్యాక కుంకుమపువ్వు పాలు, పంచదార పొడి వేసి కలియ తిప్పుతూ ముద్దల అయ్యాక దించాలి. చల్లగా అయ్యాక చమ్ చమ్లను ఒక్కొక్కటి తీసుకుని, మధ్యలో కోసినట్లు చేసి అందులో ఈ మిశ్రమాన్ని ఉంచి, సమంగా సర్దాలి.. వాటిని కొబ్బరి తురుములో రోల్ చేసి, టూటీ ఫ్రూటీ పలుకులు అద్దితే సరి.. చక్కటి చమ్ చమ్ మీఠా తయార్.

## నిప్పట్టు



**కావలసినవి:** పల్లీలు, శనగపప్పు అర కప్పు చొప్పున, బియ్యప్పిండి 2 కప్పులు, మైదాపిండి అర కప్పు ఉప్మా రవ్వ పావు కప్పు, వేడి నూనె 3 టేబుల్ స్పూన్లు, కారం, ఉప్పు, జీలకర్ర చెంచా చొప్పున, నువ్వులు 2 చెంచాలు, కరివేపాకు 2 రెబ్బలు, ఇంగువ చిటికెడు, నూనె తగినం

**తయారీ:** ముందుగా పల్లీలు, శనగ పప్పులను వేయించి.. చల్లారాక కచ్చాపచ్చా దంచుకోవాలి. ఆ పొడిని ఒక పెద్ద పాత్రలోకి తీసుకుని.. బియ్యప్పిండి, మైదాపిండి, రవ్వ, కొన్ని నీళ్లు, కారం, నువ్వులు, జీలకర్ర, తుంచిన కరివేపాకు, ఇంగువ, ఉప్పు వేసి బాగా కలపాలి. తర్వాత వేడి నూనె వేసి మళ్లీ కలపాలి. మెత్తగా, చేతికి అంటుకోకుండా తయారైన మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని.. పాలిథిన్ పేపరు మీద ఒత్తుకోవాలి. అన్నీ ఒకే మందంలో, సైజులో ఉండేలా చూడాలి. కాగిన తర్వాత.. నూనె నిప్పట్లను రెండు వైపులా బంగారు రంగు వచ్చేదాకా వేయించాలి.

## రోజ్‌కోకోనట్ బర్ఫీ



**కావలసినవి:** కొబ్బరి తురుము 3 కప్పులు, పంచదార 2 కప్పులు, పాలు అర కప్పు, పాలపొడి అర కప్పు, రోజ్ సిరప్ పావు కప్పు, నెయ్యి 2 చెంచాలు, యాలకుల పొడి అర చెంచా, డ్రైఫ్రూట్స్ పలుకులు చారెడు 3 నవీకరించబడింది

**తయారీ:** కొబ్బరి తురుమును ఒక పాత్రలోకి తీసుకుని పాలు, రోజ్ సిరప్ను వేసి బాగా కలపాలి చివర్లో నెయ్యి, యాలకుల పొడి వేసి మరోసారి కలపాలి. ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లాలి. కొంచెం అదిమినట్లు చేసి, ఫ్రిజ్లో ఉంచాలి. ఓ అరగం తర్వాత ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇలా సులువుగా తయారైపోతుందన్నమాట రోజ్ కోకోనట్ బర్ఫీ.

## సందేశ్



**కావలసినవి:** చిక్కటి పాలు 2 లీటర్లు, పంచదార పొడి అర కప్పు, నిమ్మరసం 2 చెంచాలు, యాలకుల పొడి అర చెంచా, టూటీ ఫ్రూటీ పావు కప్పు, బాదం, పిస్తా పలుకులు చారెడు చొప్పున, ఫుడ్ కలర్ నచ్చిన రంగు

**తయారీ:** ముందుగా పాలను మరిగించి, అందులో నిమ్మరసం వేయాలి. విరిగిన పాలను వడకట్టాలి. కొన్ని చల్లటి నీళ్లు పోసి ఇంకోసారి వడకడితే.. పన్నీర్ మరింత మెత్తగా అవడమే కాకుండా.. నిమ్మ వాసన కూడా పోతుంది. అరగంట తర్వాత ఇంకోసారి కలపాలి. లేదంటే బాల్స్ చేయడం కష్టమవుతుంది. అందులో పంచదార పొడి, యాలకుల పొడి, ఫుడ్ కలర్ వేసి.. కడాయిలో కలియ తిప్పుతూ వేయించి, దించాలి. మిశ్రమం చల్లారాక.. చిన్న ఉండలుగా తీసుకుని... సందేశాలు చేసుకోవాలి. పిండిని పైన కొంచెం టూటీ ఫ్రూటీ, బాదం, పిస్తా పలుకులు అద్దితే సరి.. నోరూరించే సందేశాలు సిద్ధం. □

# మొలకెత్తిన ఆలూ తింటున్నారా?

**బంగాళా దుంపలు తెచ్చి ఎక్కువ రోజులు వదిలేస్తే.. ఒక్కోసారి**

మొలకలు వచ్చేస్తుంటాయి. నిజానికి ఇలాంటి వాటిని తినడం మంచిది కాదంట, ఎందుకో మొలకెత్తిన బంగాళదుంపలో 'సోలనిన్' అనే రసాయన పదార్థం ఉంటుంది. ఎక్కువగా ఆకుపచ్చగా మారిన ఆలూలో కనిపిస్తుంది. ఇది చాలా ప్రమాదకరం. కాబట్టి దెబ్బలు తగిలి ఆకుపచ్చగా మారిన ఆలూని తినకపోవడం మంచిది. కొంతమంది దుంపలను.. చెక్కు పలచగానే ఉంది కదా అని తీయకుండా వండుకు టారు. ముందు చెక్కుతీసి నీళ్లలో ఉప్పు వేసి శుభ్రంగా కడిగాకనే వండాలి. వండిన తర్వాత చేదుగా అనిపించిన ఆలూ తినకపోవడం మంచిది. మొలకెత్తిన ఆలూని అసలు తినకపోవడం ఉత్తమం. ఇవి ఎక్కువగా మొలకలు రాకుండా ఉండాలంటే పొడిగా ఉన్న ప్రదేశంలో నిల్వ చేసుకోవాలి. □

## ఏథెన్స్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో..

# సంధుకు కాంస్యం



**న్యూఢిల్లీ:** ఏథెన్స్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల ట్రాప్‌లోజోరావర్ సింగ్ సంధు కాంస్యం గెలుచుకున్నాడు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లోని మలకాసా షూటింగ్ రేంజ్‌లో శనివారం తొలి జూనియర్ ప్రపంచ ఛాంపియన్, తొలి సీనియర్ ప్రపంచ టైటిల్‌ను సాధించిన ఈ భారత ఆటగాడు 50 షాట్‌ల ఫైనల్‌లో మొదటి 40 లక్ష్యాలలో 31 లక్ష్యాలను చేధించాడు. గత రెండు రోజులుగా జరిగిన మొదటి నాలుగు రౌండ్ల అర్హతలో 100 లక్ష్యాలలో ఒక లక్ష్యాన్ని మాత్రమే కోల్పోయాడు. అతను ఏడవ లక్ష్యాన్ని తప్పిపోయినా మొదటి 22లో 21 సాధించి, 23వ లక్ష్యాన్ని కోల్పోయి ఐదవ, చివరి రౌండ్‌కు 23 పాయింట్లు సాధించాడు. ఐదు రౌండ్లలో మొత్తం 122 (24,25,25,25,23) పాయింట్లు దక్కించుకున్నాడు. జోరావర్ గార్సియా మరియు ఫ్రెంచ్‌కు చెందిన ఆంటోనిన్ డెజర్ట్‌తో త్రీవే షూట్‌ఆఫ్‌లోకి వెళ్లి మొదటగా మిస్ అయ్యాడు. ఆ తర్వాత ఫైనల్‌లో సంధు మొదటగా గోల్ చేయడంలో తప్పిదానికి పాల్పడినా, తన రెండవ లక్ష్యాన్ని చేధించాడు. మొదటి 10లో తొమ్మిది గోల్స్ చేసి ప్రారంభ దశలో ఐదవ స్థానంలో నిలిచాడు. జోసిప్ మొదటి గోల్స్ 12వ గోల్స్‌ను మిస్ చేశాడు, మరియు మూడు రోజుల పాటు గోల్స్ మిస్ కాకుండా ఉన్న ఆంటన్ మొదటి 15 గోల్స్ తర్వాత నాలుగు గోల్స్ చేశాడు. ఈ దశలో వర్షం ప్రారంభం కావడంతో మైదానంలో గోల్స్ మిస్‌అయి జోరావర్ 13 హిట్‌లతో రెండవ స్థానంతో సరిపెట్టాల్సి వచ్చింది. భారత ఆటగాడు తరువాతి 10 హిట్‌లలో వరుసగా మూడు గోల్స్ మిస్ అయ్యాడు, కానీ హింటన్ 25 టార్గెట్‌ల తర్వాత మొదట నిష్క్రమించడంతో అతను బయటపడ్డాడు.






## ఆసిస్‌తో నేడే తొలివన్డే

### రోహిత్, కోహ్లీ ఎంట్రీ.. కొందరు బెంచ్‌కే పరిమితం

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాను ఎదుర్కోవడానికి సిద్ధమైంది. ఈ రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్‌లో తొలిమ్యాచ్ ఈనెల 19న పర్త్‌లో జరగనుంది. దాదాపు 9 నెలల తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్‌అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరు ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. గిల్ కెప్టెన్సీలో తొలి వన్డేకు భారత్ ప్లేయింగ్ ఎలెవన్ దాదాపు ఖరారైంది. తొలి వన్డేలో శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్ చేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. దీంతో యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్‌కు తొలి మ్యాచ్‌లో చోటు దక్కకపోవచ్చు. రోహిత్ తన చివరి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడి, 76 పరుగుల మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. నంబర్ 3 స్థానంలో స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఆడటం పక్కా. కోహ్లీ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత ఇదే. ఆస్ట్రేలియాలోని బౌన్సీ పిచ్‌లపై కోహ్లీ బ్యాట్ పరుగులు చేసే అవకాశం ఉంది. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్ వచ్చే వీలుంది, ఆయన మిడిల్ ఆర్డర్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ ఆడనున్నాడు. ఆయన ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయవచ్చు. దీంతో ధ్రువ్ జురెల్‌ను తొలి వన్డేకు బెంచ్‌కే పరిమితం చేయనున్నారు. గాయం కారణంగా హార్దిక్ పాండ్యా జట్టుకు దూరంగా ఉండగా, రవీంద్ర జడేజాను జట్టు నుంచి తొలగించారు. దీంతో ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ ఆరో స్థానంలో ఆడవచ్చు.









Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.